



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 125 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం 27 జనవరి 2026 | పేజీలు : 12 | వెల : 2/-




### అమరావతిలో తొలిసారి ఎగిరిన

# త్రివర్ణపతాకం చారిత్రక ఘట్టం

- ప్రజా రాజధానిలో గణతంత్ర వేడుకలు - ప్రభుత్వ దృష్టి, కార్యాచరణకు గవర్నర్ ప్రసంగం
- రాష్ట్ర ఆశయాలను ప్రతిబింబించిన శకటాలు - ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమైన రోజు : సీఎం చంద్రబాబు
- విజయవాడ క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన సీఎం

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**
రాష్ట్ర స్థాయి 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను రాజధాని అమరావతి నేలపాడులో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవనీయులు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పెరేడ్‌ను పరిశీలించి, తన సందేశాన్ని అందించారు. వేడుకల్లో ఇండియన్ ఆర్మీ, కర్నూలు ఏపీఎస్పీ సెకండ్ బెటాలియన్, సీఆర్పీఎఫ్, కేరళ రాష్ట్ర పోలీస్, విశాఖపట్టణం ఏపీఎస్పీ 16 వ బెటాలియన్, ఎన్సీసీ (బాయ్స్), ఎన్సీసీ (గరల్స్), ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ (బాయ్స్ అండ్ గరల్స్), భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ (బాయ్స్ అండ్ గరల్స్), యూత్ రెడ్ క్రాస్ (బాయ్స్) కంటింజెంట్స్ కవాతును నిర్వహించారు. కవాతులో ఉత్తమ ప్రతిభ కనబరచిన ఇండియన్ ఆర్మీ కంటింజెంట్ కు మొదటి స్థానం, విశాఖపట్టణం ఏపీఎస్పీ 16 వ బెటాలియన్ కు రెండో స్థానం, కాన్సులేషన్ ప్రైజ్ గా కేరళ రాష్ట్ర పోలీస్ కంటింజెంట్ కు అందించారు. పెరేడ్ లో ప్రధానంగా బ్రాస్ బ్యాండ్, పైప్ బ్యాండ్ ఆహుతులను అలరించాయి. పెరేడ్ కు మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ ఐజీపీ బీ. రాజకుమారి నోడల్ ఆఫీసర్ గాను, డీఐజీ డా. కె. ఫకీరప్ప కోఆర్డినేటింగ్ ఆఫీసర్ గాను వ్యవహరించారు. పెరేడ్ కమాండర్ గా జంగారెడ్డి గూడెం ఏఎస్పీ పరేడ్ కమాండర్ ఆర్. సుస్మిత, పెరేడ్ సెకండ్ ఇన్ కమాండ్ ఏపీఎస్పీ మొదటి ఐఆర్ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ టీ.ఎన్. శ్రీనివాసరావు, పెరేడ్ అడ్జుటెంట్ కాకినాడ ఏపీఎస్పీ 3వ బెటాలియన్ ఎం.శివరామకృష్ణ లు వ్యవహరించారు. రిపబ్లిక్ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దంపతులు, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, గౌరవ హైకోర్టు న్యాయమూర్తులు, పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ జే. శ్యామలరావు, గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా,ఎస్పీ వకుల్ జిందాల్, రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు హాజరయ్యారు. అమరావతి రాజధానిలో నిర్వహించిన ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలు రాష్ట్ర ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబిస్తూ ఘనంగా ముగిశాయి.

**ఆకట్టుకున్న అలంకృత శకటాలు:** 77వ గణతంత్ర దినోత్సవాన్ని మిగతా .. 2లో..

### ఘనంగా కర్తవ్య పథ్‌పై

# 77వ గణతంత్ర దినోత్సవ పరేడ్

- రాష్ట్రపతి సమక్షంలో పరేడ్ వీక్షణ - వందే మాతరం 150 ఏళ్ల వేడుకల థీమ్
- సాంస్కృతిక వైభవంతో కర్తవ్య పథ్ - వికసిత భారత్ సంకల్పానికి ప్రతీక



**న్యూఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :**
దేశ రాజధాని న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్‌పై నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ పరేడ్‌ను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు ప్రధాన అతిథులు వీక్షించారు. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డర్ లేయెన్ హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరేడ్‌కు హాజరై వేడుకలను తిలకించారు. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు జాతీయ గీతమైన వందే మాతరం 150 ఏళ్ల పూర్తి సందర్భంగా ప్రత్యేక థీమ్‌ను రూపొందించారు. కర్తవ్య పథ్‌ను వందే మాతరం పద్యాలను ప్రతిబింబించే చిత్రాలతో కళాత్మకంగా అలంకరించారు. దేశభక్తి, జాతీయ ఐక్యత స్పష్టంగా ప్రతిఫలించేలా వేదికను తీర్చిదిద్దారు. సైనిక బలాన్ని చాటిచెప్పే విన్యాసాలు, ఆకట్టుకునే శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు పరేడ్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఆత్మనిర్భర్ భారత్ ఆత్మవిశ్వాసం, భారత సాయుధ దళాల శక్తి, శౌర్యాన్ని ప్రతిబింబించేలా ప్రదర్శనలు సాగాయి. ఆపరేషన్ సిందూర్ ప్రదర్శన దేశ సంకల్ప బలాన్ని చాటిచెప్పింది. వికసిత భారత్ లక్ష్యంతో భారత్ సాగిస్తున్న ప్రయాణాన్ని ఈ పరేడ్ ప్రభావవంతంగా ఆవిష్కరించింది. జాతీయ ఐక్యత, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక సామర్థ్యం, అభివృద్ధి దిశగా దేశం ముందుకు సాగుతున్న తీరు 77వ గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో స్పష్టంగా కనిపించిందని అధికారులు తెలిపారు.

### హైదరాబాద్ ఇమేజ్ పెంచేలా

# తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ : గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజ్యాంగం మనకు స్వేచ్ఛ, సమానత్వం ప్రసాదించిందని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని చెప్పారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పాల్గొన్నారు. భద్రతా బలగాల నుంచి గవర్నర్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడారు.

### అలలకు ఎదురొడ్డి..

# సముద్రంలో స్విమ్మింగ్ పోటీలు



**మంగళూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈత పోటీలు అంటే సాధారణంగా ఈత కొలనులు, చెరువులు, నదుల్లో నిర్వహిస్తుంటారు. కానీ, కర్ణాటకలోని మంగళూరులో మాత్రం సముద్రంలో ఏర్పాటు చేయడం గమనార్హం. మంగళూరు సర్ఫ్ క్లబ్ ఆధ్వర్యంలో తన్నీరు బావి బీచ్‌లో ఐదు విభాగాల్లో ఈ ఛాంపియన్‌షిప్ నిర్వహించారు. దేశవిదేశాల నుంచి 400 మందికిపైగా మిగతా .. 2లో..

### గణతంత్ర దినోత్సవం సందర్భంగా

# లోక్‌భవన్‌లో తేనీటి విందు



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ మరియు ప్రథమ మహిళ సమీరా నజీర్ సోమవారం ఇక్కడి లోక్ భవన్ లాన్స్‌లో తేనీటి విందును సుహృద్భావ వాతావరణంలో నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి నారా భువనేశ్వరి, మిగతా .. 2లో..

### అమెరికాలో మంచు తుపాను..

# విమానం కూలి ఏడుగురి మృతి

**వాషింగ్టన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమెరికాలో మంచు తుపాను బీభత్సం సృష్టిస్తున్న వేళ.. ఓ ప్రైవేటు విమానం కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందగా.. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. మైన్‌లోని బాంగోర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎనిమిది మందితో కూడిన ఓ ప్రైవేటు బిజినెస్ విమానం స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం రాత్రి 7.45 గంటల సమయంలో బాంగోర్ ఎయిర్‌పోర్ట్ నుంచి టేకాఫ్ అయింది. క్షణాల వ్యవధిలోనే మిగతా .. 2లో..

# భారత్‌కు ప్రపంచ దేశాధినేతల శుభాకాంక్షలు



**విశ్వం వాయిస్ న్యూస్ :** భారత 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షల సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. చైనా, రష్యా, అమెరికా, ఫ్రాన్స్, ఈయూ, ఇరాన్, నేపాల్, ఆస్ట్రేలియా, భూటాన్ మొదలైన దేశాల నుంచి సందేశాలు అందాయి. భారత్‌తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకొంటామని ఈసందర్భంగా ఆయా దేశాధినేతలు, మిగతా .. 2లో..

### గ్యారంటీ పథకాలతో

# ప్రజల జీవనంలో మార్పు

### సిద్ధరామయ్య



**బెంగళూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవ వేడుకలలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. సామాజిక మార్పు, సామాజిక న్యాయం జరగకుండా ఎవరు అడ్డుపడుతున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. అలాంటి వారు పేదలను, రైతులు, కార్మికులు, దళితులను దోచుకుంటున్నారని ఆరోపించారు. మనం రాజ్యాంగాన్ని కాపాడితే, అది మనల్ని కాపాడుతుందన్నారు. దేశం మిగతా .. 2లో..

### ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామివారిని

# దర్శించుకున్న హోం మంత్రి అనిత

- ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అధికారులు
- ఫిబ్రవరి 27న స్వామి వారి వార్షిక కళ్యాణం నేపథ్యంలో ఆలయ ప్రాంగణంలో సమీక్ష సమావేశం
- ఎన్డీఏ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది
- అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణం జరగనుంది
- ఉత్తరాంధ్ర జిల్లాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో రానున్నారు
- సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా వివిధ కార్యక్రమాల నిర్వహణ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత



**ఉపమాక, విశ్వం వాయిస్ న్యూస్ :** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామివారిని హోం మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం పండితులు వేద ఆశీర్వచనం చేయగా, అధికారులు స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను మిగతా .. 2లో..

### భారత్-ఈయూ

# వాణిజ్య ఒప్పందం వేళ..

### అమెరికా కీలక వ్యాఖ్యలు



**విశ్వం వాయిస్ న్యూస్ :** భారత్, యురోపియన్ యూనియన్‌ల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కొలిక్కి వచ్చిన వేళ.. అమెరికా ఆర్థికశాఖ మంత్రి స్కాట్ బెసెంట్ కీలక వ్యాఖ్యలు చేశారు. "రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై 25 శాతం సుంకాలను విధించాం. కానీ.. ఏం జరిగిందో చూశారా యురోపియన్లు భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్నారు. రష్యన్ చమురు తొలుత భారత్‌కు వెళ్తోంది. అక్కడి నుంచి శుద్ధి చేసిన చమురు ఉత్పత్తులు బయటకు వస్తున్నాయి. వాటిని ఐరోపావాసులు కొనుగోలు చేస్తున్నారు. తద్వారా తమపై యుద్ధానికి తామే నిధులు సమకూరుస్తున్నారు" అని బెసెంట్ పేర్కొన్నారు. దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో ఉక్రెయిన్- రష్యా యుద్ధానికి తెరపడుతుందని బెసెంట్ ధీమా వ్యక్తం చేశారు. దీనికి పరిష్కారం చూపేందుకు ట్రంప్ కృషి చేస్తున్నారని, ఈ వ్యవహారంలో ఐరోపా దేశాల కంటే అమెరికానే చాలా పెద్ద త్యాగాలు చేసిందని చెప్పారు. అయితే, ఆ త్యాగాలేంటో ఆయన వెల్లడించలేదు. అమెరికా సరిహద్దుల్లో.. రోజుకు 65 మంది మిగతా .. 2లో..

### జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో

# గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**విశ్వం వాయిస్ న్యూస్ :** జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. పార్టీ నేతలకు, కార్యాలయ సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గార్డులు మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

### అమరావతిలో తొలిసారి ఎగిరిన

# త్రివర్ణపతాకం చారిత్రక ఘట్టం

పురస్కరించుకుని అమరావతి రాజధానిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖలు రూపొందించిన శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలు, సాంస్కృతిక వారసత్వం, సామాజిక అవగాహన అంశాలను ప్రతిబింబించేలా రూపొందించిన శకటాలు కనువిందు చేశాయి. శకటాల్లో వందేమాతరం-150 సంవత్సరాల ఇతివృత్తంగా రూపొందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ శకటానికి ప్రథమ, మహిళా సంక్షేమమే చంద్రన్న ధ్యేయం తో రూపొందిన సెర్ప్ శకటానికి ద్వితీయ, పెట్టుబడుల ద్వారా ఉపాధి ఇతివృత్తంగా రూపొందిన పరిశ్రమల శాఖ శకటానికి తృతీయ స్థానాల్లో నిలిచాయి. వీటితోపాటు జనాభా నిర్వహణ, మానవ వనరుల అభివృద్ధి, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, నైపుణ్యం, ఉపాధి స్కిల్ డవలప్ మెంట్ కార్పొరేషన్, పాఠశాల విద్యా శాఖ, పర్యాటక శాఖ, జలవనరుల అభివృద్ధి శాఖ, మైక్రో ఇరిగేషన్, అటవీ శాఖ లు, రైతు-వ్యవసాయ సాంకేతికతతో వ్యవసాయ శాఖ, మత్స్య శాఖ లు, మౌలిక వసతులు & పెట్టుబడులు, సముద్ర మరియు వైమానిక రంగాలు, సీఆర్డీఏ లు, వ్యయ అత్యుత్తమీకరణ (ఖర్చుతగ్గింపు) - శక్తి, ఇంధనం నెడ్కాప్ (ఇంధనం), ఉత్పత్తి పరిపూర్ణత , చేనేత, జౌళి శాఖ, ఉద్యానవన శాఖ, స్వచ్ఛ ఆంధ్ర పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ (స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్), పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ, ఆర్టీజిఎస్ శాఖల శకటాలు ప్రభుత్వ సంకల్పం, ప్రజా సంక్షేమ లక్ష్యాలను స్పష్టంగా ఆవిష్కరించాయి. ఆధునిక సాంకేతికతతో పాటు సంప్రదాయ కళారూపాల మేళవింపుతో రూపొందిన శకటాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

### అలలకు ఎదురొడ్డి..

# సముద్రంలో స్విమ్మింగ్ పోటీలు

పోటీదారులు ఇందులో పాల్గొన్నారు. ఏటా నిర్వహించే ఈ స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొనాలంటే మెడికల్ ఫిట్‌నెస్, ఈత పోటీల్లో అనుభవం వంటివి తప్పనిసరి. సముద్రంలో ఈత నేపథ్యంలో.. 30 మందికి పైగా భద్రతాసిబ్బంది, వైద్యాధికారులను మోహరించినట్లు నిర్వాహకులు తెలిపారు.

### గ్యారంటీ పథకాలతో

# ప్రజల జీవనంలో మార్పు

కూడా సురక్షితంగా ఉంటుందన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి మనమందరం ప్రతిజ్ఞ చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఆర్థికంగా వెనకబడిన వారికి కర్ణాటకలో ఆర్థికసాయాన్ని అందిస్తున్నామన్నారు. సంవత్సరానికి రూ.60 నుంచి 70వేల వరకు ఆ కుటుంబాలకు అందిస్తున్నామన్నారు. మధ్య తరగతి, ఎగువ మధ్య తరగతి కుటుంబాలు సంవత్సరానికి రూ.25వేల నుంచి 30వేల వరకు పొందుతున్నారన్నారు. గ్యారంటీ పథకాలు గృహజ్యోతి, శక్తి, యువనిధి ,పిల్లల చదువులకు, ఆరోగ్యానికి, భవిష్యత్ అవసరాలకు ఈ పథకాలు ఉపయోగపడతున్నాయన్నారు. గ్యారంటీ పథకాలతో సమాజంలో ఆర్థిక భద్రత ఏర్పడిందన్నారు.

### గణతంత్ర దినోత్సవం సందర్భంగా

# లోక్‌భవన్‌లో తేనీటి విందు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మరియు ఆయన సతీమణి గుడియా ఠాకూర్, ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్, ఆయన సతీమణి అన్నా లెజ్నెవా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియా ఖానం, ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కె. రఘురామ కృష్ణరాజు, ఐటీ & మానవ వనరుల అభివృద్ధి మంత్రి ఎన్. లోకేష్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత, వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చన్నాయుడు, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రి కె.శ్రీనివాస్, ఎంఏ & యుడి మంత్రి పి.నారాయణ, ఎక్సైజ్ మంత్రి కె. రవీంద్ర, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు, ప్రధాన సమాచార కమిషనర్, సమాచార కమిషనర్లు, చీఫ్ సెక్రటరీ, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఆల్ ఇండియా సర్వీస్ అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, రక్షణ శాఖ సిబ్బంది, క్రీడాకారులు, పద్మ అవార్డు గ్రహీతలు, మీడియా ప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, మహిళా సర్పంచ్‌లు, మెరిట్ విద్యార్థులు, ఎన్జీఓల ప్రతినిధులు వంటి ప్రత్యేక ఆహ్వానితులు తేనీటి విందుకు హాజరైన ఇతర ప్రముఖులలో ఉన్నారు. ముందుగా, గవర్నర్ అబ్దుల్ నజీర్ వేదిక చుట్టూ వెళ్లి అతిథులందరినీ మర్యాదపూర్వకంగా పలకరించారు.

### అమెరికాలో మంచు తుపాను..

# విమానం కూలి ఏడుగురి మృతి

కూలి విమానంలో మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో దట్టంగా మంచు కురుస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన నేపథ్యంలో అధికారులు విమానాశ్రయాన్ని మూసివేశారు. మృతుల వివరాలు తెలియరాలేదు. ఈ ఘటనపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ దర్యాప్తు చేపట్టాయి.

**75 దేశాలకు వీసాల బ్రేక్.. అందుబాటులోకి 50వేల గ్రీన్‌కార్డులు..!**

మంచు తుపాను కారణంగా అమెరికాలో ఆదివారం దాదాపు 12 వేల విమానాలు రద్దయ్యాయి. ఫ్లైట్ ట్రాకర్ వెబ్‌సైట్ 'ఫ్లైట్అవేర్.కామ్' వివరాల ప్రకారం దాదాపు 20 వేల విమానాలు ఆలస్యమయ్యాయి. వాషింగ్టన్, బాల్టిమోర్, నార్త్ కరోలినా, న్యూయార్క్, న్యూజెర్సీ, ఫిలడెల్ఫియాలోని ఎయిర్‌పోర్ట్‌లలో సేవలకు అంతరాయం కలిగింది.

# భారత్‌కు ప్రపంచ దేశాధినేతల శుభాకాంక్షలు

మంత్రులు పేర్కొన్నారు. 'భారత్ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. చైనా, భారత్ ఎప్పటికీ మంచి పొరుగువారిగా, స్నేహితులుగా ఉంటాయి. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలను, సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని ఎదురుచూస్తున్నాం' - చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్

'భారత ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్, ప్రపంచంలో పురాతన ప్రజాస్వామ్య దేశం యూఎస్?ల మధ్య చరిత్రాత్మక సంబంధం కొనసాగుతోంది. రక్షణ, ఇంధనం వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో భారత్ అమెరికాల మధ్య సహకారం మంచి ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నాం. రాబోయే రోజుల్లో ఉమ్మడి లక్ష్యాలను ముందుకుతీసుకెళ్లేందుకు ఎదురుచూస్తున్నాం' - అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో

'భారత ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. న్యూదిల్లీ అంతర్జాతీయ అజెండాలోని కీలక సమస్యలను పరిష్కరించడంలో చురుకుగా వ్యవహరిస్తోంది. భారత్‌తో ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విలువైనదిగా భావిస్తున్నాం. మా ఉమ్మడి ప్రయత్నాల ద్వారా బహుళ రంగాలలో నిర్మాణాత్మక, ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం' - రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్

'భారతీయులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. గతంలో భారత్‌లో గణతంత్ర వేడుకల్లో పాల్గొనడం ఎంతో విలువైన జ్ఞాపకం. భారత్, ఫ్రాన్స్‌ల బంధాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు ఫిబ్రవరిలో కలుద్దాం' - ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్

'భారతీయులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ఈ ఏడాది గణతంత్ర వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొనడం ఆనందంగా ఉంది. భారత్-ఐరోపా యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే దిశగా పయనిస్తున్నాం. ఐరోపా యూనియన్?తో భారత్? వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత ముందుకువెళ్లాలని కోరుకుంటున్నాం' - యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లెయెన్

### ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామివారిని

# దర్శించుకున్న హోం మంత్రి అనిత

మంత్రికి అందజేశారు. ఫిబ్రవరి 27వ తేదీన జరగనున్న ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో అధికారులతో మంత్రి అనిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, స్వామివారి వార్షిక కళ్యాణాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వస్తారని పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లాలో తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో ఉన్న ఏకైక ఆలయం ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయమని మంత్రి గుర్తు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. రోజురోజుకు ఉపమాక ఆలయానికి భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వార్షిక కళ్యాణం సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ అలంకరణలతో (లైటింగ్) సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయాలని, ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి ఐదు కోట్ల 46 లక్షల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా చేపడుతున్నట్లు వెల్లడించారు. కోనేరులో స్నానాలు చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. తిరుమల తిరుపతి నుండి స్వామివారి లడ్డు ప్రసాదం ఏర్పాటు చేస్తున్నామని, నెలరోజుల పాటు ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మార్చి మొదటి వారం నుంచి ప్రతిరోజూ ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తుల ఆరోగ్య భద్రత కోసం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, మౌలిక వసతుల విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా వివిధ కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో వాహనాల రాకపోకలను నియంత్రించాలని పోలీసులను మంత్రి అనిత ఆదేశించారు. ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి నిధులు మంజూరు చేయించిన సందర్భంగా ఉపమాక గ్రామ ప్రజలు హోం మంత్రి అనితను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా రేవుపోలవరంలో మాఘ పౌర్ణమి సముద్ర స్నానాల సందర్భంగా అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, మెరైన్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం బయో టాయిలెట్లు ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

### భారత్-ఈయూ

# వాణిజ్య ఒప్పందం వేళ..

భారతీయులు అరెస్ట్ భారత్‌పై అమెరికా విధించిన సుంకాలు సగానికి తగ్గే అవకాశం ఉన్నట్లు బెసెంట్ ఇటీవల సూచనప్రాయంగా వెల్లడించిన విషయం తెలిసిందే. "రష్యా చమురు కొనుగోళ్లను భారత్ తగ్గించుకుంది. అది భారీ విజయం. చమురు విషయంలో ఇప్పటికీ టారిఫ్?లు అమల్లో ఉన్నాయి. వాటిని తొలగించడానికి ఒక మార్గం ఉందని అనుకుంటున్నాను" అని సుంకాల తొలగింపు గురించి పరోక్షంగా వెల్లడించారు.

**'చర్చలు విజయవంతంగా ముగిశాయి'..**

ఈయూతో ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంపై చర్చలు విజయవంతంగా ముగిసినట్లు వాణిజ్య కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ తెలిపారు. ఈమేరకు ఒప్పందం ఖరారైనట్లు ఆదివారం వెల్లడించారు. ఇరువైపులా వాణిజ్యాన్ని మరింత పెంచేందుకు, ఆర్థిక సంబంధాల బలోపేతానికి ఇది దోహదపడుతుందన్నారు. భారత్ కోణం నుంచి ఈ ఒప్పందం సమతుల్యంగా, దూరదృష్టితో కూడి ఉందని చెప్పారు.

### జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో

# గణతంత్ర దినోత్సవ వేడుకలు

వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ళ్యాణం శివ శ్రీనివాసరావు, పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు సయ్యద్ జిలానీ, నయబ్ కమల్, శ్రీ గంజి చిరంజీవి, బేతపూడి విజయ శేఖర్, గరికపాటి శివశంకర్, రావి సౌజన్య, పార్వతి నాయుడు, శివ పార్వతి, మండలి రాజేష్, తోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పేర్ని నాని జోకర్‌కు ఎక్కువ, డాఫర్‌కు తక్కువ

**- నోరేసుకుని పడిపోవడం తప్పా పైసా సబ్జెక్ట్ లేదు - రెండు దశాబ్దాలు అధికారంలో ఉండి బందరుకు చేసిందేంటి..? - బీసీ మంత్రులపై అడ్డగోలు ఆరోపణలు చేస్తే నాలుక చీరేస్తాం**
**- 2024 ఎన్నికల్లోనే ప్రజలు పేర్ని నానికి రాజకీయ సమాధి కట్టేశారు - నోరు ఉందని ఇష్టానుసారం వాగితే తోలు వలిచేస్తామని బందరు టీడీపీ నేతల వార్నింగ్**

**మచిలీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** అడ్డగోలుగా ఆరోపణలు చేయడం, కేకలేసి కథలు చెప్పడం తప్ప పేర్ని నాని సహా వైసీపీ నేతలకు ఏమీ చేతకాదని మచిలీపట్నంకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శించారు. సోమవారం మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడారు. రెండు దశాబ్దాలు రాజకీయాల్లో ఉండి బందరు అభివృద్ధిలో నీ మార్కు ఎక్కడ అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం గురించి, ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి తేడాగా మాట్లాడితే కింద నుండి పై వరకు ప్రతి జాయింట్ ఊడేలా కొడతామని హెచ్చరించారు. మార్కెట్ యార్డు చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని) మాట్లాడుతూ.. బందరు అభివృద్ధిలో కొల్లు రవీంద్రతో పోటీ పడడం నీవు, నీ నాయకుడు వచ్చినా సరిపోరు అని అన్నారు. ఎంత సేపూ ఎవర్ని నరుకుదాం, బాత్ రూమ్ లో గొడ్డలి వేటు ఎవరికి వేద్దామని ఆలోచించడం తప్ప మీ బతుక్కి ఏ నాడైనా రాష్ట్ర అభివృద్ధి గురించి ఆలోచించారా..? 2006లో పోర్టును బందరు నుండి పెదపట్నం తరలించేయడానికి అంగీకరించావు. ఏ రోడ్డుపై అయినా తట్ట మట్టి వేశావా..? కొల్లు రవీంద్ర హయాంలో జరిగిన అభివృద్ధికి.. నీ హయాంలో జరిగిన పనులపై చర్చకు సిద్ధమా..? గ్రామీణ ప్రాంతాల్లో పనులపై చర్చకు సిద్ధమా..? గత ఐదేళ్లు చిన్నాపురం రోడ్డుపై ప్రయాణమంటే వణుకు వచ్చేదన్నారు. మూడు స్తంభాల సెంటర్ నుండి కోనేరు సెంటర్ వరకు ఇప్పుడు ఎలా ఉందో ప్రజలను అడుగుదాం రండి. ఐదేళ్లు పీకిందేమీ లేక.. నోరేసుకుని పడిపోతున్నారు. బందరుకు ఎవరేం చేశారో ప్రజలందరికీ తెలుసు. మీడియా ఉందని, నోరుందని అరవడం తప్ప నీ దగ్గర సరుకు లేదని ప్రజలు ఎప్పుడో గుర్తించారన్నారు. ఎంత వాగినా, ఎన్ని ఆరోపణలు చేసినా.. నీవు గెలవడం, వైసీపీ అధికారంలోకి రావడం కల అన్నారు. మీరు ఎన్ని ఆరోపణలు చేసినా.. కొల్లు రవీంద్ర అభివృద్ధి మంత్రం వీడేది లేదన్నారు. మరొకడు.. కల్తీ మద్యం కేసులో జైలుకు వెళ్లి వచ్చి ఏదో ఉద్ధరించినట్లు మాట్లాడుతున్నాడు. జోగి రమేష్ లాంటి సన్నాసులు అడ్డగోలుగా వాగితే తగిన గుణపాఠం చెప్పి తీరుతామని హెచ్చరించారు. టీడీపీ మచిలీపట్నం టౌన్ పార్టీ అధ్యక్షులు లోగిశెట్టి వెంకట స్వామి మాట్లాడుతూ.. తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూలో కల్తీ జరగలేదని పేర్ని నాని క్లీన్ చిట్ ఇవ్వడం సిగ్గనిపించడం లేదా..? దర్యాప్తు సంస్థలు విచారణ జరిపి 36 మందిని నిందితులుగా చేర్చాయి. సుమారు రూ.250 కోట్ల విలువైన స్కాం జరిగినట్లు సిట్ దర్యాప్తులో పేర్కొంటే.. పేర్ని నాని ఎందుకు ముందే భుజాలు తడుముకుంటున్నాడని ప్రశ్నించారు. చంద్రబాబు గేటు ముందు గూర్ఖాగా కూడా పనికి రావని పేర్ని నాని గుర్తుంచుకోవాలి. బందరు పోర్టు పూర్తి చేయకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి.. కొడుకుని నిలబెట్టడం కాదు. కలర్ జిరాక్సుల్లో జగన్ రెడ్డి బొమ్మలేసి పట్టాల పంపిణీ అంటూ హడావుడి చేసి పేదల్ని దగా చేశావు. బోలే బాబా లాంటి కంపెనీలు తప్పు చేశాయని దర్యాప్తు సంస్థలు నిర్ధారిస్తే.. వైసీపీ నేతలు ఎందుకు ఉలికి పడుతున్నారు..? కొల్లు రవీంద్ర కట్టిన రిజర్వాయర్ల వద్ద బోర్డులకు రంగులేసుకున్న నీవు కూడా మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖాజా మాట్లాడుతూ.. పేర్ని నాని అనే వ్యక్తికి కొల్లు రవీంద్ర గురించి మాట్లాడే కనీస అర్హత కూడా లేదన్నారు. పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ పేరుతో మోసం చేసిన వ్యక్తి పేర్ని నాని అని, పేదల బియ్యాన్ని పందికొక్కులా బొక్కేశాడన్నారు. కొల్లు రవీంద్ర అభివృద్ధి గురించి ఆలోచిస్తుంటే.. పేర్ని నాని జేబులు నింపుకోవడంపై దృష్టి పెట్టాడన్నారు. కొల్లు రవీంద్రపై ఆరోపణలు చేసే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. మమ్మల్ని పార్టీ నియంత్రిస్తోంది కాబట్టి బతిపోత్న?న్నావ్. మేము మాట్లాడడం మొదలు పెడితే ఏమైపోతావో ఆలోచించుకో. కొల్లు రవీంద్రపై పోటీకి భయపడి నీ కొడుకుని రంగంలోకి దించావు. బొక్క బోర్లా పడ్డావు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీసి చిప్పకూడు తినొచ్చిన జోగి రమేష్ కూడా పిచ్చి పిచ్చిగా వాగుతున్నాడన్నారు. చంద్రబాబు ఇంటికెళ్తానంటూ బీరాలు పోతున్నాడు. ఒక్కసారి వచ్చి చూడు. కట్టపై అడుగెట్టి చూడు. తుప్పురేగ్గొట్టకపోతే.. మేము తెలుగుదేశం పార్టీ కార్యకర్తలమే కాదని గుర్తుంచుకో. అధికార పార్టీలో ఉండి కూడా మేము సంయమనం పాటిస్తున్నామని గుర్తుంచుకోవాలన్నారు. మమ్మల్ని వదిలేస్తే తొక్కిపట్టి నార తీస్తాం. పేర్ని నానీ.. నీకు దమ్ముంటే నీ కొడుకు గంజాయి వ్యాపారం చేయలేదని, కరోనాలో బ్లాక్ మార్కెట్లో మద్యం అమ్మలేదని చెప్పగలవా..?? తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజలకు సేవ చేస్తుంటే మీరు గంజాయి, మద్యం అమ్ముకున్నది నిజం కాదా..? ఇంట్లో ఆడవాళ్ల పేరుతో వ్యాపారం చేసి కేసుల్లో ఇరికించిన నీచులు కొల్లు రవీంద్ర గురించి తేడాగా మాట్లాడితే బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అభివృద్ధి గురించి మాట్లాడే ధైర్యం లేక.. వ్యక్తిగతంగా మాట్లాడటం మానుకో పేర్ని నానికి సూచించారు. 5వ డివిజన్ ఇంఛార్జి రామగాని రత్నారావు మాట్లాడుతూ.. కొల్లు రవీంద్ర మచిలీపట్నం అభివృద్ధి చేస్తుంటే.. పేర్ని నాని అసభ్యకరమైన పదజాలంతో విమర్శలకు దిగుతున్నారన్నారు. 1989 నుండి బందరు నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న పేర్ని కుటుంబం బందరుకు చేసిందేంటో చెప్పే ధైర్యం ఉందా..? వారి అనుయాయుల్ని పెంచి పోషించడం, వారి ద్వారా దందాలు చేయడం తప్ప చేసిందేమీ లేదన్నారు. బందరు నుండి ఎంతో మంది ప్రాతినిధ్యం వహించి.. ఎంతో కొంత అభివృద్ధి చేశారు. కానీ బందరులో కనీస అభివృద్ధి చేయకపోగా, ప్రత్యర్థుల్ని మట్టుబెట్టడం, జేబులు నింపుకోవడం మాత్రమే పనిగా పెట్టుకున్నారు. అంబటి బ్రాహ్మణయ్య గారి నుండి నేటి కొల్లు రవీంద్ర గారి పాలనలో జరిగిన అభివృద్ధే తప్పా 20 ఏళ్లు అధికారంలో ఉండి కూడా ఏ రోడ్డుపైనా తట్టమట్టి వేయలేదన్నారు. టీడీపీ హయాంలో పేదలకు 3 సెంట్ల చొప్పున ఇళ్ల పట్టాలిస్తే.. వాటిని ఒకటిన్నర సెంటుగా ముక్కలు చేసిన దుర్మార్గులు మీరు. జగనన్న కాలనీల పేరుతో అనుయాయుల భూముల్ని అడ్డగోలుగా అధిక ధరలు కొనుగోలు చేయించి చెరువుల్లో ఇళ్ల పట్టాలిచ్చారన్నారు. పేదల భూములు బొక్కేసిన నిన్ను ఏం చేయాలి..? చంద్రబాబును వంకాయ కోసినట్లు కోసి కారం పెట్టాలన్నావే.. నిన్ను ఎన్ని ముక్కలుగా కోయాలి..? ఇప్పటికే ప్రజలు మీకు పెట్టిన కారం సరిపోలేదా..? ఇలాగే అడ్డగోలుగా మాట్లాడితే రాజకీయంగా సమాధి చేయడం తథ్యం. దొంగ సారా అమ్ముకున్నోడు కూడా కొల్లు రవీంద్ర గురించి, చంద్రబాబు గురించి మాట్లాడుతున్నారు. చంద్రబాబు ఇంటికి వెళ్తానంటున్న జోగి రమేష్ కు చెబుతున్నా.. నీకు దమ్ముంటే కరకట్ట ఎక్కు. పై నుండి కింద వరకు తోలు వలిచేస్తాం. నీలా కూలిచ్చి రౌడీలను పంపించం. మేమే నేరుగా దిగుతాం. తోలు వలిచి ఉప్పూ కారం పెడతాం. తప్పు చేసి జైలుకు వెళ్లి వచ్చి ఇంట్లో కూర్చోవడం మానేసి అడ్డగోలుగా వాగుతామంటే.. నువ్వు ఏ గౌడ వర్గాన్ని అడ్డం పెట్టుకుని వాగుతున్నావో.. ఆ గౌడ వర్గీయులంతా వచ్చి తోలు వలిచేస్తామని హెచ్చరించారు. మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ చలమలశెట్టి కాశీ విశ్వనాథం మాట్లాడుతూ.. తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డూ కల్తీ జరగలేదు అంటున్న పేర్ని నాని.. దర్యాప్తుకు సహకరిస్తామని ఎందుకు సహకరించడం లేదో సమాధానం చెప్పాలన్నారు. కోర్టు తీర్పులను కూడా వైసీపీ నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారు. మద్యం షాపుల ముందు టీచర్లను కాపలా పెట్టి, జీతాలివ్వకుండా వేధించి, టీఏ, డీఏలు కూడా ఇవ్వకుండా వేధించిన వైసీపీ నేతలకు చంద్రబాబు గురించి, కొల్లు రవీంద్ర గురించి మాట్లాడే కనీస అర్హత వైసీపీ నేతలకు లేదన్నారు. చంద్రబాబు, నారా లోకేశ్, పవన్ కల్యాణ్ కృషితో రాష్ట్రం అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ పడుతోందన్నారు. చంద్రబాబు మరో 15 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉంటే.. ప్రపంచ నలుమూలల నుండి ఏపీకి వలస వచ్చే పరిస్థితి కల్పిస్తారన్నారు. మచిలీపట్నం గురించి మాట్లాడుకుంటే.. ట్యాంకులు, చెరువులు అభివృద్ధి చేసింది కొల్లు రవీంద్ర, నడకుదిటి నరసింహరావు, అంబటి బ్రాహ్మణయ్య తప్ప నీవు చేసిందేమిటి? మమ్మల్ని మా పార్టీ అధినాయకత్వం అదుపులో ఉంచింది కాబట్టే మేము సైలెంటుగా ఉన్నాం. మమ్మల్ని వదిలేస్తే.. మన్యంలో అల్లూరి సీతారామరాజు చేసినట్లుగా మీకు చెప్పి కొడతాం. రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని తపిస్తున్నాం. దావోస్? వెళ్లడానికి మీరు భయపడితే.. చంద్రబాబు 75 ఏళ్ల వయసులోనూ పెట్టుబడులు ఆకర్షిస్తున్నారు. మీరు అప్పడాలు, వడియాల కంపెనీలు తెచ్చామని చెప్పుకుంటూ కోడిగుడ్డు కథలు చెబితే.. మేము సాఫ్ట్ వేర్ కంపెనీలు తీసుకొస్తున్నాం. వైసీపీ హయాంలో దోపిడీకి ప్రాధాన్యమిస్తే.. మేము అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నాం. ఐదేళ్లు అధికారంలో ఉండి బందరు పోర్టులో తట్ట మట్టి వేయకుండా నాశనం చేస్తే.. మేము త్వరితగతిన పూర్తి చేస్తున్నాం. చేసి చూపిస్తామని సవాల్ చేశారు.

# ఎడిటర్ వాయిస్

## ఉత్తరాంధ్ర-రాయలసీమలకు ప్రత్యేక ప్యాకేజీ

ఏపీలో అత్యంత వెనకబడిన ప్రాంతాలుగా ఉత్తరాంధ్రా-రాయలసీమలను శివరామ క్రిష్ణ కమిషన్ గుర్తించింది. ఆంధ్రప్రదేశ్?లోని ఉత్తరాంధ్ర రాయలసీమకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీని 2014 ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం తప్పనిసరి చేశారు. ఉత్తరాంధ్రాలో మూడు, రాయలసీమలో నాలుగు మొత్తంగా ఏడు ఉమ్మడి జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా గుర్తించారు. వీటికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని కూడా పేర్కొన్నారు.

**ప్రాంతీయ అసమానతలు లేకుండా :**

ఈ ప్రత్యేక ప్యాకేజీ ప్రాంతీయ అసమానతలను లేకుండా చూడడం ముఖ్య లక్ష్యంగా ఉంది. అలాగే వ్యవసాయం, సాగునీటి ప్రాజెక్టులు పర్యాటకం ఇతర మౌలిక సదుపాయలను అభివృద్ధి చేయడం కూడా కీలక లక్ష్యాలుగా పెట్టుకున్నారు. బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజ్ ని ఉత్తరాంధ్రా రాయలసీమలకు వర్తింప చేయాలని అంటున్నారు. అయితే విభజన జరిగి పన్నెండేళ్ళు పూర్తి అయినా ప్రత్యేక ప్యాకేజీ అన్నది మాత్రం దక్కలేదు. దాంతో ఈ ప్రాంతాలలో అనుకున్న అభివృద్ధి అయితే సాధ్యపడడం లేదు.

పట్టుబట్టాలని : కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో కీలకంగా ఉన్న టీడీపీ తన పార్టీ ఎంపీలకు ఈ బాధ్యత అప్పగించింది. ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో ఏపీ సమస్యలు కీలకమైన ప్రాజెక్టుల సాధనతో పాటు ఉత్తరాంధ్రా రాయలసీమలకు ప్రత్యేక ప్యాకేజ్ లను అమలు చేయాలని కోరమని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. అలాగే ఏపీకి పూర్వోదయ పథకంతో పాటు, పోలవరం, నల్లమల సాగర్ ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతాంశాలుగా తీసుకోవాలని బాబు కోరారు.

రాజ ముద్ర పడాల్సిందే అమరావతి రాజధానికి రాజముద్ర ఈ సమావేశాల్లోనే పడాల్సిందే అని బాబు ఎంపీలకు స్పష్టం చేశారు. అమరావతి రాజధానికి సంబంధించి చట్టబద్ధత కల్పించే బిల్లుకు ఆమోద ముద్ర వేయించాలని కూడా సూచించారు. ఇక కేంద్ర మంత్రులు అధికారులతో టచ్ లో ఉంటూ ఏపీకి రావాల్సినవి అన్నీ సాధించాలని బాబు కోరారు. నీటి ప్రాజెక్టుల విషయంలో : అదే విధంగా ఏపీలో సాగునీటి ప్రాజెక్టులకు అనుమతులు తీసుకుని వచ్చే విషయంలో వివాదాలకు పోకుండా సాధించాలని ఎంపీలను బాబు కోరారు. ఏపీ అవసరాలకు నీళ్ళు ఎంతో ముఖ్యమని బాబు గుర్తు చేశారు. అందువల్ల పొరుగు రాష్ట్రాలతో వివాదాలకు పోకుండా నీటి ప్రాజెక్టులకు అనుమతి తీసుకుని రావడం మీద ఫోకస్ పెట్టాలని కోరారు. అంతే కాకుండా పోలవరం ప్రాజెక్ట్ కోసం పునరావాసానికి ఇంకా పన్నెండు వేల కోట్ల రూపాయలు రావాల్సి ఉందని కేంద్రం నుంచి అవి వచ్చేలా చూడాలని బాబు కోరారు. మరి కేంద్రం ఏపీకి సంబంధించిన పలు కీలక సమస్యల మీద సానుకూలంగా స్పందిస్తుందని అంతా అంటున్నారు. అదే కనుక సాకారం అయితే ఏపీ దశ దిశ మారుతాయని అంటున్నారు.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# క్రైం వాయిస్

## కూర్చున్నచోటే కన్నుమూశారు

**ఒకరినొకరు పట్టుకుని ఇద్దరు చిన్నారులు - వారిని కాపాడేందుకు వెళ్లి ఇద్దరు..**
**బయటకు రాలేక మరో మహిళ సజీవదహనం - నాంపల్లి అగ్నిప్రమాదంలో ఐదుగురి మృత్యువాత**
**ఫర్నిచర్ దుకాణం యజమాని అరెస్ట్**



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** హైదరాబాద్ నాంపల్లి స్టేషన్‌రోడ్‌లోని బచ్చాస్ ఫర్నిచర్ దుకాణంలో శని వారం షార్ట్ సర్క్యూట్‌తో సంభవించిన అగ్నిప్రమాదంలో ఐదుగురు సజీవ దహనమయ్యారు. 22 గంటల పాటు పోలీసులు, అగ్నిమాపకశాఖ, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు శ్రమించి ఆదివారం ఉదయం 11 గంటలకు ఐదు మృతదేహాలను వెలికితీశాయి. పోస్టుమార్టం అనంతరం వారి బంధువులకు అప్పగించారు. ఫర్నిచర్ దుకాణ యజమాని సతీష్‌బచ్చా(54)పై అబిడ్స్ పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. ఫర్నిచర్ దుకాణం సెల్లార్ గదిలో యాదయ్య, లక్ష్మి దంపతులు, పిల్లలు ప్రణీత్(11), అఖిల్(7)తో కలసి ఉంటున్నారు. యాదయ్య వాచ్‌మెన్‌గా పనిచేస్తుంటే.. లక్ష్మి ఇళ్లల్లో పనిచేస్తోంది. సుభాన్‌నగర్‌కు చెందిన మహ్మద్ ఇంతియాజ్(26) దుకాణంలో సేల్స్‌మ్యాన్‌గా.. సయ్యద్ హబీబ్(30) ఆటోడ్రైవర్‌గా పనిచేస్తున్నారు. కర్ణాటక బీదర్‌కు చెందిన బీనాబీ(50) స్వీపర్?గా పనిచేస్తోంది. ముందురోజు యాదయ్య కుటుంబం బంధువుల ఇంటికి వెళ్లి రావటంతో ఆలస్యమైంది. దీంతో శనివారం ఉదయం యాదయ్య దంపతులు పిల్లలిద్దర్నీ స్కూలుకు పంపకుండా ఇంట్లోనే ఉంచి బయటకు వెళ్లారు. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో దుకాణం వెనుకనుంచి వ్యాపించిన మంటలు సెల్లార్‌లోకి పాకాయి. రెండు సెల్లార్ల నిండా మూడు కంటైనర్ల ఫర్నిచర్, రసాయనాల డ్రమ్ములకు అంటుకొని ప్రమాద తీవ్రత పెరిగింది. క్షణాల్లో మంటలు, పొగ పెరగడంతో సెల్లార్‌లో ఉన్న ముగ్గురూ బయటకు రాలేకపోయారు. దుకాణం బయట ఉన్న ఇంతియాజ్, హబీబ్ చిన్నారుల్ని కాపాడేందుకు సెల్లార్‌లోకి వెళ్లి తిరిగి రాలేకపోయారు. అగ్నిమాపక సిబ్బంది శ్రమించి ఆదివారం ఉదయం సెల్లార్‌లోకి ప్రవేశించి మొదటి మృతదేహం గుర్తించారు. వాచ్‌మెన్ కుటుంబం ఉంటున్న గదిలో నిర్జీవంగా పడివున్న చిన్నారులను చూశారు. స్వీపర్ బీనాబీ అగ్నికి ఆహుతైంది. ఇంతియాజ్, హబీబ్‌ల మృతదేహాలు చెరోదిక్కున పడి ఉన్నాయి. ఉస్మానియా ఆసుపత్రిలో పోస్టుమార్టం పూర్తిచేశారు. చిన్నారుల మృతదేహాలతో కుటుంబసభ్యులు ఆందోళన నిర్వహించారు. ఎమ్మెల్సీ రహమత్‌బేగ్ వారికి నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు. మృతదేహాలను నల్గొండ జిల్లా యర్రగండ్లపల్లి గ్రామానికి తరలించారు. నాగ్‌పూర్ నుంచి వచ్చిన నిపుణుల బృందం ప్రమాద స్థలాన్ని పరిశీలించింది.

**ఉస్మానియా మార్చురీ వద్ద రోదిస్తున్న ప్రణీత్, అఖిల్ తల్లిదండ్రులు**

**రసాయనాలతో పెరిగిన ప్రమాద తీవ్రత**

ఫర్నిచర్ దుకాణం సెల్లార్‌లో ఫర్నిచర్, రసాయనాలు నిల్వ చేయడంతో ప్రమాద తీవ్రత పెరిగిందని అగ్నిమాపకశాఖ డీజీ విక్రమ్‌సింగ్‌మాన్ తెలిపారు. సెల్లార్ చివర్లో రెండు గదులు ఏర్పాటు చేశారన్నారు. మెట్లమార్గంలో ఐరన్ షట్టర్‌కు తాళం వేసి ఉన్నట్లు గుర్తించామని.. లోపలివారు బయటకు వచ్చేమార్గం లేకపోవడంతో మరణాలకు కారణమని తెలిపారు. అగ్నిమాపకశాఖ నుంచి ఎన్‌వోసీ(అనుమతి) తీసుకోలేదన్నారు. మిగిలిన అనుమతులున్నా సెల్లార్లను అక్రమంగా వినియోగిస్తున్నట్లు వివరించారు.

**మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం: మంత్రి పొంగులేటి**

నాంపల్లి అగ్నిప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందజేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 'ప్రమాదంలో ఐదుగురు అమాయకులు చనిపోవడం తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు పరిహారం అందజేసేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ హరిచందనకు ఆదేశాలిచ్చాం. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా అగ్నిమాపక నిబంధనలు, భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు చేపట్టాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం' అని పేర్కొన్నారు.

### విశాఖలో మేఘాద్రి గడ్డ వద్ద
## యువకుడి దారుణ హత్య

**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** నగరంలోని మేఘాద్రి గడ్డ వద్ద హత్య కలకలం రేపింది. ఓ యువకుడి ముఖంపై మద్యం సీసాలతో దాడి చేసి దారుణంగా హతమార్చారు. ఆదివారం రాత్రి మేఘాద్రి గడ్డ వద్ద కొందరు పార్టీ చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. మృతుడిని గుంటూరుకు చెందిన కల్యాణ్ చక్రవర్తిగా నిర్ధారించారు. పాతకక్షలతోనే హత్య జరిగినట్లు తేల్చారు. ఇద్దరు అనుమానితులు మనోజ్, వినోద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## రూ.400 కోట్ల కంటైనర్ దోపిడీ..

**స్పందించిన కర్ణాటక హోంమంత్రి**



**బెంగళూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** గోవా-కర్ణాటక సరిహద్దుల్లోని చర్లకొండ మార్గంలో రూ.400 కోట్లను తరలిస్తున్న కంటైనర్‌ను దోపిడీ దొంగలు దారి మళ్లించిన వ్యవహారంపై కర్ణాటక హోం మంత్రి పరమేశ్వర స్పందించారు. బాధితులు కర్ణాటక పోలీసులకు ఫిర్యాదు చేస్తే దర్యాప్తు చేయడానికి సిద్ధమని.. ఈ ఘటనలో వాస్తవాలు వెలుగు చూస్తాయని వెల్లడించారు.

**ఏం జరిగిందంటే..**

గోవా-కర్ణాటక సరిహద్దుల్లోని చర్లకొండ మార్గంలో రూ.400 కోట్లను తరలిస్తున్న కంటైనర్‌ను దోపిడీ దొంగలు దారి మళ్లించారు. గుజరాత్ నుంచి మహారాష్ట్ర, గోవా మీదుగా కర్ణాటకలో ప్రవేశించి తిరుపతికి చేరాల్సిన ఆ వాహనాన్ని ఎవరు దారి మళ్లించారనే విషయంపై మహారాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ఆరా తీస్తోంది. కర్ణాటకలోని బెలగావిలో ఈ దోపిడీ జరిగినట్లు భావిస్తుండగా.. మహారాష్ట్రలోని నాసిక్‌లో కేసు నమోదైంది. కొన్ని రాష్ట్రాల్లో త్వరలో నిర్వహించే అసెంబ్లీ ఎన్నికలకు ఈ సొమ్ము కాంగ్రెస్ పార్టీ తరలిస్తోందంటూ భాజపా ఆరోపించగా.. అవన్నీ తప్పుడు ఆరోపణలని కర్ణాటక మంత్రులు సతీష్ జార్కి హోళీ, ప్రియాంక్ ఖర్గే కొట్టి పారేశారు. గుజరాత్, మహారాష్ట్ర, గోవాల్లో ఏ ప్రభుత్వం అధికారంలో ఉందో గుర్తించాలని సవాల్ విసిరారు. ఈ కేసులో దర్యాప్తు అధికారులు నలుగురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## రూ.26వేలకే 'కారు' అంటూ వ్యాపారి ప్రకటన.. తీరా అక్కడికి వెళ్తే..



**నాచారం, విశ్వం వాయిస్ న్యూస్ :** మోసపూరిత ప్రకటన చేసిన పాత కార్ల వ్యాపారిపై నాచారం పీఎస్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్లాపూర్‌కు చెందిన రోషన్.. రిపబ్లిక్ డే సందర్భంగా రూ.26వేలకే కారు అమ్ముతానని ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రకటించాడు. 50 కార్లు ఆ ధరకు విక్రయిస్తానని పేర్కొన్నాడు. దీంతో సోమవారం తెల్లవారుజామున పెద్ద ఎత్తున స్థానికులు ఆయన నిర్వహిస్తున్న షాపు వద్దకు చేరుకున్నారు. కేవలం 10 కార్లు మాత్రమే ఉండటం.. పెద్ద ఎత్తున ప్రజలు రావడంతో రోషన్ చేతులెత్తేశాడు. దీంతో మోసం చేశాడంటూ అక్కడున్న కార్లపై స్థానికులు రాళ్లతో దాడి చేశారు. అనంతరం పోలీసులు అక్కడికి చేరుకుని వ్యాపారిపై కేసు నమోదు చేసి నాచారం పీఎస్‌కు తరలించారు.

## డ్రైవింగ్ సీటులోనే కుప్పకూలిన ఆర్టీసీ డ్రైవర్

**ప్రయాణికులు సురక్షితం**



**చౌటుప్పల్, విశ్వం వాయిస్ న్యూస్ :** డ్రైవింగ్ సీటులోనే ఏపీఎస్ఆర్టీసీ డ్రైవర్ కుప్పకూలిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ వద్ద చోటు చేసుకుంది. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్తోన్న బస్సు డ్రైవర్ గుండెపోటుతో ప్రాణాలు విడిచారు. చౌటుప్పల్ వద్ద ఛాతీలో నొప్పి రావడంతో బస్సును సర్వీసు రోడ్డులో డ్రైవర్ ఆపేశాడు. వెంటనే అతడిని ఆటోలో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు లేరని చెప్పడంతో.. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యులు ఈసీజీ తీసి మరణించినట్లు ధ్రువీకరించారు. మృతుడిని విజయవాడ డిపోలో పనిచేస్తున్న గొల్లపూడికి చెందిన నాగరాజు(38)గా గుర్తించారు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మియాపూర్ నుంచి అమరావతి బస్సు విజయవాడకు వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. బస్సులోని 19 మంది ప్రయాణికులు సురక్షితంగా ఉన్నారు. ప్రయాణికులను వేరే బస్సులో పంపించారు.

# హెల్త్ వాయిస్

### తమలపాకులతో ఎన్ని
## ఆరోగ్య ప్రయోజనాలో తెలుసా..?

మన పూర్వకాలం నుంచి భోజనం తర్వాత తమలపాకులను తినడం సంప్రదాయంగా వస్తోంది. అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో మన పూర్వీకులు కూడా తమలపాకులకు శుభ కార్యాలలో ఉపయోగించడంతోపాటు ఆహార పదార్థంగా కూడా తీసుకున్నారు. తమలపాకులు తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, అవి నివారించే వ్యాధుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. భారతీయ సంప్రదాయంలో తమలపాకులకు అత్యంత ప్రాధాన్యత ఉంది. శుభ కార్యాలతోపాటు అనేక రకాలుగా ఉపయోగిస్తారు. ఎక్కువగా పాన్‌లలో తమలపాకులను వినియోగిస్తారు. మన పూర్వకాలం నుంచి భోజనం తర్వాత తమలపాకులను తినడం సంప్రదాయంగా వస్తోంది. అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో మన పూర్వీకులు కూడా తమలపాకులకు శుభ కార్యాలలో ఉపయోగించడంతోపాటు ఆహార పదార్థంగా కూడా తీసుకున్నారు. తమలపాకులు తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, అవి నివారించే వ్యాధుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. తమలపాకుల్లో పోషకాలు తమలపాకులు రుచికరమైనవే కాదు.. అనేక పోషకాలను కూడా కలిగి ఉన్నాయి. తమలపాకుల్లో కాల్షియం, పొటాషియం, ఐరన్, విటమిన్ సి, ఫైబర్ కలిగి ఉన్నాయి. తమలపాకులు పొట్టలో గ్యాస్ ను తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి.



**తమలపాకులతో గ్యాస్ నుంచి ఉపశమనం**

గ్యాస్ లేదా యాసిడిటీ నుంచి ఉపశమనం కలిగించడంలో తమలపాకులది ముఖ్యమైన పాత్ర. రెండు టీ స్పూన్ల తేనె, అర టీస్పూన్ నిమ్మరసం, ఒక కప్పు నీరు, రెండు నుంచి మూడు తులసి ఆకులు అవసరం. తమలపాకులను కడిగి రెండు ముక్కలు చేసి.. గోరువెచ్చని నీటిలో పది నిమిషాలపాటు నాన బెట్టండి. తులసి ఆకులను కూడా నానబెట్టి.. ఈ రెండు ఆకుల రసాన్ని తీసి వడకట్టండి. ఈ రసంలో తేనె, నిమ్మరసం వేసి కలపండి. ఈ పానీయాన్ని ఉదయం లేదా భోజనం తర్వాత తీసుకుంటే కడుపు ఉబ్బరం సమస్య తగ్గిపోతుంది.

**తమలపాకుల ప్రయోజనాలు**

తమలపాకులు జీర్ణక్రియను మెరుగుపర్చడంలో సహాయపడుతాయి. ఈ ఆకులలో ఉండే సహజ పదార్థాలు ఉబ్బరం, అజీర్ణం, తేలికపాటి నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తాయి. యాసిడిటీతో బాధపడేవారు తరచూ తమలపాకులను తినవచ్చు. అంతేగాక, ఈ ఆకులు దగ్గు, జలుబు, వాపు చిగుళ్లను తగ్గిస్తాయి. ఒత్తిడిని తగ్గించి మానసిక స్థితిని మెరుగుపరుస్తాయి.

## ఖర్చు లేకుండా క్యాన్సర్‌కు చెక్..

క్యాన్సర్.. ఈ పేరు వింటేనే ప్రాణాలు గజగజలాడతాయి. ఖరీదైన వైద్యం, నరకయాతన అనుభవించే కంటే.. ఆ మహమ్మారి అసలు మన దరిచేరకుండా చూసుకోవడం మిన్న.. అయితే మన ప్రాణాలు కాపాడే అద్భుతమైన మందులు మరెక్కడో లేవు, మన వంటింట్లోనే ఉన్నాయని మీకు తెలుసా ఆ రహస్య శక్తులు ఏంటి అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. ప్రస్తుత కాలంలో క్యాన్సర్ అనే పేరు వింటేనే సామాన్యులు హడలిపోతున్నారు. ఖరీదైన చికిత్సలు, మందులు వాడినా కోలుకోవడం కష్టంగా మారుతోంది. అయితే ప్రకృతి సిద్ధంగా మన ఇంట్లో లభించే కొన్ని సుగంధ ద్రవ్యాలు, కూరగాయలు క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుంటాయని పరిశోధనలు చెబుతున్నాయి. మన జీవనశైలిలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా ఈ మహమ్మారి దరిచేరకుండా చూసుకోవచ్చు.

క్యాన్సర్ నిరోధక శక్తి కలిగిన 5 అద్భుత పదార్థాలు

పసుపు: పసుపులో ఉండే కుర్కుమిన్ ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్?. ఇది క్యాన్సర్ కణాల విభజనను నిరోధిస్తుంది. ప్రతిరోజూ రాత్రి పసుపు పాలు తాగడం వల్ల శరీరానికి రక్షణ లభిస్తుంది.

వెల్లుల్లి: శరీరంలోని టాక్సిన్స్?ను తొలగించడంలో వెల్లుల్లిది అగ్రస్థానం. ఇది క్యాన్సర్ కణాలను అదుపులో ఉంచి రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

అల్లం: శరీరంలో మంటను తగ్గించడమే కాకుండా, క్యాన్సర్ వ్యాప్తిని అల్లం సమర్థవంతంగా అడ్డుకుంటుంది.

టమాటా: వీటిలో ఉండే లైకోపీన్ అనే వర్ణద్రవ్యం ముఖ్యంగా పురుషుల్లో వచ్చే ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పును తగ్గిస్తుంది. పచ్చి వాటికంటే ఉడికించిన టమోటాలు తీసుకోవడం వల్ల లైకోపీన్ శరీరానికి బాగా అందుతుంది.




తులసి: తులసి ఆకుల్లో ఉండే పాలీఫెనాల్స్ శరీరంలోని ఫ్రీ రాడికల్స్?తో పోరాడి కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి.

జీవనశైలిలో ఈ మార్పులు తప్పనిసరి

కేవలం ఆహారం మాత్రమే కాదు, మన అలవాట్లు కూడా క్యాన్సర్ ముప్పును నిర్ణయిస్తాయి. పచ్చని కూరగాయలు: క్యాబేజీ, కాలీఫ్లవర్, బ్రోకలీలలోని సల్ఫోరాఫేన్ కణితుల పెరుగుదలను నిరోధిస్తుంది.

ప్లాస్టిక్ వద్దు: ప్లాస్టిక్ కంటైనర్లలో వేడి ఆహారం తినడం లేదా వాటిని మైక్రోవేవ్?లో ఉంచడం ఆరోగ్యానికి అత్యంత హానికరం. దీనికి బదులుగా స్టీల్ లేదా గాజు పాత్రలను వాడటం సురక్షితం.

నార పదార్థాలు: పీచు పదార్థం ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల పెద్దప్రేగు క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి.

వ్యాయామం: క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఒత్తిడిని తగ్గించుకోవడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని 80 శాతం వరకు నివారించవచ్చు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం, 27 జనవరి 2026




www.viswamvoice.com



## పాపికొండల యాత్రలో పర్యాటకుల 'గోస'

- నిర్వాహకుల నిర్లక్ష్యానికి పరాకాష్ట!
- వందలాది మంది పర్యాటకులను గాలికి వదిలేసిన లాంచీ యజమానులు
- ఉదయం నుండి సాయంత్రం వరకు పడిగాపులు..
- నిరసనలతో హోరెత్తిన బోటింగ్ పాయింట్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, విశ్వం వాయిస్ - ప్రత్యేక ప్రతినిధి :** ప్రకృతి రమణీయతకు నిలయమైన పాపికొండల విహారయాత్ర పర్యాటకులకు పీడకలగా మారుతోంది. నిర్వాహకుల బాధ్యతారాహిత్యం, బోట్ యజమానుల ధన దాహం వెరసి.. దూర ప్రాంతాల నుండి ఎన్నో ఆశలతో వచ్చిన పర్యాటకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నిన్న పాపికొండల బోటింగ్ పాయింట్ వద్ద చోటు చేసుకున్న సంఘటనే దీనికి నిదర్శనం.

**ఏం జరిగిందంటే..?**

సుమారు 200 మంది పర్యాటకులు వివిధ ప్రాంతాల నుండి పాపికొండల యాత్ర కోసం ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ ద్వారా ముందస్తుగా టికెట్లు బుక్ చేసుకున్నారు. తీరా ఉదయం బోటింగ్ పాయింట్‌కు చేరుకున్న పర్యాటకులకు చుక్కెదురైంది. పర్యాటకులు వచ్చిన సమయానికి లాంచీని సిద్ధం చేయాల్సిన నిర్వాహకులు, గంటల తరబడి వారిని వెయిట్ చేయించారు.

**వేచి చూసి.. విసిగిపోయి..**

ఉదయం టికెట్లు చేతిలో పట్టుకుని లాంచీ ఎక్కుదామని సిద్ధమైన పర్యాటకులను సాయంత్రం వరకు ఎండలోనే ఉంచారు. కనీసం ప్రత్యామ్నాయం చూపించకపోగా, సరైన సమాధానం కూడా చెప్పని నిర్వాహకుల తీరుపై పర్యాటకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వేల రూపాయలు ఖర్చు పెట్టి, కుటుంబాలతో సహా వచ్చిన తమను ఇంతలా అవమానిస్తారా అని వారు ప్రశ్నిస్తున్నారు.

**పర్యాటకుల డిమాండ్లు:**

**ముందస్తు బుకింగ్ గౌరవించాలి:** టికెట్లు బుక్ చేసుకున్న వారికి ప్రాధాన్యత ఇచ్చి, సమయానికి లాంచీలను అందుబాటులో ఉంచాలి.

**అధికారుల పర్యవేక్షణ:** పర్యాటక శాఖ అధికారులు బోటింగ్ పాయింట్ల వద్ద జరుగుతున్న ఇలాంటి అక్రమాలను, నిర్లక్ష్యాన్ని అరికట్టాలి.

**భద్రత మరియు సదుపాయాలు:** దూర ప్రాంతాల నుండి వచ్చే వారికి కనీస వసతులు, సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలి.

**ఎడిటర్ నోట్:**

పర్యాటక రంగాన్ని నమ్ముకుని వేల కిలోమీటర్ల నుండి వచ్చే ప్రయాణికులను ఇలా ఇబ్బంది పెట్టడం వల్ల పాపికొండల పర్యాటక ప్రతిష్ట దెబ్బతింటుంది. బోట్ యజమానుల నిర్లక్ష్యంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, బాధితులకు న్యాయం చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని 'విశ్వం వాయిస్' డిమాండ్ చేస్తోంది.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు



**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** దేవీపట్నం మండలం ఇందుకూరుపేట పంచాయితీ కార్యాలయం అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు పాల్గొన్నారు.ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాలతో భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చింది అని అందువల్ల ప్రతీ సంవత్సరం ఆగస్టు 15న స్వతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకుంటామని,అలాగే జనవరి 26న గణతంత్ర దినోత్సవం జరుపుకోవాలనే అవసరం ఆనాడు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన దేశానికి దేశాదినేతగా బ్రిటిష్ అధికారి లార్డ్ మౌంట్ బాటిల్ ఉండేవారని అప్పుడు రాజ్యాంగపరమైన పరిపాలన లేదని అందువలన ఒక కమిటి ఏర్పడి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రాజ్యాంగాన్ని రచించటానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని దానిని పూర్తిస్థాయిలో అమలు పరచటానికి 1950 జనవరి 26న రాజ్యాంగాన్ని అమలుపరిచిన రోజని దానిని రిపబ్లిక్ డేగా, గణతంత్ర దినోత్సవంగా జరుపుకోవాలని ఆమోదించిన రోజుని అందుకే ఈరోజు భారతదేశ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఈ రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ లాంటి మహానుభావులు ఎందరో ఈ దేశ స్వతంత్రం కోసం ప్రాణ త్యాగాలు చేశారని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో రామకృష్ణ, ఎంఈఓ త్రిమూర్తులు, పంచాయతీ కార్యదర్శి సురేష్,ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు,మాజీ రాష్ట్ర పార్టీ కార్యదర్శి చావలం శివరామకృష్ణ, సీనియర్ నాయకులు రేలంగి రాంబాబు,ఐ టి డి పి అధ్యక్షులు మద్దేటి అంజిరెడ్డి, ఐ టి డి పి కార్యదర్శి తాళ్లూరు కుటుంబరెడ్డి, జిల్లా పరిషత్ పాఠశాల కమిటీ చైర్మన్ రామకృష్ణ, బిజెపి ప్రధాన కార్యదర్శి అయినాల వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు కొత్తపల్లి సత్యనారాయణ, జనసేన పార్టీ కార్యదర్శి దొరబాబు, జనసేన సీనియర్ నాయకులు కట్టమూరు వీరబాబు, మట్ట సందీప్, భద్రం, సురేష్, మరియు ఎంపీడీవో సిబ్బంది సచివాలయ సిబ్బంది, పాఠశాల సిబ్బంది ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఎడ్యులీడర్స్ సమ్మిట్‌లో ఎడ్జ్ వన్ ఇంటర్నేషనల్‌కు జాతీయ గుర్తింపు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నగరానికి చెందిన ప్రముఖ విద్యా పరిశోధన సంస్థ ఎడ్జ్ వన్ ఇంటర్నేషనల్ చెన్నైలో జరిగిన ఎడ్యులీడర్స్ సమ్మిట్లో గణితం, సైన్స్ విభాగాలకు సంబంధించిన వినూత్న డిజిటల్ ప్రయోగశాలగా గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ రాంకుమార్ రామదేవుకు నిర్వాహకులు ప్రత్యేక అవార్డును ప్రదానం చేశారు. విద్యా రంగంలో సాంకేతిక ఆవిష్కరణలకు చేసిన కృషికి ఈ గౌరవం లభించింది. ప్రతి తరగతి గదిలో "డిజిటల్ ప్రయోగశాల"ను అందుబాటులోకి తీసుకువచ్చే లక్ష్యంతో రూపొందించిన జీరోసైన్సలాబ్ ప్లాట్‌ఫాం ద్వారా విద్యార్థుల్లో గణితం, సైన్స్?పై ఉన్న భయాన్ని తగ్గించి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే సంస్థ ప్రధాన లక్ష్యంగా పేర్కొంది. గత సంవత్సరం ఈ ప్లాట్‌ఫాం ఐసీట్ గుర్తింపును పొందడమే కాకుండా, కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ అనుబంధ సంస్థ నీట్తో కుదిరిన ఒప్పందం ప్రకారం దేశవ్యాప్తంగా స్కూళ్లకు అధికారికంగా సిఫారసు చేయబడింది.

## మేర్నిపాడు సర్పంచ్‌కు చేదు అనుభవం

### గణతంత్ర వేడుకలకు అందని ఆహ్వానం - రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆవేదన



**మండపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట మండలం మెర్నిపాడు సర్పంచ్ గారపాటి సౌజన్య అశోక్ కుమార్‌కు పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానం పంపలేదు. పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది నిర్వాకంతో ఈ ఘటన చోటుచేసుకుంది. సాధారణంగా మండపేట నియోజకవర్గం లో ఇటువంటి రాజకీయలు ఎన్నడూ లేవు. సర్పంచ్‌ల పదవి కాలం కొద్ది నెలల్లో ముగుస్తున్న వేళా వైసీపీ సర్పంచ్ కు చేదు అనుభవం ఎదురు అయింది. ఈ సందర్భంగా సర్పంచ్ గారపాటి సౌజన్య అశోక్ కుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆరోపించారు. మెర్నిపాడు సర్పంచ్ హోదాలో తమకు ఇదే చివరి జెండా వందన కార్యక్రమం అని పేర్కొన్నారు. పంచాయతీ సచివాలయం సిబ్బంది నుంచి కనీస గౌరవ సమాచారం కూడా అందలేదని ఆరోపించారు. మారింది ప్రభుత్వం మాత్రమేనని రాజ్యాంగం కాదన్నారు. రాజ్యాంగపరంగా ఒక సర్పంచ్ కి ఉండాల్సిన గౌరవాలు ఇవ్వకపోవడం దారుణమని చెప్పారు. సిబ్బంది పంచాయతీ కార్యదర్శి లోపాల వల్ల ఇలా జరిగిందో లేదా కూటమి నాయకుల ప్రోత్సాహం జరిగిందో తెలియదని పేర్కొన్నారు. సర్పంచ్ పదవి అయిపోతుందని తిరిగి ఎన్నికల తర్వాత వేరే సర్పంచ్ వస్తారు వాళ్లకు చెబుదాంలే అని అనుకుంటున్నారేమోనని పేర్కొన్నారు. ఇటీవల కొత్తగా వచ్చిన సిబ్బంది నుంచి ఏ విషయం తమకు తెలియడం లేదని ఆరోపించారు. కొన్ని డ్రైనేజీలు కల్వర్టు పనులు చేయాల్సి ఉండి అంచనాలు చేయించాలని సుమారు ఒక సంవత్సరం దాటిన ఎవరు స్పందించడం లేదని విమర్శించారు. చివరికి గణతంత్ర దినోత్సవం కు కూడా ఆహ్వానం పంపలేదన్నారు.వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండి పోటీ చేసి ప్రజల మద్దతుతో తిరిగి గెలిచి పంచాయతీకి వస్తే అప్పుడు కూడా ఇలాగే చేస్తారా అంటూ ప్రశ్నించారు. కొత్తగా వచ్చిన పంచాయతీ సెక్రెటరీ కొత్త ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు వచ్చిన తర్వాత వెంటనే స్థానిక ఎస్సీ కాలనీలో ఉన్న కొన్ని డ్రైనేజీలు కల్వర్టు పనులు చేపట్టాలని చెప్పినట్లు తెలిపారు. ఇప్పటికీ వారు ఆ పనులకు సంబంధించిన ఏం చర్యలు తీసుకున్నారో వివరించాలని డిమాండ్ చేశారు. తమకు జరిగిన అవమానం గురించి తెలియజేస్తున్నానని ఎందుకంటే పంచాయతీ సిబ్బంది చేస్తున్న పనులు తాము గమనించటం లేదని అనుకునే అవకాశం ఉందని అందుకే వెల్లడి చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ అవమానాలు అన్నిటికి త్వరలో గట్టి సమాధానం చెప్పే అవకాశం వస్తుందని అప్పుడు అన్ని విషయాలు మాట్లాడతానని స్పష్టం చేశారు. సర్పంచ్ పంచాయతీ వాట్సాప్ గ్రూపులో ఈ విషయాలు షేర్ చేయడంతో నియోజవర్గం అంత ఈ అంశం చర్చనీయాంశంగా మారింది.

## ఘనంగా ఆర్‌పిసి కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పాలకుల అవినీతితో భద్రత కోల్పోతున్నా దేశభక్తిని చాటుకున్న భారతీయులు చాటుకుంటున్నారని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ అని అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం వద్ద అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి గౌరవ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేడా మాట్లాడుతూ,నేతాజీ స్ఫూర్తితో భారతీయులు స్వాతంత్ర్యయాన్ని సాధించినా నేటి అవినీతి పాలకుల కారణంగా భారత స్వాతంత్ర్య ఫలాలను సగటు భారతీయుడు పొందలేకపోవుచున్నారు . కార్పొరేట్ శక్తుల చేతుల్లో భారత్ భవిష్యత్ విలవిల లాడుతుంది.సంపదను దోచుకుంటు సంక్షేమ పథకాలకు ప్రజలను బానిసలుగా మారుస్తున్నారు.ప్రతిరోజు మానవ హక్కులు ఆవిరైపోతున్నాయి.చట్ట పరమైన హక్కును సగటు పౌరుడు అడుక్కోవలసి వస్తుంది.న్యాయాన్ని కొనుక్కోవలసి వస్తుంది . పాలకుల మోసాలను ప్రశ్నించలేని విధంగా ప్రజలు బిక్కు బిక్కు మంటు భయంతో జీవిస్తున్నారు . సమ సమానత్వం అడగంటి పోతుందన్నారు. పాలకుల అకృత్యలతో తరాలు మోసపోతున్నా , నష్ట పోతున్నా నా భారతీయుల్లో దేశభక్తి మెండుగా ఉండటమే భారతదేశం గొప్పతనమని , దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన ఏకైన దేశ భక్తులు గల దేశం ప్రపంచంలోనే భారతదేశం అని చెప్పుకోవటానికి ప్రతి భారతీయుడు గర్వంగా ఉప్పొంగిన స్వరంతో చెప్పుకుంటు ఆనందాలను వ్యక్త పరుస్తారని అర్పిసి అధ్యక్షులు పార్టి సెక్యులర్స్ ను ఉద్దేశించి ప్రసంగించారు . ఈ కార్యక్రమంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ లంక దుర్గా ప్రసాద్ , పెండ్యాల కామరాజు,డి వి రమణమూర్తి ,సిమ్మా దుర్గారావు, బర్ల ప్రసాద్ , ఎమ్. డి.హుస్సేన్ , కారుమూరి రామచంద్రుడు, దుద్దే సురేష్ ,వర్ధనపు శరత్ కుమార్ ,గుడ్ల దుర్గా ప్రసాద్ ,మేడిచర్ల శ్రీనివాసరావు,బసా సోనియా,దుద్దే త్రినాద్ , కాకర ప్రసాద్ ,కొల్లి సత్యనారాయణ ,అడపా శేషగిరి ,కలిదిండి రమణ , పిల్లా గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలను పరిరక్షించడం

## ప్రతి ఒక్కరి బాధ్యత

### కాళీ స్పెషల్ మున్సిపల్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు
### హాజరైన తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నికృష్ణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత రాజ్యాంగాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు.గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక 42వ డివిజన్ లో ఉన్న కాళీ స్పెషల్ మున్సిపల్ పాఠశాలలో జరిగిన వేడుకలకు గన్ని కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని, హెచ్.ఎమ్ తోపాటు ఎగురవేశారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు గన్ని కృష్ణ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. చిన్నారులకు మిఠాయిలు పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెల్ల దొరలను పారద్రోలిన తర్వాత దేశ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఆనాడు గొప్ప గొప్ప మహనీయులు భారత రాజ్యాంగాన్ని లిఖించారని అన్నారు. దానిని చిత్తశుద్ధితో అమలు చేయాల్సిన బాధ్యత ఇటు పాలకులపై అటు అధికారులపై ఉందన్నారు. రాజ్యాంగ విలువలను అగౌరపరిచే వ్యక్తులకు ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. నేటితరం భారత రాజ్యాంగం రచన, విలువల కోసం తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యపురం సత్యన్నారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ మళ్ళ వెంకటరాజు, బీజేపీ కృష్ణమాచారి, సింహాద్రి సతీశ్, వానపల్లి శ్రీనివాస్, అప్పలరాజు, జాలెం నాని, ఇంజే శ్యామల, ఇంజే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి ఛారిటబుల్‌కు ట్రస్ట్‌బెస్ట్ ఎన్జీవో అవార్డు

### కలెక్టర్ చేతులమీదుగా సత్య అవార్డ్ అందజేత



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సోమవారం ఉదయం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు రాజమహేంద్రవరం స్థానిక ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా 2025-26 సంవత్సరానికి గాను బెస్ట్ ఎన్జీవో సోషల్ సర్వీస్ అవార్డును స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ ముత్యాల సత్య కు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్,మెజిస్ట్రేట్ మేఘ స్వరూప్ చేతుల మీదగా అందించారు.ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు అందుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని. ఇలాంటి అవార్డు రావడం వలన మరింత మందికి సేవ చేసే అవకాశం సేవ చేసే వారికి గుర్తింపు ఉంటుందని, ధైర్యంగా ఉంటాదన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా ఉన్నత అధికారులు, సిబ్బంది, పలువురు ఎన్.జీ. ఓ లు పాల్గొన్నారు.

## తక్షణమే విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులపై కేసులను ఎత్తివేయాలి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** శాంతియుత ఆందోళనలో ఎస్.ఎఫ్.ఐ నాయకులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని నందంగని రాజు సెంటర్‌లో ఎస్.కే. ఆర్ మహిళా కళాశాల విద్యార్థులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు మాట్లాడుతూ జీవో నెంబర్ 42 ప్రకారం ఎస్.కె.ఆర్ మహిళా కళాశాల గవర్నమెంట్‌లోకి రావడం జరిగింది అని అన్నారు. హితకారిణి సమాజం కరస్పాండెంట్ కళాశాల లోపల ఉన్న కళాశాల మేనేజ్మెంట్ హాస్టల్ లోకి దౌర్జన్యంగా వచ్చి హాస్టల్ లాక్కోవడమే కాక మా గ్రౌండ్ లో మమ్మల్ని కార్యక్రమాలు చేసుకోవద్దన్నారు. మేము మా గ్రౌండ్ మా హాస్టల్ మాకు అప్పజెప్పాలని శాంతియుతంగా ఆర్.జె.సి ఆఫీస్ వద్దకు ర్యాలీగా వెళ్లి మా సమస్య పరిష్కారం చేయమని అడిగాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాకు మద్దతుగా ఎస్.ఎఫ్.ఐ నాయకులను, పూర్వపు విద్యార్థులను పిలివటం జరిగింది అని తెలిపారు. మా సమస్య పరిష్కారం చేయమని మాతో పాటు ఎస్.ఎఫ్.ఐ నాయకులు పూర్వపు విద్యార్థులు అడిగినందుకు కేసులు పెట్టడం జరిగింది అని అన్నారు.

## నిడదవోలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం



**నిడదవోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** నిడదవోలు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు 77వ గణతంత్ర దినోత్సవం కార్యక్రమాన్ని నియోజకవర్గ కోఆర్డినేటర్ మేడవరపు భద్రందొర ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. అనంతరం భద్రం మాట్లాడుతూ,నేడు ఇంత ఘనంగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామంటే ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాల ఫలితమే, మన ప్రపంచంలో కెల్లా అద్భుతమైన రాజ్యాంగాన్ని అమలుపరిచిన ఈరోజు ఈ రాజ్యాంగాన్ని రచించడంలో రెండు సంవత్సరాల 11 నెల 18 రోజుల సమయాన్ని వెచ్చించి రచించిన ఆ మహానుభావుడు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారిని ఈ సందర్భంగా స్మరించుకుంటూ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు 77వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజ్యాంగం తీసుకొచ్చిన మహానుభావులను తలుచుకుని కొనియాడారు రాజ్యాంగ విలువలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ,పెరవలి మండల అధ్యక్షులు బుద్దన లక్ష్మణరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ బషీర్, మైనారిటీ సెల్ అధ్యక్షులు అన్వర్ ఖాన్, మహమ్మద్ అబ్దుల్లా, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి కిషోర్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పెంచేటి ధరణిపతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొనిచెట్టి నారాయణ, వంగూరి వెంకన్న,పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శకటాల ప్రదర్శనకు ప్రజల ప్రశంసలు

### ఉత్తమ ప్రదర్శన శాఖలకు బహుమతుల ప్రధానం
### ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఏపీఈపిడీసీఎల్, డిఆర్‌డిఏ మెప్మా, వ్యవసాయ హార్టికల్చర్ శకటాలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సోమవారం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరును ప్రజలకు విస్తృతంగా చాటిచెప్పే విధంగా నిర్వహించిన శకటాల ప్రదర్శన ఆకట్టుకునే రీతిలో సాగింది. ఈ ప్రదర్శనలో రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ, వ్యవసాయం అండ్ ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖ, పౌర సరఫరాల శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, డి.ఆర్.డి.ఏ - మెప్మా, పాఠశాల విద్య శాఖ, జిల్లా గ్రామ పంచాయతీ - ఆర్‌డబ్ల్యుఎస్, ఏపీఈపీడీసీఎల్ (విద్యుత్ సంస్థ) శాఖల శకటాలు ఆయా శాఖలు సంస్థలు ద్వారా చేపడుతున్న కార్యక్రమాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**శకటాల ప్రదర్శనలో ప్రథమ బహుమతి**

ఏపీఈపీడీసీఎల్‌కు దక్కగా, రెండవ బహుమతి డి.ఆర్.డి.ఏ - మెప్మా శాఖకు,మూడవ బహుమతి వ్యవసాయం - ఉద్యానవన శాఖల శకటాలకు లభించింది. అలాగే కన్సలేషన్ బహుమతుల్లో నాలుగవ స్థానం పాఠశాల విద్య - సర్వ శిక్షా అభియాన్, ఐదవ స్థానం రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్ (ఆర్ఎంసీ), ఆరవ స్థానం పౌర సరఫరాల శాఖలకు దక్కాయి. ముఖ్య అతిథి, ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఎస్పీ డి నరసింహ కిషోర్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా చేతుల మీదుగా బహుమతులు ప్రధానోత్సవం జరిగింది.



# కోనసీమలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## రాజ్యాంగ విలువలే దేశ ప్రగతికి మూలాలు : జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత రాజ్యాంగం దేశానికి సార్వభౌమత్వం, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి మౌలిక విలువలను ప్రసాదించిందని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అన్నారు. సోమవారం అమలాపురం జీఎంసీ బాలయోగి స్టేడియంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోనసీమ జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 1950 జనవరి 26న రాజ్యాంగాన్ని స్వీకరించడం ద్వారా భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందని పేర్కొన్నారు. భారత రత్న డా. బి.ఆర్. అంబేద్కర్ రూపకల్పన చేసిన రాజ్యాంగ ఆశయాలను స్మరించుకుంటూ, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి విలువలను ప్రతి పౌరుడు తన జీవితంలో ఆచరించాల్సిన బాధ్యత ఉందన్నారు. కోనసీమ జిల్లా అభివృద్ధి పథంలో నిరంతరం ముందుకు సాగుతోందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో జిల్లా యంత్రాంగం అంకితభావంతో పనిచేస్తోందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారత, మౌలిక వసతుల అభివృద్ధి వంటి రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించామన్నారు. జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలందరికీ అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం కేవలం పండుగ మాత్రమే కాదని, మన హక్కులు బాధ్యతలను గుర్తుచేసే పవిత్ర దినమని కలెక్టర్ పేర్కొన్నారు. దేశ సమగ్రత, సామాజిక ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, రాజ్యాంగ నిర్మాతల దూరదృష్టి వల్లే నేడు మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని తెలిపారు. ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ తన కర్తవ్యాలను నిబద్ధతతో నిర్వర్తించినప్పుడే దేశ ప్రగతి సాధ్యమవుతుందన్నారు. ఈ వేడుకల్లో అధికారులు సమన్వయంతో ప్రోటోకాల్ పాటిస్తూ జెండా వందనం, గౌరవ వందనం నిర్వహించారు. జిల్లా ఎన్‌సీసీ విద్యార్థులు, రిజర్వ్ పోలీసుల కవాతు ఆకట్టుకుంది. వందేమాతరం ఇతివృత్తంతో రూపొందించిన శకటాల ప్రదర్శనలు జిల్లా ప్రగతిని



ప్రతిబింబించాయి. శకటాల పోటీల్లో వ్యవసాయ ఉద్యాన శాఖలకు ప్రథమ బహుమతి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు ద్వితీయ బహుమతి, స్థానిక పురపాలక సంఘ అన్నా క్యాంటీన్‌కు తృతీయ బహుమతి లభించాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో ఏడు పాఠశాలలు పాల్గొనగా, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు ప్రథమ, ఆదిత్య స్కూల్‌కు ద్వితీయ, పి.గన్నవరం జిల్లా పరిషత్ హై స్కూల్‌కు తృతీయ బహుమతి లభించాయి. మిగిలిన నాలుగు పాఠశాలలకు ప్రత్యేక అవార్డులు అందజేశారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన 441 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి, డీఆర్‌ఓ కె.మాధవి, ఆర్డీవోలు పి.శ్రీకర్, దేవరకొండ అఖిల, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సత్యం వాసంశెట్టి ఫౌండేషన్‌కు రాష్ట్ర గవర్నర్ ప్రశంసలు

## స్పీకర్, పలువురు మంత్రులను మర్యాదపూర్వంగా కలిసిన వాసంశెట్టి సత్యం



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురంలోని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రశంసలు అందుకున్నారు. భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ భవన్లో జరిగిన "ఎ ట్ హోమ్" కార్యక్రమానికి విశిష్ట అతిథిగా వాసంశెట్టి సత్యం సోమవారం కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ కు సత్యం వాసంశెట్టి పౌండేషన్ ద్వారా మెమంటో అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి పి నారాయణ పలువురు మంత్రులను మర్యాదపూర్వకంగా కలిశారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా సమాజానికి అందిస్తున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలకు గాను గవర్నర్ ఎట్ హోం కార్యక్రమానికి ఆహ్వానం అందడం తెలిసిన విషయమే. ఈ అరుదైన గౌరవంతో సమాజం పట్ల మరింత బాధ్యత పెరిగిందని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వ్యాఖ్యానించారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** నాటి స్వాతంత్ర్య వీరుల బాటలో పయనించి దేశసేవలో పునరంకితమవుదాం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం మన దేశ విధానం భిన్నత్వంలో ఏకత్వమే మన ఘనత ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం, పెద్ద రాజ్యాంగం, చెక్కుచెదరని రాజ్యాంగం కలిగిన దేశం భారతదేశమని, దేశానికి దశా, దిశా నిర్దేశం చేసిన గొప్ప రాజ్యాంగాన్ని అమలుపరచుకున్న రోజు జనవరి 26 అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం వాడపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. దేశభక్తిని పెంపొందించే విధంగా నాటి స్వాతంత్ర సమరయోధులు, మహనీయుల యొక్క వేషధారణలో



బాలలను తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. స్వాతంత్ర సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతలను తలచుకుని వారి అడుగుజాడల్లో రాజ్యాంగ స్ఫూర్తితో పయనించడమే ఆ మహానుభావులకు మనమిచ్చే నివాళి అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన మహనీయుల ఆశయాలను పుణికి పుచ్చుకుని ముందుకు వెళ్లాలన్నారు. గాంధీజీ, నెహ్రూజీ, సుభాష్ చంద్రబోస్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,ఝాన్సీ లక్ష్మీబాయి, అల్లూరి సీతారామరాజు వంటి స్వాతంత్ర సమరయోధులందరినీ స్మరించుకుని వారి బాటలో పయనించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మన దేశం యొక్క గొప్పతనం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ ఘనతన్నారు. వివిధ మతాలు, జాతులు, కులాలు, భాషలు ఉన్నా మనందరం ఒక్కటే అని, మనమంతా భారతమాత ముద్దుబిడ్డలమని, మనది భారత జాతి..ఆ తరువాతే మరేదైనా..ఏమైనా అనేది గుర్తించుకోవాలన్నారు. అందరూ కలిసికట్టుగా అభివృద్ధి చెంది, దేశ ఐక్యతకు కృషి చేయాలన్నారు. నేటి విద్యార్థులంతా భావి భారత పౌరులుగా ఈ భావనలన్నీ ప్రోది చేసుకొని దేశ సేవకు పునరంకితం కావాలన్నారు.

అమలాపురం నియోజకవర్గంలో

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జెండా ఆవిష్కరణలు, ఆసుపత్రి పాఠశాలల్లో సేవా కార్యక్రమాలు**

**విద్యార్థులకు కుర్చీలు, బెంచీల పంపిణీ చేసిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమలాపురం నియోజకవర్గం వ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమలాపురం పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు జాతీయ జెండాను ఆవిష్కరించి, రాజ్యాంగ నిర్మాతలు, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలే దేశ అభివృద్ధికి పునాదులని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే సమాన అవకాశాలు అందరికీ దక్కాయని పేర్కొన్నారు. అమలాపురం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. ప్రతి పౌరుడు దేశాభివృద్ధిలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. అనంతరం అమలాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. నిరుపేదలకు సేవలందించే ప్రభుత్వ ఆసుపత్రిలో జెండా ఎగురవేయడం గర్వకారణమని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజాసేవలో నిత్యం నిమగ్నమయ్యే వైద్యులు, సిబ్బందిని అభినందించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి హైస్కూల్‌లో నిర్వహించిన పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థుల సౌకర్యార్థం పాలాటి బాలయోగి దాతృత్వంతో సమకూర్చిన 300 కుర్చీలను పాఠశాలకు అందజేశారు. పాఠశాలలు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే కేంద్రాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని, పెట్రోఫాక్ కంపెనీ సీఎస్‌ఆర్ నిధులతో సమకూర్చిన నూతన బెంచీలను విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు కింద కూర్చునే పరిస్థితి లేకుండా మెరుగైన వసతులు కల్పించడంలో సహకరించిన సంస్థను ఆయన అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు, వైద్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు , ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

వారసత్వ సంపదను

# కాపాడుకోవాలి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** జన్మభూమి విశిష్టత గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి..భవిష్యత్ తరాలకు వివరించాలి వారసత్వ సంపదను కాపాడుకోవాలి కొత్తపేట గ్రామం 1939 డిసెంబర్ 21 తేదీన ఆవిర్భవించింది రాజోలు తాలూకా పలివెల పంచాయతీ నుండి వేరుపడిన బోడుపాలెం శివారు కొత్తపేటగా రూపాంతరం చెందింది కోనసీమలోనే తొలి ప్రభుత్వ హైస్కూల్ కలిగిన కొత్తపేటలో గ్రామ దేవతలుగా బంగారమ్మ తల్లి, తాళ్ళమ్మ తల్లులు విరాజిల్లుతున్నారు 16వ శతాబ్దానికి ముందు బంగారం తల్లి, వందేళ్ళ క్రితం తాళ్ళమ్మ తల్లి పూజలందుకుంటున్నట్లు పూర్వీకులు చెబుతుంటారు నాటి తానీషా మహారాజ్ సంస్థానంలో పనిచేసిన అక్కన్న, మాదన్నలు 16వ శతాబ్దంలో కొత్తపేటలో హరిహర దేవాలయ ప్రాంగణంలో శివాలయాన్ని ప్రతిష్టించారని, ఆ సమయంలోనే బంగారమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట జరిగిందని చెప్తుంటారు.ప్రసిద్ధి చెందిన సూర్య గుండాలపాయ ప్రస్తుత కైలాస భూమి చారిత్రక ప్రసిద్ధి చెందింది. అగస్త్య మహాముని తన పితృదేవతలకు తర్పణాలు వదిలిన ప్రాంతంగా సూరే గుండాలపాయ చెబుతుంటారు. కపిలేశ్వరం జమీందారులు మీకే పట్టాభిరామారావు, సత్యనారాయణ రావుల అంత్యక్రియలు సైతం సూర్య గుండాల పాయ సమీపంలో నే జరిగాయి. బ్రిటిష్ కాలంలో 1897, 1898 కాలంలో తహసిల్దార్ కార్యాలయం, సబ్ రిజిస్టర్ కార్యాలయాలు నిర్మాణాలు జరిగాయి. ఎందరో విద్యావంతులు, క్రీడాకారులు విలసిల్లిన కొత్తపేట గ్రామం 77 గణతంత్ర దినోత్సవం సందర్భంగా మన పూర్వీకులు మనకు వారసత్వ సంపదగా అందించిన వైభవాన్ని చూసి గ్రామస్తులు అందరం గర్విద్దాం.

77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో

# జిల్లా రవాణాశాఖాధికారి దేవిశెట్టి శ్రీనివాస్‌కు ఘన సన్మానం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** దేశానికి గర్వకారణమైన 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన అధికారులను సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణాశాఖాధికారి (డి టి ఓ) దేవిశెట్టి శ్రీనివాస్ ఉత్తమ అధికారిగా ఎంపికై ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. జిల్లా స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ స్వయంగా దేవిశెట్టి శ్రీనివాస్ కి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించడం, ట్రాఫిక్ నియంత్రణలో చురుకైన చర్యలు చేపట్టడం, రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాల నిర్వహణలో ప్రత్యేక చొరవ చూపినందుకు ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా విధులు నిర్వర్తిస్తూ, శాఖకు మంచి పేరు తీసుకువచ్చిన దేవిశెట్టి శ్రీనివాస్ ఇతర అధికారులకు ఆదర్శంగా నిలుస్తున్నారు అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొని దేవిశెట్టి శ్రీనివాస్ కి అభినందనలు తెలిపారు. ఉత్తమ అధికారిగా ఎంపిక కావడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేస్తూ, ఈ గౌరవానికి సహకరించిన సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా రవాణాశాఖ అభివృద్ధికి ఆయన మరింత సేవలందించాలని పలువురు ఆకాంక్షించారు.

జై భారత్! జై హింద్! జై భరతమాత!

# నినాదాలతో మారుమ్రోగిన బాలవిహార్



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రియదర్శిని బాలవిహార్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అందరినీ అలరించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు. పతాకావిష్కరణ ప్రాంగణంలో వందేమాతరం పూర్తి గీతాలాపనం, అనంతరం పతాక వందన గీతాలు, దేశభక్తి మరియు గణతంత్ర స్ఫూర్తి గీతాల ఆలాపన సాంస్కృతిక కళా వేదికపై రిపబ్లిక్ డే రైమ్స్ ఉ స్లోగన్స్,దేశభక్తి ప్రేరిత నృత్యాలు మరియు రిపబ్లిక్ డే స్కిట్ ప్రదర్శనలు బిగ్ స్క్రీన్ పై న్యూఢిల్లీ గణతంత్ర వేడుకల ప్రత్యక్ష ప్రసార వీక్షణ జై భారత్! జై హింద్! జై భరతమాత! నినాదాలతో మారుమ్రోగిన బాలవిహార్.

# తైక్వాండో కోచ్ త్రిమూర్తులుకి అరుదైన గౌరవం



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** 77 గణతంత్ర దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ చేతులు మీదుగా సోమవారం కలెక్టరేట్‌లో పతాక ఆవిష్కరణ జరిగిన అనంతరం అంబాజీపేట మండలం నందంపూడి గ్రామానికి చెందిన తైక్వాండో కోచ్ పితాని త్రిమూర్తులుకి కలెక్టర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా తైక్వాండో కోచ్ త్రిమూర్తులుకి ప్రశంసా పత్రంతో అభినందించారు. ఈ సందర్భంగా త్రిమూర్తులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా తైక్వాండో కోచ్ గా ఉచితంగా పనిచేశానని అన్నారు. రానున్న రోజుల్లో తైక్వాండో ద్వారా అనేక బ్రాంచ్ లు ఓపెన్ చేసి ఉచితంగా తైక్వాండో నేర్పుతానని అన్నారు. చేసిన సేవలే గుర్తిస్తాయని అన్నారు.

# అమలాపురంలో బజాజ్ చేతక్ ఎలక్ట్రిక్ న్యూ వర్షన్ లాంచ్



**ప్రారంభించిన చాంబర్ అధ్యక్షుడు కల్వకొలను తాతాజీ**

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో ఈదరపల్లి వంతెన సమీపంలోని బజాజ్ షోరూంలో సోమవారం బజాజ్ చేతక్ ఎలక్ట్రిక్ న్యూ వర్షన్‌ను ఘనంగా లాంచ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు, ప్రముఖ నాయకులు కల్వకొలను తాతాజీ హాజరై బజాజ్ చేతక్ ఎలక్ట్రిక్ నూతన వర్షన్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తాతాజీ మాట్లాడుతూ, ఎలక్ట్రిక్ వాహనాలు భవిష్యత్తుకు దోహదపడే పరిష్కారమని, పర్యావరణ పరిరక్షణతో పాటు వినియోగదారులకు ఖర్చు పరంగా కూడా లాభదాయకమని తెలిపారు. నూతన ఫీచర్లతో విడుదలైన బజాజ్ చేతక్ ఎలక్ట్రిక్ వర్షన్‌కు వినియోగదారుల నుంచి మంచి స్పందన లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షోరూం నిర్వాహకులు, సిబ్బంది, బజాజ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యా బాల మందిర్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు




**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూలు లో డెబ్బది ఏడవ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి కొత్తపేట ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కాత్యాయనీ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఆమె మాట్లాడుతూ డా బి ఆర్ అంబేద్కర్ చె రచించిన లిఖిత రాజ్యాంగము అమలులోకి వచ్చిన రోజునే మనం గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రాష్ట్రాలలో ధరించే వస్త్రాలను ధరించి ప్రదర్శించారు.ఇంకా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్,డాక్టర్, ఉపాధ్యాయురాలు, రైతు, సైంటిస్ట్, సైనికులు, ఇన్స్పెక్టర్ మొదలైన పాత్రలు పోషించి ప్రదర్శించారు. భరతనాట్యం ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ. ఇంకా దేశభక్తి గీతాలు పాడారు ఆ గీతాలకు నాట్యం చేసి ఎంతో ఆనందంగా సంతోషంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రామోజు అనురాధ ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఐపీఎస్. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలకు శ్రీకారం చుట్టారు. తొలుత పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించిన జిల్లా ఎస్పీ, అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తి భావాలను వ్యక్తం చేశారు. వేడుకల సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, దేశ ప్రజలందరికీ మరియు పోలీసు సిబ్బందికి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను గుర్తుంచుకుని ప్రతి ఒక్కరూ విధులను నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. ప్రజల రక్షణే లక్ష్యంగా పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా పోలీసు సిబ్బందికి స్వయంగా మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకలంతా ఉత్సాహభరితమైన వాతావరణంలో కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఏఆర్ డి.ఎస్.పి. సుబ్బరాజు, ఎస్బీ సి.ఐ. పుల్లారావు, ఏఆర్ ఆర్.ఐ. బ్రహ్మానందం, జిల్లా స్పెషల్ బ్రాంచ్ (ఎస్ బి) క్యాంప్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
కాకినాడ
జిల్లా ఎడిషన్
మంగళవారం, 27 జనవరి 2026
www.viswamvoice.com





# భారతదేశానికి రాజ్యాంగమే సుప్రీం : గొర్లి నాగేశ్వరరావు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రపంచంలో ఏ రాజ్యాంగానికీ లేని విశిష్టత భారత రాజ్యాంగానికి ఉన్నదని, దేశంలోని అన్ని అంగాల కన్నా రాజ్యాంగమే సర్వోన్నతం (సుప్రీం) అనీ విజయవాడ ప్రాంతీయ దక్షిణ మధ్య రైల్వే సంప్రదింపుల కమిటీ సభ్యులు గొర్లి నాగేశ్వరరావు పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘమైన లిఖిత రాజ్యాంగం. ఇది సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేస్తూ, ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశిక సూత్రాలను పొందుపరిచింది. పార్లమెంటరీ తరహా ప్రభుత్వం, స్వతంత్ర న్యాయవ్యవస్థ, వయోజన ఓటుహక్కు, దృఢ-అదృఢ లక్షణాల కలయిక మన రాజ్యాంగం ప్రధాన విశిష్టతలని నాగేశ్వరరావు వివరించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం రైల్వే స్టేషను ప్రాంగణంలో భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో ముఖ్య అతిధిగా పాలు పంచుకున్న గొర్లి నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనం చేసి, సభికులను ఉద్దేశించి మాట్లాడారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 77ఏళ్ళు పూర్తి అయిందని దేశంలో కార్య నిర్వాహక వ్యవస్థ, శాశన వ్యవస్థ, న్యాయ వ్యవస్థల్లో ఏది గొప్ప అనే మీమాంస తలెత్తిన ప్రతీ సారి రాజ్యాంగం స్పష్టమైన సమాధానం చెప్పిందని, దేశానికి రాజ్యాంగమే సుప్రీం, పవిత్ర గ్రంధమని, దీనిని ప్రతీ ఒకరు అనుసరించ వలసిందేనని అన్నారు. భారతీయులు అందరినీ సమున్నతంగా, సమానంగా కలుపుకుని పోయే శక్తి రాజ్యాంగానికి మాత్రమే ఉందని ఆయన తెలిపారు. బ్రిటిష్ పాలకుల నుండి భారత దేశానికి పూర్తి స్వాతంత్ర్యం వచ్చిన రోజు గణతంత్ర దినోత్సవమని, పౌర హక్కులు అన్నింటినీ రాజ్యాంగం రూపంలో లిఖిత పూర్వకంగా రూపొందించుకుని పూర్తి సర్వసత్తాక గణతంత్ర దేశంగా జనవరి 26న ప్రకటించుకుని, అదే రోజున గణతంత్ర దినోత్సవం, రాజ్యాంగం అమలు దినోత్సవంగా ప్రతీ ఏటా ఉత్సవాలను ఘనంగా నిర్వహించు కుంటున్నా మన్నారు. అనంతరం సభికులు అందరికీ స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో రైల్వే చీఫ్ బుకింగ్ సూపర్వైజర్ వి వి మురళీధర్, స్టేషన్ సూపరింటెండెంట్ పి.సతీష్ కుమార్, ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్ మోహన్ రావు, బి.ఎస్.ఆర్.ఎన్. వెంకట్రావు, హౌస్ కీపింగ్ సూపర్వైజర్ జి.ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సమర యోధుల త్యాగఫలమే భారత స్వాతంత్ర్యం

## కాకినాడ జిల్లా భాజపా పూర్వ అధ్యక్షుడు చిలుకూరి రాంకుమార్



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** బ్రిటిష్ పాలకులపై సంగ్రామం జరిపి అమరులైన భారత స్వాతంత్ర్య సమర యోధుల త్యాగ ఫలమే నేటి మన స్వాతంత్ర్యం, గణతంత్ర దినోత్సవమని కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్వ అధ్యక్షుడు చిలుకూరి రాంకుమార్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలం సఫలం కావడానికి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతీ పౌరుడిపై ఉందని ఆయన వివరించారు. కాకినాడ జిల్లా కాకినాడ గ్రామీణ నియోజకవర్గం కాకినాడ గ్రామీణ మండలం పండూరు పంచాయతీలో సచివాలయం, జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన చిలుకూరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనం చేసి సభికులను ఉద్దేశించి ప్రసంగించారు. దేశ స్వాతంత్ర్యానికి పూర్వం మన దేశాన్ని ముస్లింలు 600 ఏళ్ళు, బ్రిటిషర్లు 250 సంవత్సరాల పాటు పాలించారు. మన నాటి భారతీయుల్లో ఐక్యతా భావం, సంఘీభావం, సుస్థిర పాలన వ్యవస్థ లేకపోవడం, ప్రజల్లోని వివిధ వర్గాలు, ప్రాంతీయ విభేధాల, అనైక్యత కారణంగా మన పాలన ఇతరుల చేతిలోకి వెళ్ళిపోయి వారి అండతో నాడు బ్రతకాల్సి వచ్చిందని చరిత్రను రేఖామాత్రంగా తడిమారు. బ్రిటిష్ పాలన నుండి మన దేశానికి 1947 ఆగష్టు 15 న స్వాతంత్ర్యం వచ్చింది. మన దేశానికి ఒక రాజ్యాంగం అవసరమని నాటి జాతి పెద్దలు నిర్ణయించారు. చివరిగా పంచాయతీ పారిశుధ్య కార్మికులను ప్రభుత్వం తరఫున దుస్తులను పంపిణీ చేసి సభికులు అందరికీ తినుబండారాలను పంచారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లోని విజేత విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఎంపీపీ, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, నీటి సంఘం చైర్మన్, మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నందూరి సత్తిబాబు పాల్గొని కార్యక్రమానికి మరింత గౌరవాన్ని చేకూర్చారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

# 28, 29, 30న పిఠాపురం జనసేన కమిటీల ఎన్నికలు

**పిఠాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ ఎమ్మెల్యేగా ప్రజా ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం టౌన్, గొల్లప్రోలు టౌన్లలో టౌన్, వార్డు, బూత్ స్థాయి కమిటీలను ఈ నెల 28, 29, 30 తేదీల్లో ఏర్పాటు చేయాలని పార్టీ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో టౌన్, వార్డు, బూత్ ఇంచార్జులుగా పోటీ చేసే ఆసక్తిఉన్న జన సైనికులు, వీర మహిళలు తమ పేర్లను 27 తేదీన చేబ్రోలులోని జనసేన పార్టీ కార్యాలయంలో నామినేషన్ రూపంలో నమోదు చేసుకోవాలని పార్టీ సోమవారం ఒక ప్రకటనలో కోరింది. 28, 29, 30 తేదీల్లో జరగనున్న పిఠాపురం గొల్లప్రోలు టౌన్, బూత్, వార్డు కమిటీల ఓటింగ్ ప్రక్రియలో టౌన్, వార్డు, బూత్ ఇంచార్జుల ఎన్నిక సంబంధిత వార్డులో క్రియాశీల సభ్యత్వ కార్డు కలిగిన ప్రతి సభ్యుడినీ కూడా ఓటు ప్రక్రియ ద్వారా మాత్రమే ఎన్నుకుంటారని పార్టీ ప్రకటించింది. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు తమ వెంట పార్టీ మెంబర్షిప్ కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ కార్డు, అభ్యర్థి పాసుపోర్టు సైజు 2 ఫోటోలను తప్పని సరిగా తీసుకుని రావాలని, పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి ఆధ్వర్యంలో ఈ కమిటీల ఎన్నికలు జరుగుతాయని మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది.

# భాష్యం బడిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడి భాష్యం పాఠశాలలో భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఉదయం అత్యంత ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం దేశభక్తి నినాదాలు, జాతీయ గీతాలతో మార్మోగింది. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను పాఠశాల ప్రిన్సిపాల్ ఈగల జయధన అర్జున వివరించారు. భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో, దేశభక్తి భావంతో ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో జాతీయ సమైక్యత, దేశభక్తి భావాలను మరింత బలపరిచిందని పాఠశాల ప్రైమరీ హెచ్ఎం. కాత్యాయిని పేర్కొన్నారు. దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలతో కార్యక్రమానికి విద్యార్థులు ప్రత్యేక శోభను చేకూర్చారు. చిన్నారుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల విద్యార్థులకు, తల్లి, దండ్రులకు, సిబ్బందికి భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, జోనల్ ఇంచార్జి గోవింద రాజు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు, సిబ్బంది కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. చివరిగా స్వీట్ల పంపిణీతో వేడుకలు ఘనంగా ముగిశాయి.

# కాకినాడలో భారీ 'పొగ' పట్టివేత!

## ఒడిశా నుంచి అక్రమ రవాణా.. రూ.2 కోట్ల విలువైన నిషేధిత సిగరెట్లు సీజ్



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లాలో అక్రమ సిగరెట్ల దందా గుట్టురట్టయింది. కాకినాడ రూరల్ పరిధిలోని తూరంగి గ్రామంలో భారీ ఎత్తున నిల్వ ఉంచిన నిషేధిత సిగరెట్లను విజిలెన్స్ అధికారులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. పక్కా సమాచారంతో దాడులు నిర్వహించిన అధికారులు, సుమారు రూ.2 కోట్ల విలువైన స్టాక్‌ను చూసి విస్తుపోయారు.

**ఒడిశా నుంచి అక్రమ మార్గంలో..**

విజిలెన్స్ సీఐ తాతారావు తెలిపిన వివరాల ప్రకారం.. అప్పారావు అనే వ్యక్తి ఒడిశా రాష్ట్రం నుంచి ఈ నిషేధిత సిగరెట్లను అక్రమంగా కాకినాడకు తరలించారు. తూరంగిలోని ఒక రహస్య గదిలో వీటిని నిల్వ ఉంచి, ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు సరఫరా చేసేందుకు ప్లాన్ చేశారు.

**నిర్ఘాంతపోయే నిజాలు:**

మొత్తం విలువ: సుమారు రూ.2 కోట్లు, నిల్వలు: 311 భారీ బాక్సులు, పరిమాణం: సుమారు 3 లక్షల సిగరెట్ ప్యాకెట్లు, నిందితుడు అప్పారావుపై కేసు నమోదు చేశాం. ఈ స్మగ్లింగ్ వెనుక ఇంకా ఎవరెవరి హస్తం ఉందనే కోణంలో విచారణ జరుపుతున్నాం. నిషేధిత ఉత్పత్తుల రవాణాపై ఉక్కుపాదం మోపుతాం. తాతారావు, విజిలెన్స్ సీఐ. ప్రస్తుతం ఈ ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. భారీ మొత్తంలో పట్టుబడిన ఈ సిగరెట్లు ఏ బ్రాండ్‌కు చెందినవి? వీటి వెనుక ఉన్న నెట్‌వర్క్ ఎంత పెద్దది? అనే అంశాలపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# 'అమరావతి'పై ఏం జరగనుంది?

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఒకటే చర్చ



ఒకవైపు వైసీపీ రాజధాని అమరావతి విషయంలో చేస్తున్న విమర్శలు నేపథ్యంలో సీఎం ఘాటుగా స్పందిస్తున్నారని అనుకున్నా, ఆయనతో కేంద్ర మంత్రులు వరుసగా భేటీ అవుతుండటం ఉత్కంఠకు కారణమవుతోంది.

రాజధాని అమరావతి విషయంలో కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు పడుతున్నాయా? అమరావతి శాశ్వతం అంటూ సీఎం చంద్రబాబు ప్రకటన దేనికి సంకేతం.. ఒకపక్క బడ్జెట్ సమావేశాల్లో కేంద్రం అమరావతి బిల్లు ప్రవేశపెడుతుందన్న ప్రచారం ఉండగానే ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి విషయంలో చేస్తున్న ప్రకటనలు హీట్ పుట్టిస్తున్నాయి. ఒకవైపు వైసీపీ రాజధాని అమరావతి విషయంలో చేస్తున్న విమర్శలు నేపథ్యంలో సీఎం ఘాటుగా స్పందిస్తున్నారని అనుకున్నా, ఆయనతో కేంద్ర మంత్రులు వరుసగా భేటీ అవుతుండటం ఉత్కంఠకు కారణమవుతోంది. ఇప్పటివరకు ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత లేదు. రాష్ట్ర ప్రభుత్వం అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ 2015లో ప్రకటన చేసింది. అయితే అప్పట్లో రాష్ట్ర విభజన చట్టం ప్రకారం హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండటం వల్ల అమరావతిని కేంద్రం గుర్తించలేకపోయిందని అంటు న్నారు. రాష్ట్ర విభజన సమయంలో చేసిన చట్టంలో హైదరాబాద్ పదేళ్ల పాటు ఉమ్మడి రాజధానిగా ఉంటుంది. ఈ గడువు గత ఏడాది జూన్ 2వ తేదీ వరకు ఉంది. ఈ కారణంగానే గత ప్రభుత్వం అమరావతి స్థానంలో మూడు రాజధానుల ప్రతిపాదన చేసిందని అంటున్నారు. అయితే ఈ ప్రతిపాదనను గత ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించారు. అమరావతిని ఏకైక రాజధానిగా ఆమోదించారని ప్రభుత్వ వర్గాలు ప్రచారం చేస్తున్నాయి.

ఇంతవరకు ఎవరి అభిప్రాయాలు ఎలా ఉన్నా, కూటమి ప్రభుత్వం కొలువుదీరి ఏడాది అవుతున్నా అమరావతికి చట్టబద్దత కల్పిస్తూ కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లు ప్రవేశపెడతారని అనుకున్నా, అనివార్య కారణాల వల్ల వాయిదా వేశారు. అయితే ఇప్పుడు ఈ పరిస్థితి మారిందని, ఈ నెల 28 నుంచి ప్రారంభమవుతున్న బడ్జెట్ సమావేశాల్లో అమరావతి బిల్లు ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఒత్తిడి చేస్తున్నట్లు చెబుతున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం అమరావతి బిల్లు తుది దశకు వచ్చేసిందని కేంద్రం సంకేతాలిస్తోందని అంటున్నారు.

అయితే ఇదే సమయంలో కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. గన్నవరం విమానాశ్రయంలో వీఐపీ లాంజ్ లో సీఎం చంద్రబాబును కలిసిన కేంద్రమంత్రి కీలక చర్చలు జరిపారని అంటున్నారు. ఈ ఇద్దరి మధ్య రాజధాని అంశంపై చర్చ జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. ఏమైందో కానీ, కేంద్ర మంత్రితో మాట్లాడిన తర్వాత సీఎం చంద్రబాబు రాజధాని అమరావతిపై తన గళం గట్టిగా వినిపించారని అంటున్నారు. రాజధానిని కదపడం ఎవరి వల్లా కాదని స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు రైతుల త్యాగాలతో ఏర్పడిన రాజధానిని పటిష్ఠం చేస్తామని ప్రకటించారు. ఎన్ని కుయుక్తులు పన్నినా రాజధాని పనులు శరవేగంగా పూర్తిచేస్తామని, అమరావతే ఏపీ శాశ్వత రాజధానిగా చంద్రబాబు మరోసారి స్పష్టం చేశారు. అయితే చంద్రబాబు ఆధ్వర్యంలో అమరావతి పనులు చకచకా జరుగుతున్నాయి. ప్రధాని మోదీ గత ఏడాది మేలో రాజధానిలో పర్యటించి అమరావతి నిర్మాణ పనులను ప్రారంభించారు. అంతేకాకుండా రాజధాని నిర్మాణం కోసం కేంద్రం ఇతోధికంగా నిధులు ఇస్తోందని ప్రభుత్వం చెబుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో రాజధాని విషయంలో సీఎం గట్టిగా మాట్లాడటంపై తీవ్ర చర్చ జరుగుతోంది. గత పార్లమెంటు సమావేశాలు సందర్భంగా అమరావతి బిల్లు ప్రవేశపెట్టాల్సివుండగా, న్యాయశాఖ పరిశీలనలో ఆలస్యం కావడం వల్ల పార్లమెంటులో చర్చకు రాలేదని అంటున్నారు. ఇప్పుడు న్యాయశాఖ నుంచి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖకు బిల్లు వెళ్లిందని అంటున్నారు. అక్కడ ఎటువంటి జాప్యం లేకుండా బిల్లును త్వరగా క్లియర్ చేసి కేంద్ర కేబినెట్ లో ఉంచాలని ఒత్తిడి చేసేందుకే సీఎం చంద్రబాబు అలా మాట్లాడి ఉంటారని అంటున్నారు.

## విలియమ్స్ విద్యాసంస్థలలో

# మిన్నంటిన గణతంత్ర వేడుకలు



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక రాయుడుపాలెంలోని విలియమ్స్ విద్యాసంస్థల ప్రధాన ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. విద్యాసంస్థల డైరెక్టర్ డా. స్టీఫెన్ ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దేశభక్తి చాటుతూ విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ పతాకావిష్కరణ - మహనీయుల స్మరణకార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన విలియమ్స్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డా.యం.యస్. విలియమ్స్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.బి.ఆర్. అంబేద్కర్, బాబూ రాజేంద్రప్రసాద్, మహాత్మా గాంధీ వంటి మహనీయుల త్యాగాల వల్లే నేడు మనం సర్వసత్తాక భారతావనిలో స్వేచ్ఛగా ఉన్నామని కొనియాడారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని, భవిష్యత్తులో దేశాన్ని నడిపించే నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన, మేధా స్కూల్ డైరెక్టర్ సుధాకర్ గణతంత్ర దినోత్సవ విశిష్టతను వివరించారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ ప్రశాంతి స్టీఫెన్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవానికి, గణతంత్ర దినోత్సవానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని విద్యార్థులకు అర్థమయ్యేలా 'పంచ సూత్ర ప్రణాళిక' ద్వారా వివరించారు. డైరెక్టర్ డా.స్టీఫెన్ ఆనంద్ ప్రసంగిస్తూ, మాతృభూమిని గౌరవించడం ప్రతి విద్యార్థి ప్రాథమిక బాధ్యతని గుర్తుచేశారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ముఖ్యంగా మాస్టర్ షాన్ విలియమ్స్ వేసిన డా. బి.ఆర్. అంబేద్కర్ వేషధారణ అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు జి. శ్రీనివాస్, పి. తాతాజీ, పి. విజయ్ కుమార్, చిన్నారి అన్నా లెస్లీ విలియమ్ పాల్గొన్నారు. అలాగే విలియమ్స్ గ్రూప్ పరిధిలోని ఐ.టి.ఐ, జూనియర్ కళాశాల, బి.ఇడి & డి.యిడి,శారా నర్సింగ్ కళాశాలల ప్రిన్సిపాల్స్, బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. చివరగా డా. స్టీఫెన్ ఆనంద్ వందన సమర్పణ చేయగా, విద్యార్థులకు మిఠాయిల పంపిణీ చేశారు.

# పవన్ ను కలిసే వరకు స్కూల్‌కు వెళ్లనంటున్న తొమ్మిదేళ్ల అంధ బాలిక

వీరికి కాస్త భిన్నంగా తొమ్మిదేళ్ల అంధ బాలిక స్వాతి అన్నపూర్ణ తీరు ఉందని చెప్పాలి. ఆమె తండ్రి ఏసుబాబుకు మాదిరే.. స్వాతికి కూడా పవన్ కల్యాణ్ అంటే అమితమైన అభిమానం. పవర్ స్టార్.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను అభిమానించి.. ఆరాధించేటోళ్లు ఎంతలా ఉంటారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇందుకు చిన్నా.. పెద్దా అన్న తేడా ఉండదు. టాలీవుడ్ లోనే కాదు.. బాలీవుడ్ తో పాటు పలు ఇతర వుడ్ లలో మరెక్కడా ఏ నటుడికి.. అతడి పేరు పక్కనే 'ఇజం' తగిలించి.. ఒక కొత్త తత్త్వాన్ని క్రియేట్ చేసిన ఘనత పీకే ఫ్యాన్సే దే. పవనిజం అంటూ పవన్ ను ఫాలో అయ్యేటోళ్ల గురించి ప్రత్యకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అంతలా తాము అభిమానించే పవన్ ను కలిస్తే చాలు.. తమ జీవితం ధన్యమవుతుందని భావించేటోళ్లు లక్షల్లో ఉంటారు.

వీరికి కాస్త భిన్నంగా తొమ్మిదేళ్ల అంధ బాలిక స్వాతి అన్నపూర్ణ తీరు ఉందని చెప్పాలి. ఆమె తండ్రి ఏసుబాబుకు మాదిరే.. స్వాతికి కూడా పవన్ కల్యాణ్ అంటే అమితమైన అభిమానం. అంతకు మించిన ఆరాధన. యు.కొత్తపల్లి మండలానికి చెందిన స్వాతి అన్నపూర్త ప్రస్తుతం విశాఖపట్నం భీమిలి నేత్రా విద్యాలయంలో నాలుగో తరగతి చదువుతోంది. పవన్ అంటే తన తండ్రికి ఎంత ఇష్టమో ఆమెకు తెలుసు. గత ఎన్నికల్లో పిఠాపురం అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన పవన్ కోసం ఆయన ఎవరితోనూ సంబంధం లేకుండా పిఠాపురం వెళ్లి మరీ పని చేశాడు. అంతేకాదు.. పవన్ కల్యాణ్ కు ఇష్టమైనవన్నీ ఈ బాలికకు ఇష్టం. హనుమాన్ అంటే పవన్ కల్యాణ్ కు ఇష్టమని తెలిసిన స్వాతి.. హనుమాన్ చాలీసా సాధన చేసింది.

తాను అంతలా ఆరాధించే పవన్ కల్యాణ్ ను తాను కలవాలన్న కోరికను తండ్రికి చెప్పింది. అదేమంత తేలికైన విషయం కాదు కదా. తన అశక్తతను వ్యక్తం చేస్తే.. తాను పవన్ ను కలిసే వరకు స్కూల్ కు వెళ్లనని మంకుపట్టు పట్టింది. సంక్రాంతి సెలవులకు ఇంటికి వచ్చిన స్వాతి.. ఆ తర్వాత స్కూల్ ఓపెన్ అయినప్పటికి వెళ్లకుండా పట్టుదలతో ఉండిపోయింది. దీంతో.. తన కూతురు కోరికను తీర్చేందుకు ఏసుబాబు తీవ్రంగా ప్రయత్నిస్తున్నా.. ఫలితం లేని పరిస్థితి. దీంతో.. పవన్ ను కలవటం ఎలా అన్నదిప్పుడు టాస్కుగా మారింది. మరి.. ఈ విషయం పవన్ కు ఎప్పుడు తెలుస్తుంది? ఆ చిన్నారి కోరిక ఎలా తీరుతుందో చూడాలి.





# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ వై.మేఘా స్వరూప్ గౌరవ వందనం స్వీకరణ.. - ఆర్ట్స్ కళాశాలలో జాతీయ జెండా ఆవిష్కరణ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించిన రిపబ్లిక్ డే పరేడ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తొలుత సభా వేదికకు చేరుకున్న ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ వై. మేఘా స్వరూప్ ముఖ్య అతిథిగా హాజరై పోలీసు దళాల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అంతకు ముందు ఆర్ట్స్ కళాశాల ప్రాంగణానికి చేరుకున్న జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డి. నరసింహ కిషోర్‌కి పోలీసు బృందం గౌరవ వందనం సమర్పించారు. అనంతరం సభా ప్రాంగణానికి చేరుకున్న ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ వై.మేఘా స్వరూప్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తదనంతరం పరేడ్ కమాండర్ జిల్లా ఆర్మ్ రిజర్వ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరేడ్‌ను పరిశీలించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్ జిల్లా ప్రగతి పై సందేశం ఇవ్వడం జరిగింది.

### పరేడ్ కమాండర్ వివరాలు

పరేడ్ కమాండర్‌గా పి. సంజీవ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (డి ఎ ఆర్--జిల్లా ఆర్మ్ రిజర్వ్) వ్యవహరించగా, అసిస్టెంట్ పరేడ్ కమాండర్‌గా సీహెచ్. కోటేశ్వర కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్, డి ఎస్ డబ్ల్యు తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం బాధ్యతలు నిర్వహించారు.



1వ కంటింజెంట్ కమాండర్‌గా జిల్లా ఆర్మ్ రిజర్వ్‌కు చెందిన కె.ప్రతాప్,ఆర్ఐ.,2వ కంటింజెంట్ కమాండర్‌గా జిల్లా ఆర్మ్ రిజర్వ్ విమెన్ ఆర్ఐ. ఆర్.ఐ. బ్యూలా హేమంత్, 3వ కంటింజెంట్ కమాండర్‌గా సివిల్ పోలీస్--జిల్లా ఆర్మ్ రిజర్వ్‌కు చెందిన కె. సురేష్, ఆర్ఎస్ఐ, 4వ కంటింజెంట్ కమాండర్‌గా ట్రాఫిక్ పోలీస్--జిల్లా ఆర్మ్ రిజర్వ్‌కు చెందిన పి.శ్రీనివాసరావు, ఎస్ఐ, 5వ కంటింజెంట్ కమాండర్‌గా ఉమెన్ పోలీస్ డబ్ల్యు పిసి జిల్లా ఆర్మ్ రిజర్వ్‌కు చెందిన కె. నీలిమా యాదవ్, 6వ కంటింజెంట్ కమాండర్‌గా హోంగార్డ్స్ హెచ్‌జీ యూనిట్‌కు చెందిన కె. శివ రామ కృష్ణ, హోంగార్డ్ (పి ఎల్ సి), 7వ కంటింజెంట్ కమాండర్‌గా ఎన్సీసీకి చెందిన వై. భవనీ ప్రసాద్ (హెచ్‌జీ), 8వ కంటింజెంట్ కమాండర్‌గా రెడ్ క్రాస్‌కు చెందిన జె.తేజస్వి, 9వ కంటింజెంట్ సహాయక కమాండర్‌గా ఎన్సీసీ గర్ల్స్‌కు చెందిన సీహెచ్. సూర్య వీర దేవి, 10వ కంటింజెంట్ కమాండర్‌గా ఎన్సీసీ బాయ్స్‌కు చెందిన ఎం.ప్రవీణ్ కుమార్ దోరా, సీనియర్ అండర్ ఆఫీసర్ వ్యవహరించగా, బ్యాండ్ మాస్టర్‌గా బ్యాండ్ విభాగానికి చెందిన కె.చిట్టి బాబు, ఏ ఆర్ ఎస్ ఐ, తనిఖీ డ్రైవర్‌గా పి.ఎస్. శేఖర్, పీసీ విధులు నిర్వహించారు. పరేడ్ నిర్వహణ బాధ్యతలు నేపథ్యంలో పరేడ్ నిర్వహణకు మొత్తం ఇన్‌చార్జిగా అడిషనల్ ఏ ఆర్ ఎల్. చెంచిరెడ్డి, తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం వ్యవహరించగా, పరేడ్ ఇన్‌ఛార్జిగా టి.వి.ఆర్.కె. కుమార్, డిఎస్పీ, ఏఆర్, తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం (0205550) బాధ్యతలు నిర్వర్తించారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసు, హోమ్ గార్డ్స్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, రెడ్ క్రాస్ బృందాల క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తి స్పష్టంగా ప్రతిబింబించిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రుడా చైర్ పర్సన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, ఆర్ ఎమ్ సి ఎస్డిసి కే సతీష్, కె ఆర్ ఆర్ సి ఎస్డిసి కె భాస్కర్ రెడ్డి, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్,రాణి సుస్మిత, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ కె రామచంద్ర, న్యాయ మూర్తులు, పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భాష్యం రజతోత్సవ వేడుకలు

## తల్లిదండ్రుల విశ్వాసమే భాష్యం ఎదుగుదలకు దోహదం చేసింది - భాష్యం చైర్మన్ భాష్యం రామకృష్ణ - విద్యార్థుల తల్లిదండ్రులకు సత్కారం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భాష్యం అనే విత్తనాన్ని నాటి అది శాఖోప శాఖలుగా విస్తరించి మహా వృక్షంలా ఎదగడానికి కారకులైన తల్లిదండ్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. సోమవారం స్థానిక జె.కె.గార్డెన్స్‌లో భాష్యం 25వ విద్యా వసంతాలు రజతోత్సవ వేడుకల్లో భాగంగా రాజమహేంద్రవరం దానవాయిపేటలో భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్ ని స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 2001-02 విద్యా సంవత్సరం మొదటి బ్యాచ్ విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో భాష్యం విద్యాసంస్థలను స్థాపించి 25 వసంతాలను పూర్తి చేసుకుని ఇంతమంది ఆత్మీయుల సమక్షంలో రజతోత్సవ వేడుకలను జరుపుకోవడం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. మాపై నమ్మకం ఉంచి తమ పిల్లలను భాష్యంలో చేర్పించిన తల్లిదండ్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. రాజమహేంద్రవరం దానవాయిపేటలో మొదటి బ్రాంచ్ ను ప్రారంభిస్తున్నామని పత్రికా ముఖంగా తెలియజేయడం జరిగిందన్నారు. ఇదే సమయానికి నా కుమారుడు భాష్యం సాకేత్ రామ్ గుంటూరులో జన్మించడం జరిగిందన్నారు. అందుకే రాజమహేంద్రవరం బ్రాంచ్ అంటే తనకు ప్రత్యేకమైన అభిమానమన్నారు. తల్లిదండ్రుల ఆధారాభిమానాలతో భాష్యం విద్యాసంస్థలు ఉభయ గోదావరి జిల్లాల్లో వేగంగా విస్తరించాయన్నారు. ఎంత ఎదిగినా మూలాలను మర్చిపోకూడదన్న విలువలను అనుసరించి ఈ విజయానికి కారకులైన తల్లిదండ్రులను సన్మానించుకోవడం నా గురుతర బాధ్యతగా భావిస్తున్నానన్నారు. భాష్యం విద్యాసంస్థల వైస్ చైర్మన్ భాష్యం హనుమంతరావు మాట్లాడుతూ తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు ఎంతో శ్రమకోర్చి రాజమహేంద్రవరం దానవాయిపేటలో మొదటి





బ్రాంచ్‌ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సమయంలో మాకు వెన్నుదన్నుగా నిలిచిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు, మా అకడమిక్ కోర్ టీం కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాన్నారు. ఈ సందర్భంగా మొదటి బ్యాచ్ విద్యార్థుల తల్లిదండ్రులైన 126 మందిని భాష్యం రామకృష్ణ, భాష్యం హనుమంతరావులు దుశాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ భాష్యం హనుమంతరావులను ఈస్ట్ 1, 2, 3, వెస్ట్ జోన్ల జెడ్ ఈ వో లు, ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. సభకు భాష్యం విద్యాసంస్థల ముఖ్య సలహాదారు మైఖేల్ రాజ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల జెడ్ ఈ ఓ లు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

### సమాచార పౌర సంబంధాల అధికారులకు

# గణతంత్ర దినోత్సవ ప్రశంసలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వారి కార్యాలయానికి చెందిన అధికారులు, సిబ్బంది ఉత్తమ సేవలకుగాను ప్రశంసించి ధ్రువపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.లక్ష్మీ నారాయణ, డివిజనల్ పౌర సంబంధాల అధికారి ఎం.లక్ష్మణా చార్యులు, సీనియర్ అసిస్టెంట్ ఎం.కృష్ణ వేణి, డ్రైవర్ బి.వెంకట రమణలు జిల్లా కలెక్టర్ మేఘా స్వరూప్ చేతుల మీదుగా ఉత్తమ అధికారి, ఉద్యోగి ప్రశంస పత్రాలను స్వీకరించారు. ప్రభుత్వ కార్యక్రమాల సమాచారాన్ని సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కీలక పాత్ర పోషిస్తున్నదని జిల్లా కలెక్టర్, ఎస్పీలు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే విధమైన నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.

# రాజ్యాంగ హక్కులతో దేశ ప్రజలు ప్రశాంత జీవనం

## ప్రాథమిక హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలి

## కోర్టు ఆవరణలో జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల వల్లనే నేడు దేశంలో ప్రజలు ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గంధం సునీత పేర్కొన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ జెండాను జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవం వంటి జాతీయ పండుగలను జాతీయ స్ఫూర్తితో ఐక్యతగా జరుపుకోవడం జరుగుతోందన్నారు. మనం కుటుంబ పండుగలను ఎలా ఆనందంగా జరుపుకుంటామో, అదే విధంగా జాతీయ పండుగలను కూడా ప్రతి భారతీయుడు జరుపుకోవాలన్నారు. భారతీయులుగా పుట్టడం మన అదృష్టమని పేర్కొన్నారు.ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా భారత రాజ్యాంగం ప్రజలకు స్వేచ్ఛా స్వతంత్రాలు కల్పించిందని తెలిపారు. అనంతరం గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు,కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్ర కాలనీలో 77వ గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న పుక్కాల శ్రీనివాస్



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో రవీంద్ర కాలనీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తెదేపా పార్టీ సీతానగరం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ పుక్కాల శ్రీనివాస్ పాల్గొన్నారు. విద్యార్థులు జాతీయ సమైక్యతను సమగ్రతను కాపాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ విజయలక్ష్మి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పనపాడులో సి.సి రోడ్లు, డ్రైన్లు నిర్మాణ శంఖుస్థాపన

## టెంకాయ కొట్టిన ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, లీలాకృష్ణలు



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట మండలం ఇప్పనపాడు గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజియస్ నిధులు రూ.10.00 లక్షలతో సి.సి రోడ్లు, డ్రైన్లు నిర్మాణనికి రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు,రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ తో కలసి సోమవారం శంఖుస్థాపన చేశారు. అనంతరం ఇప్పనపాడు మెయిన్ స్కూల్ లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చోడె పెదకాపు, రిమ్మలపూడి యామిని శ్రీనివాస్, కుంచె ప్రసాద్, ఓలిపల్లి చిన్న, ఇళ్ళ గంగరాజు, ఆనంద్, సాంబత్తుల శ్రీను, పి.రాజు, టి.రాజు, పి.రమణ, పి.రక్తయ్య, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### అర్బన్ హెల్త్ సెంటర్ ఉద్యోగి

# రాజ్ కుమార్ ఆకస్మిక మృతి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అర్బన్ హెల్త్ సెంటర్ ఉద్యోగి రాజ్ కుమార్ ఆకస్మిక మృతికి యూనియన్ నాయకులు పలువురు సంతాపం వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం సారంగధర మెట్ట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ఉద్యోగం చేస్తున్న రాజకుమార్ చాలీచాలని జీతం తో కుటుంబం పోషణ భారంగా మారి ఆ బాధతో రోజురోజు కృంగిపోయి సోమవారం తెల్లవారుజామున గుండుపోటుతో మృతి చెందారు. ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో సారంగ ధర మెట్ట అర్బన్ సెంటర్ లో డేటా ఎంట్రీ ఆపరేటర్ గా రాజకుమార్ పనిచేస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో డి అండ్ ఎంహెచ్ ఓ కార్యాలయంలో తన సేవలు అందించారు. ఈయన సర్వీసు 15 సంవత్సరాల కావొచ్చింది 15 సంవత్సరాలో కూడా అరకొర జీతంతోటే కుటుంబం నెట్టుకోస్తూ రోజురోజుకు ఆ బాధతో కూచించుకుని గుండెపోటుతో ఈరోజు తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. బాబు బీటెక్ మూడో సంవత్సరం చదువుతుండగా , పాప ఇంటర్మీడియట్ చదువుతోంది . ఈయన అకాల మృతి వల్ల ఆ కుటుంబం రోడ్డును పడే పరిస్థితి ఏర్పడిందని యూనియన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, అధికారులు ఈ కుటుంబానికి ఆర్థికంగా ఆదుకొని న్యాయం చెయ్యాలని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు.

### ఇంచార్జ్ కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా

# అవార్డు అందుకున్న బత్తిన

## ఎంపీడీవో బత్తినకు అభినందనలు







**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బత్తిన అశోక్ కుమార్ తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ వై మేఘ స్వరూప్ చేతుల మీదుగా ఉత్తమ సేవ పుష్కరాన్ని అందుకున్నారు. సోమవారం రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో వైభవంగా నిర్వహించిన 77వ గణతంత్ర వేడుకలలో భాగంగా ప్రజలకు ఉత్తమ సేవలందించిన మండల అభివృద్ధి అధికారి బత్తిన అశోక్ కుమార్ ను ఉత్తమ సేవా పురస్కారం వరించింది. ఈ సందర్భంగా ఉత్తమ సేవా అవార్డు గ్రహీత అశోక్ కుమార్ కి ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, సచివాలయ సెక్రటరీలు, పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ఫణి రామకుమార్, ఇంచార్జ్ కలెక్టర్ చేతుల మీదగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్, రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఈ గ్రామాలకు విద్యుత్ సరఫరాలకు అంతరాయం : నటరాజన్



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ మండలంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ లో గల 11 కేవీ ఎంహెచ్‌క్యూ ఫీడర్,11కెవి నరసింహస్వామి ఫీడర్, 33కెవి కొత్తలైన్ నిమిత్తం సరఫరాను మంగళవారం నిలుపుదల చేయనున్నట్లు రాజమహేంద్రవరం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జెపిబి నటరాజన్ ఒక ప్రకటన విడుదల చేశారు. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కోరుకొండలోని ఫిలింనగర్, పశ్చిమ గోనగూడెం,జంబుపట్నం, కాపవరం, ప్రాంతాలకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు అందరూ ఈ అసౌకర్యాన్ని, గమనించి డిపార్ట్ మెంట్ వారికి సహకరించాలన్నారు.

# ప్రతి ఒక్కరూ రాజ్యాంగబద్ధుడే మెలగాలి



## ఇంచార్జ్ ఎంపీడీవో ప్రతాప్

**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ ఎదుటివారికి రాజ్యాంగం కల్పించిన హక్కులకు భంగం కలగకుండా నడుచుకోవాలని కోరుకొండ ఇన్చార్జ్ ఎంపీడీవో మండల పంచాయతీ విస్తరణ అధికారి మహేశ్వర ప్రతాప్ అన్నారు. సోమవారం కోరుకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 77వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని, ఇన్చార్జ్ ఎంపీడీవో మహేశ్వర ప్రతాప్ మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి రాజ్యాంగబద్ధంగా నడుచుకుంటూ, మంచి పౌరుడిగా మెలగాలన్నారు. విద్యార్థులకు గణతంత్ర వేడుకల ప్రాధాన్యతను వివరించారు. అనంతరం విద్యార్థులకు దేశభక్తి గీతాలు ఆలపించారు. విద్యార్థులకు ఎంపీపీ స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బత్తిన అశోక్ కుమార్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు వుల్లి సూర్యకుమారి బుజ్జిబాబు, ఎంఈఓ కుశలోవ దొర, సుజాత, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ బాలాజీ, మండల ప్రజా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీతానగరం తహసిల్దార్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల తహసిల్దార్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ అంకం శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించి రాజ్యాంగ స్ఫూర్తిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సునీత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నవీన్, సర్వేయర్ గౌతం వీ,ఆర్వోలు, వీఆర్ఏలు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సెక్రటరీ విటల్‌కు ఘన సన్మానం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ఇనుగంటి వారి పేట గ్రామంలో కార్యదర్శిగా పనిచేసే కోనసీమ జిల్లాకు బదిలీపై వెళుతున్న విటల్‌ను గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.గ్రామ సర్పంచ్ సత్యం రాంపండు,వైస్ ఎంపీపీ సత్యం మదన బాబు, గ్రామస్తులు ఆయన సేవలను కొనియాడుతూ దుస్సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది,పలువురు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

### జ్ఞాననిధి ఉన్నత పాఠశాలలో

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలంలో జ్ఞాననిధి ఉన్నత పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దాసరి మంగరాజు, కరస్పాండెంట్ ప్రసన్న లక్ష్మి విద్యార్థులను అభినందించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన వీరులను స్మరించుకొని, విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచించారు.అకాడమీక్ డైరెక్టర్ కె. వి. వి. ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు జాతీయ సమైక్యత, సమగ్రతను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం. ఫణి, డేవిడ్ రాజు, కల్చరల్ కోఆర్డినేటర్ విల్సన్, పి. వి. లక్ష్మి, స్పోర్ట్స్ కమిటీ మెంబెర్స్ కిషోర్, మహేష్, శ్రీను, యమున, రజని, రమ్య, లావణ్య పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు కూడా నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన అందరికీ పాఠశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలియజేసింది.

# రైల్వే కోర్టులో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

## జాతీయ జెండా ఆవిష్కరించిన మెజిస్ట్రేట్ ఎన్.లక్ష్మణతీర్థ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రిపబ్లిక్ డే సందర్భంగా రాజమహేంద్రవరం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ (రైల్వే) కోర్టులో ఘనంగా వేడుకలు నిర్వహించారు.హైకోర్టు ఉత్తర్వుల మేరకు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎన్. లక్ష్మణతీర్థ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, న్యాయ వ్యవస్థ సజావుగా పనిచేయాలంటే కేసుల పరిష్కార ప్రక్రియలో భాగస్వాములైన న్యాయవాదులు, అధికారులు, సిబ్బంది అందరూ సమన్వయంతో సహకరించాలని సూచించారు. ప్రజలకు న్యాయం వేగంగా అందించడమే కోర్టుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ రైల్వే పోలీసులు, కోర్టు సిబ్బంది, రైల్వే ఇన్స్టిట్యూట్ సిబ్బంది పాల్గొని రిపబ్లిక్ డే వేడుకలకు మరింత శోభను చేకూర్చారు. జాతీయ పతాకానికి వందన సమర్పణతో పాటు దేశభక్తి భావాలు ప్రతిబింబించేలా కార్యక్రమం సాగింది.

## గణతంత్ర వేడుకల్లో

# 21 గన్ సెల్యూట్ ఎందుకు చేస్తారు..?




గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించే కవాతు కేవలం కనువిందు కోసం మాత్రమే కాదు.. వినడానికి కూడా ఒక అద్భుతమైన అనుభవం. రాష్ట్రపతి జాతీయ జెండాను ఆవిష్కరించే ముందు పరేడ్‌లో చేసే 21 గన్ సెల్యూట్ తుపాకుల గర్జన ఒక అద్భుతమైన అనుభూతి. సరిగ్గా 'జనగణమన' జాతీయ గీతం మొదలైన మొదటి సెకనుకే మొదటి గన్ ఫైర్ అవుతుంది. జాతీయ గీతం ముగిసేసరికి సరిగ్గా 21వ రౌండ్ పూర్తవుతుంది. అసలు 21-గన్ సెల్యూట్ చరిత్ర ఏమిటో? ఇది ఎప్పటి నుంచి అనుసరిస్తున్నారో చాలా మందికి తెలియదు. ఆ విషయాలు ఇక్కడ తెలుసుకుందాం.. గణతంత్ర దినోత్సవ కవాతులో 21 గన్ సెల్యూట్ ఆచారం 17వ శతాబ్దంలోనే ప్రారంభమైంది. ఇది నాటి బ్రిటిష్ వలసరాజ్యాల నౌకాదళం కాలం నాటిది. యుద్ధ నౌకలు శాంతిని కోరుకుంటున్నామని చెప్పడానికి తమ వద్ద ఉన్న మందుగుండును సముద్రంలోకి పేల్చేవి. బ్రిటిష్ నావికాదళ నౌకలు శాంతియుత ఉద్దేశాన్ని ప్రదర్శించడానికి 7 కాల్పులు జరిపేవారు. జ్యోతిషశాస్త్రం, బైబిల్ సంప్రదాయాలలో కూడా ప్రస్తావన ఉంది. ప్రతిగా తీర ప్రాంతంలోని వారు యుద్ధనౌక ప్రయోగించిన ప్రతి షెల్‌కు 3 కాల్పులు జరిప్షరు. అలా 21 గన్? సెల్యూట్? ఒక వందన సంప్రదాయంగా ఉనికిలోకి వచ్చింది. 1818 నాటికి ఖూ నావికా నిబంధనలు 21-గన్ సెల్యూట్‌పై మొదటి రాతపూర్వక సూచనలువచ్చాయి. 1875 నాటికి యునైటెడ్ స్టేట్స్ అధికారికంగా 21-గన్ సెల్యూట్?ను స్వీకరించింది. అదే సంఖ్యను బ్రిటన్, ఫ్రాన్స్, ఇతర దేశాలు కూడా ఉపయోగించాయి.

**అప్పుడు 31.. ఇప్పుడు 21..**

ఇక స్వతంత్ర్య భారతంలో 1950 నుంచి గన్ సెల్యూట్ సంప్రదాయం కొనాసాగుతుంది. నాటి మొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ బాధ్యతలు స్వీకరించినప్పుడు 31 తుపాకులతో గౌరవ వందనం ఇచ్చారు. జనవరి 26న ఆయన తన బంగారు బగ్గీలో రాజ్‌పథ్ (కర్తవ్య పథ్ అని గతంలో పిలిచేవారు)కు కారులో వెళ్లే సమయంలో 31 గన్‌సెల్యూట్ చేశారు. కానీ ఇప్పుడు అది 21కి మారింది. ఇది దేశాధినేతకు ఇచ్చే అత్యున్నత గౌరవం. ఈ 21 రౌండ్లు పేల్చడానికి మొత్తం 7 ఫిరంగులను వాడతారు. ప్రతి 2.25 సెకన్లకు ఒక రౌండ్ చొప్పున 3 రౌండ్లు గన్? పేలుస్తారు. దీనికోసం ప్రత్యేకమైన క్లాకులను వాడుతారు. గతంలో బ్రిటిష్ కాలం నాటి '25-పౌండర్' గన్లను వాడేవారు. కానీ 2024 నుంచి మన దేశంలోనే తయారైన 105ఎఎ ఇండియన్ ఫీల్డ్ గన్లను మాత్రమే వాడుతున్నారు. అలాగే, స్వాతంత్ర్యం, గణతంత్ర దినోత్సవాల సందర్భంగా భారత జెండా, రాష్ట్రపతి ఇద్దరినీ 21 తుపాకీ వందనంతో సత్కరిస్తారు. ఈ గౌరవం దేశాన్ని సందర్శించే విదేశీ దేశాధినేతలకు కూడా ఇవ్వబడుతుంది. జనవరి 15న వచ్చే ఆర్మీ డే, జనవరి 30న అమరవీరుల దినోత్సవం సందర్భంగా కూడా 21 తుపాకీలతో కూడిన వందనం నిర్వహిస్తారు. ప్రతి జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవం నాడు 21 గన్ సెల్యూట్ ఖచ్చితంగా నిర్వహిస్తారు. గన్ సెల్యూట్ సమయం జాతీయ గీతం జన గణ మన పొడవుకు అనుగుణంగా ఉంటుంది. మొదటి కాల్పులు ప్రారంభంలో జరుగుతాయి. చివరి కాల్పులు జాతీయ గీతం ముగింపుతో సమానంగా ఉంటాయి.

**మేక్ ఇన్ ఇండియా ముద్ర**

జబల్‌పూర్ గన్ క్యారేజ్ ఫ్యాక్టరీలో తయారైన ఈ ఫిరంగులు మన స్వదేశీ సత్తాకు నిదర్శనం. వలస పాలన గుర్తులను పూర్తిగా చెరిపేసి, స్వదేశీ పరిజ్ఞానంతో ఈ వేడుకను నిర్వహిస్తున్నారు. పరేడ్‌లో చేసే గన్ సెల్యూట్ కేవలం శబ్దం కోసం చేసే 'బ్లాంక్ రౌండ్స్' మాత్రమే. వీటిలో ఎలాంటి బాంబులు లేదా షెల్స్ ఉండవు. కేవలం గాలిలో పొగ, భారీ శబ్దాన్ని మాత్రమే వినగలం.

**19-గన్, 17-గన్ సెల్యూట్ గురించి విన్నారా?**

మన దేశంలో 21 తుపాకీల వందనం అత్యున్నత గౌరవంగా పరిగణించబడుతుంది. దీనితో పాటు ఇతర గన్ సెల్యూట్‌లు కూడా ఉన్నాయి. తుపాకీ-నమస్కారాల సంఖ్య హోదా, ప్రాముఖ్యతను సూచిస్తుంది. ఉదాహరణకు స్వాతంత్ర్యానికి ముందు మన దేశంలో రాజులకు మాత్రమే ఇంపీరియల్ సెల్యూట్ అని పిలువబడే 101-గన్ సెల్యూట్ ఉండేది. రాజకుటుంబ సభ్యులు, భారత గవర్నర్ జనరల్?కు 31-గన్ సెల్యూట్ చేసేవారు. భారతీయ పాలకులకు బ్రిటిష్ పాలకులతో ఉన్న సంబంధాన్ని బట్టి 21 గన్ సెల్యూట్, 19-గన్ సెల్యూట్, 17-గన్ సెల్యూట్, 15-గన్ సెల్యూట్, 11- గన్ సెల్యూట్, 9-గన్ సెల్యూట్‌లు చేసేవారు.

# లీటర్ పెట్రోల్ కేవలం రూ.50

## అసలు మ్యాటర్ తెలిస్తే ఫిదా కావాల్సిందే!




తమిళనాడులోని తంజావూరు జిల్లా ఆడుతురైలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఓ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ యజమాని అద్భుతమైన ఆఫర్ ప్రకటించారు. హెల్మెట్ ధరించి వచ్చే ద్విచక్ర వాహనదారులకు గంటపాటు లీటర్ పెట్రోల్ కేవలం 50కే అందించారు. సాధారణంగా పెట్రోల్ ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో, ఈ ప్రత్యేక ఆఫర్ స్థానికులకు ఎంతో ఆనందాన్నిచ్చింది. 500 మందికి పైగా ఈ చౌక పెట్రోల్ కోసం క్యూ కట్టారు. దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్యుల నడ్డివిరుస్తున్నాయి. లీటర్ పెట్రోల్ ధర ఎప్పుడో సెంచర్ కొట్టేసింది. దీంతో ఇటీవల కాలంలో చాలా మంది ఎలక్ట్రిక్ వెహికిల్స్ వైపు మొగ్గు చూపుతున్నారు. పెట్రోల్ బైక్‌లు వాడుతున్న మాత్రం బంక్ వైపు వెళ్లాలంటేనే దడుసుకుంటున్నారు. అయితే, దేశంలోని ఒక రాష్ట్రంలో మాత్రం లీటర్ పెట్రోల్ కేవలం 50 రూపాయలకే లభిస్తుందనే విషయం తెలుసా...అవును మీరు విన్నది నిజమే.. దేశవ్యాప్తంగా భగ్గుమంటున్న పెట్రోల్ ధర అక్కడ మాత్రం కేవలం 50 రూపాయలకే లీటర్ చొప్పున ట్యాంక్ ఫుల్ చేసుకుంటున్నారు. గణతంత్ర దినోత్సవానికి ముందు తమిళనాడులో ఆఫర్ అందుబాటులోకి వచ్చింది. తంజావూరు జిల్లాలోని కుంభకోణం సమీపంలోని ఆడుతురైలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ యజమాని మోహనసుందరం ఈరోజు (జనవరి 26) ఉదయం 9.30 గంటల నుండి 10.30 గంటల మధ్య హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనం నడిపే ఎవరికైనా లీటరుకు రూ.50 చొప్పున పెట్రోల్ ఇస్తామని ప్రకటించారు. అదేవిధంగా, ఈ ఉదయం 9.30 గంటలకే 500 మందికి పైగా హెల్మెట్లు ధరించి పెట్రోల్ నింపుకోవడానికి టూవీలర్లు వేసుకుని క్యూ కట్టారు. బంక్‌ముందు పొడవైన క్యూలో వాహనదారులు నిలబడ్డారు. పెట్రోల్ పోయించుకున్న ప్రతి ఒక్కరికీ ఉచితంగా అందరికీ మొక్కలు పంపిణీ చేశారు. దీనితో ఆ ప్రాంతంలో సందడి నెలకొంది. తదనంతరం, పోలీసు శాఖ కూడా భద్రతా ఏర్పాట్లు చేసింది.

## ప్రధాని మోదీ మెచ్చిన

# మన నగరవనం..

### ఏపీలోని ఈ పట్టణం గురించి మీకు తెలుసా..



ప్రధాని మోదీ 'మన్ కీ బాత్'లో అనంతపురం జిల్లా రాయదుర్గం నగర వనాన్ని ప్రశంసించారు. ఎడారి వంటి ప్రాంతంలో నీటి ఎద్దడిని అధిగమించి, 175 ఎకరాల్లో ఈ వనాన్ని అభివృద్ధి చేశారు. జల సంరక్షణ పద్ధతులు, పచ్చదనం పెంపుతో ఇది ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతోంది. కేంద్ర నిధులతో పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనం పెంపునకు ఇది ఒక గొప్ప ఉదాహరణ. ప్రధాని నోటి వెంట అనంతపురం జిల్లాలోని మారుమూల రాయదుర్గంలో నగర వనం పేరు ప్రస్తావన రావడంతో ఇప్పుడు అందరి దృష్టి రాయదుర్గం నగర వనం ఏంటి? ఎలా ఉంటుంది అనే దానిపై పడింది. ప్రధాని మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో మాట్లాడుతూ రాజస్థాన్ లాంటి ఎడారి ప్రాంతాలు ఉండే అనంతపురం జిల్లా రాయదుర్గంలో చెట్లను సంరక్షిస్తూ... నీటి ఎద్దడిని కూడా అధిగమించి... వనం ఏర్పాటు చేసుకున్నారని మన్‌కీ బాత్ లో ప్రధాని మోడీ ప్రస్తావించారు... ఎడారి, కొండ ప్రాంతాల్లో పెరిగే మొక్కలను తీసుకొచ్చి రాయదుర్గం చుట్టుపక్కల ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేసేందుకు ఫారెస్ట్ అధికారులు నగర వనం ఏర్పాటు చేశారు... ప్రధాని మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో రాయదుర్గం నగర వనం ప్రస్తావన తీసుకురావడంతో... రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు నగర వనంను సందర్శించారు... అనంతపురం జిల్లా రాయదుర్గం లో కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేసిన నగరవనం ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు సిద్ధమైంది.. అదుపు 175 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రకృతి వనాన్ని అభివృద్ధి చేశారు... రాయదుర్గం నగరవనం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలు నిధులు కూడా ఇచ్చింది.. ఈ నిధులతో రాయదుర్గం పట్టణ వాసులకు పిల్లలకు ఉపయోగపడేలా నగర వనాన్ని తీర్చిదిద్దారు. చిన్నపిల్లలు ఆడుకునేందుకు ఆట వస్తువులు... యంత్రాలు ఏర్పాటు... అలాగే వనం అంతట పచ్చని మొక్కలను నాటారు. అతి తక్కువ వర్షపాతం నమోదయ్యే అనంతపురం లాంటి జిల్లాలో... నీటి ఎద్దడిని అధిగమించి... ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని... అలాగే కొండ ప్రాంతాల్లో వేగంగా పెరిగే మొక్కలను నాటి... మొక్కల సంరక్షణ కోసం ప్రత్యేకంగా నీటి వసతిని కల్పించారు అటవీశాఖ అధికారులు... రాజస్థాన్ ఎడారి తర్వాత... దక్షిణ భారతదేశంలో ఎడారిగా పిలవబడే రాయదుర్గం నగరవనంపై ప్రధాని మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రస్తావించడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు రాయదుర్గం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రామచంద్రుడు....

# జేఈఈ టాపర్స్‌కు కేవలం రూ.3 లక్షల ప్యాకేజీతో ఆఫర్స్..

## ఎన్ఐటి కాలికట్ స్కామ్ బట్టబయలు!




దేశ వ్యాప్తంగా ఉన్న ఎందరో యువత ప్రముఖ IIT, NITల్లో సీటు దక్కించుకోవడానికి ఎంతో కఠినమైన జేఈఈ పరీక్ష క్రాక్ చేసి.. పోటీలో ముందు వరుసలో నిలిచి ప్రవేశాలు పొందుతున్నారు. అయితే ఇక్కడ గ్రాడ్యుయేషన్ పూర్తయిన తర్వాత విద్మార్థులకు అత్యంత తక్కువ ప్యాకేజీతో క్యాంపస్ సెలక్షన్స్ కు ఎంపిక చేస్తున్నారు. తాజా ప్లేస్?మెంట్ డేటా ఈ విషయాన్ని వెల్లడించింది. కానీ ఆయా విద్యా సంస్థలు మాత్రం బడా ప్యాకేజీ అంటూ బయట ఊదరగొడుతున్నారని ఋతీవవతీం360 జజూ మహేశ్వర్ పెరి బహిరంగంగా వెల్లడించారు.. దేశంలో యేటా జరుగుతున్న ఇంజనీరింగ్ ప్లేస్‌మెంట్ ఫలితాలపై షాకింగ్ విషయాలను ఋతీవవతీం360 వ్యవస్థాపకుడు, CEO మహేశ్వర్ పెరి బహిరంగంగా వెల్లడించారు. ఎక్స్ ఖాతాలో ఆయన ఆదివారం (జనవరి 25) పోస్టు చేసిన వీడియోలో పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. దేశంలోని అగ్రశ్రేణి ఇంజనీరింగ్ సంస్థలలో ఒకటైన ఎన్ఐటి కాలికట్‌లో తక్కువ ఎంట్రీ-లెవల్ జీతాలు వస్తున్నట్లు ఈ వీడియోలో పెరి బహిరంగంగా వెల్లడించారు. దేశవ్యాప్తంగా జీజుజు అభ్యర్థులలో టాప్ 5 పర్సంటైల్‌లో ర్యాంక్ పొందిన అభ్యర్థులను ఈ ప్రోగ్రామ్‌లు చేర్చుకున్నప్పటికీ, NIT కాలికట్‌లో BTech (మెకానికల్) విద్యార్థులకు ఏడాదికి కేవలం రూ. 3 లక్షలు, దీూాతీఎష్ర గ్రాడ్యుయేట్లకు రూ. 2.75 లక్షల ఫ్లోర్ జీతాలు మాత్రమే ఆఫర్‌చేస్తున్నాయని పెరి వెల్లడించారు. తాను చూసిన డేటా తనను తీవ్రంగా కదిలించి వేసిందని వీడియోలో పెరి పేర్కొన్నారు. యేటా దేశంలోని దిగ్గజ కాలేజీలు ప్లేస్‌మెట్‌లలో తమ విద్యార్థులు అత్యధిక, మధ్యస్థ, సగటున టాప్ 10% శాలరీ ప్యాకేజీలతో బడా కంపెనీల్లో సెలెక్ట్ అవుతున్నట్లు హైలైట్ చేస్తున్నప్పటికీ.. అసలు రహస్యం మాత్రం వెలుగులోకి రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. క్యాంపస్ ప్లేస్‌మెట్లలో విద్యార్థులను అత్యల్ప జీతంతో ఉద్యోగాలకు ఎంపిక చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆరు దశాబ్దాల ప్రతిష్టాత్మక చరిత్ర కలిగిన NIT కాలికట్ ప్లేస్‌మెంట్ డేటా ఈ విషయం వెల్లడించిందని అన్నారు. విద్యార్థుల ప్రతిభకు,ఆర్థిక ప్రతిఫలానికి మధ్య దిగ్భ్రాంతికరమైన అసమానతలు ఉన్నట్లు ఈ డేటా వెల్లడించిందన్నారు.

**'మన అత్యుత్తమ విద్యార్థులు దీనికి అర్హులేనా?'**

NIT కాలికట్‌లో సీటు పొందాలంటే విద్యార్థులు దేశవ్యాప్తంగా జీజుజు అభ్యర్థులలో టాప్ 2 నుంచి 5 పర్సంటైల్‌లో ర్యాంక్ పొందాలి. అయితే ఈ అత్యున్నత ప్రతిభకు మార్కెట్ స్పందన అంతకంతకూ నిరాశపరిచేలా ఉంది. జేఈఈ మెయిన్‌లో టాప్ 5 పర్సంటైల్ పొందిన మన అత్యుత్తమ విద్యార్థులకు.. ఏడాదికి కేవలం రూ. 2.75 లక్షలు, రూ. 3 లక్షలు, రూ. 3.75 లక్షల ప్రారంభ జీతాలేనా? ఈ విషయంలో మనం ఏదైనా తప్పు చేస్తున్నామా? అని ఆయన వీడియోలో ప్రశ్నించారు. నిజానికి ఈ కాలేజీలో ప్రవేశం పొందేందుకు లక్షలాది మందిపై మెరుగైన ప్రతిభ కనబరచాల్సి ఉంటుంది. ఇంతచేసీ NIT కాలికట్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తయిన తర్వాత చాలా మందికి టైర్-1 నగరాల్లో ప్రాథమిక జీవన వ్యయాలను భరించేంత జీతాలు మాత్రమే లభించడం విచారకరమని అన్నారు. దీనిపై నియంత్రణ సంస్థలు, ప్రభుత్వం దర్యాప్తు చేయాలని పెరి వీడియోలో కోరారు. 98.5 పర్సంటైల్ ర్యాంక్ ఉన్న విద్యార్థులు ఏడాదికి కేవలం రూ. 3 లక్షల ప్రారంభ ఆఫర్లను పొందుతున్నారు. మరోవైపు కఠినమైన ఐదేళ్ల ప్రొఫెషనల్ డిగ్రీని పూర్తి చేసిన బిఆర్క్ గ్రాడ్యుయేట్లు కేవలం రూ. 2.75 లక్షల ఫ్లోర్ జీతాలు మాత్రమే కంపెనీలు ఆఫర్ చేస్తున్నాయి.

# కేంద్రీయ విద్యాలయాల్లో టీచర్ ఉద్యోగాలకు కేంద్ర విద్యా శాఖ ఆమోదం..

కేంద్రీయ విద్యాలయాల్లో 2026- 27 విద్యా సంవత్సరానికి గానూ ఖాళీగా ఉన్న స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టుల భర్తీకి మార్గం సుగమమైంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ తర్వలోనే విడుదల కానుంది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 987 ఉద్యోగాలను భర్తీ చేయనుంది. మొత్తం పోస్టుల్లో స్పెషల్ ఎడ్యుకేటర్స్ ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్.. దేశవ్యాప్తంగా ఉన్న కేంద్రీయ విద్యాలయాల్లో 2026- 27 విద్యా సంవత్సరానికి గానూ ఖాళీగా ఉన్న స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టుల భర్తీకి మార్గం సుగమమైంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ తర్వలోనే విడుదల కానుంది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 987 ఉద్యోగాలను భర్తీ చేయనుంది. మొత్తం పోస్టుల్లో స్పెషల్ ఎడ్యుకేటర్స్ ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ పోస్టులు 493, స్పెషల్ ఎడ్యుకేటర్స్ ప్రైమరీ టీచర్స్ పోస్టులు 494 వరకు ఉన్నాయి. ఈ మేరకు కేంద్రీయ విద్యాలయ సంఘటన్ తాజాగా ప్రకటన వెలువరించింది. ఈ పోస్టుల భర్తీకి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఈ నియామక ప్రక్రియకు ఆమోదం కూడా తెలిపినట్లు కేంద్రీయ విద్యాలయ రీజినల్ కార్యాలయాల నివేదిక వెల్లడించింది. ఇందుకు సంబంధించిన పూర్తి స్థాయి అధికారిక నోటిఫికేషన్ విడుదలైన తర్వాత పోస్టుల వివరాలు, అర్హత ప్రమాణాలు, రాష్ట్రాల వారీగా ఉన్న ఖాళీల వివరాలు, దరఖాస్తు విధానం, ఎంపిక ప్రక్రియ వంటి ఇతర వివరాలు తెలుసుకోవచ్చు.

**అర్హత ప్రమాణాలు**

50 శాతం కనీస అర్హతతో గ్రాడ్యుయేషన్, స్పెషల్ లేదా జనరల్‌లో బి.ఎడ్ డిగ్రీ,




ప్రత్యేక విద్యలో డిప్లొమా, జుజు పేపర్ 2 అర్హత, భారత పునరావాస మండలితో చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్, గరిష్ట వయస్సు 35 సంవత్సరాలు, ౖాౌ అర్హత ప్రమాణాలు, గుర్తింపు పొందిన బోర్డు నుండి కనీసం 50 శాతం మార్కులతో సీనియర్ సెకండరీ (తరగతి 12) అర్హత, డిప్లొమా ఇన్ స్పెషల్ ఎడ్యుకేషన్, జుజు పేపర్ 1 అర్హత, హిందీ, ఇంగ్లీష్ బోధించే సామర్థ్యం, గరిష్ట వయస్సు 30 సంవత్సరాలు.

## బిజినెస్ వాయిస్

వెండి ధరలు

# సగానికి సగం పడిపోతాయా..

### ఆ చరిత్ర రిపీట్..?



ప్రపంచం ప్రశాంతంగా ఉన్నప్పుడు వెండి నిశ్శబ్దంగా ఉంటుంది.. కానీ ఆర్థిక వ్యవస్థలో అలజడి మొదలైతే మాత్రం వెండి రాకెట్‌లా దూసుకుపోతుంది.. చరిత్రలో వెండి ధరలు ఎప్పుడు పెరిగినా దాని వెనుక ఒక పెద్ద సంక్షోభం ఉంది. ఇప్పుడు మళ్లీ వెండి ఔన్సుకు 108 డాలర్ల వద్ద రికార్డు సృష్టిస్తోంది. అయితే ఈ భారీ పరుగు వెనుక ఒక మెగా క్రాష్ దాగి ఉందా? చరిత్ర రిపీట్ అవుతుందా.. అనేది తెలుసుకుందాం.. పెట్టుబడి మార్కెట్‌లో వెండి ఎప్పుడూ ఒక వింతైన ఆస్తి. ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉన్నప్పుడు నిశ్శబ్దంగా ఉండే వెండి, వ్యవస్థపై నమ్మకం సడలినప్పుడు మాత్రం రాకెట్?లా దూసుకుపోతుంది. ప్రస్తుతం వెండి ధరలు మళ్లీ రికార్డు స్థాయికి చేరుతుండటంతో ఇన్వెస్టర్లలో ఒకవైపు ఆనందం.. మరోవైపు మెగా క్రాష్ భయం పొంచి ఉంది. వెండి చరిత్రను గమనిస్తే, ప్రతి భారీ పెరుగుదల తర్వాత ఒక పతనం కనిపిస్తోంది. వియత్నాం యుద్ధం, చమురు సంక్షోభం సమయంలో 1975లో కేవలం 3.8 డాలర్లు ఉన్న వెండి, 1979 నాటికి 48డాలర్లకి చేరింది. కానీ అమెరికా వడ్డీ రేట్లు పెంచగానే 89శాతం కుప్పకూలింది. 2008లో బ్యాంకింగ్ వ్యవస్థ కుప్పకూలిన సమయంలో 4 నుండి ప్రారంభమైన వెండి ప్రయాణం 2011 నాటికి 50డాలర్లకి చేరింది. ఆ తర్వాత మళ్లీ 72శాతం మేర పతనమైంది.

**ప్రస్తుత పరిస్థితి: వెండి మళ్లీ వెలుగులోకి**

2020 మహమ్మారి తర్వాత ప్రపంచవ్యాప్తంగా పెరిగిన అప్పులు, ద్రవ్యోల్బణం భయాల మధ్య వెండి ధరలు అసాధారణంగా పెరిగాయి. కనిష్ట స్థాయిల నుండి ఇప్పటికే సుమారు 800శాతం వృద్ధిని నమోదు చేసిన వెండి, ప్రస్తుతం ఔన్సుకు 108డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది.

**130 డాలర్లు దాటితే ప్రమాద ఘంటికలేనా?**

మార్కెట్ నిపుణుల ప్రకారం.. వెండి ధరలో ఒక డేంజర్ జోన్ కనిపిస్తోంద. :గత రికార్డుల ప్రకారం వెండి ధర 11 రెట్లు పెరిగిన ప్రతిసారీ భారీ పతనం సంభవించింది. వెండి ధర 125 - 130 డాలర్ల పరిధికి చేరుకుంటే మార్కెట్‌లో భయాందోళనలు మొదలయ్యే అవకాశం ఉంది. వెండి 11 రెట్లు పెరగడం అంత సులభం కాకపోయినప్పటికీ, ఆ స్థాయికి చేరిన వెంటనే మెగా క్రాష్ వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. డబ్బు విలువ తగ్గుతున్నప్పుడు, వ్యవస్థపై నమ్మకం పోతున్నప్పుడు వెండి వైపు ప్రజలు పరుగులు తీస్తారు. కానీ ఈ పరుగులు మితిమీరితే అది బుడగలా పగిలిపోయే ప్రమాదం ఉంది. వెండిలో పెట్టుబడి పెట్టేవారు ప్రస్తుత లాభాలను చూసి మురిసిపోకుండా గతాన్ని దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా ధర 125 డాలర్ల మార్కును చేరుకుంటున్న తరుణంలో లాభాలను స్వీకరించడం ఉత్తమమని విశ్లేషకులు సూచిస్తున్నారు.

# పీఎఫ్‌లో మరో కొత్త రూల్..

### ఇక నుంచి డబ్బులు పొందటం ఈజీ.. ఆ నిబంధన తొలగింపు



పీఎఫ్ ఖాతాదారులకు భారీ ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి పీఎఫ్ ఖాతా దారుడు మరణించిన సమయంలో ఆ డబ్బులు క్లెయిమ్ చేసుకునునేందుకు కుటుంబ సభ్యులకు ఇబ్బందులు తప్పనున్నాయి. ఇక నుంచి సక్సెషన్ సర్టిఫికేట్ అందించాల్సిన అవసరం లేకుండా సుప్రీం కీలక తీర్పునిచ్చింది. దేశంలో లక్షల మంది పీఎఫ్ ఖాతాదారులుగా ఉన్నారు. పీఎఫ్, ఈపీఎఫ్, జీపీఎఫ్ వంటి ప్రభుత్వ సేవింగ్స్ స్కీమ్ అకౌంట్లను కలిగి ఉన్నారు. వీరికి లబ్ది చేకూర్చేలా కేంద్ర ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుంటుంది. పీఎఫ్ బ్యాలెన్స్‌పై వార్షిక వడ్డీ ఇవ్వడంతో పాటు రిటైర్మెంట్ తర్వాత పెన్షన్ కూడా అందిస్తోంది. ఇక ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు కూడా కల్పిస్తోంది. ఇప్పటివరకు ఇలాంటి అకౌంట్లు కలిగినవారు మరణించిన సమయంలో కుటుంబసభ్యులు ఆ డబ్బులను పొందేందుకు ప్రాసెస్ చాలా కష్టతరంగా ఉండేది. బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు ఈ పని సులువు కానుంది. తాజాగా వీరికి ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఇక నుంచి పీఎఫ్ ఖాతాదారుడు మరణించిన సమయంలో ఆ డబ్బులు పొందేందుకు కుటుంబసభ్యులు సక్సెషన్ సర్టిఫికేట్ అందించాల్సిన అవసరం లేదు.

**సుప్రీంకోర్టు సంచలన తీర్పు**

ఇక పీఎఫ్ ఖాతాదారులకు ఊరటనిచ్చేలా సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. పీఎఫ్ ఖాతాదారుడు మరణించిన సమయంలో ఇన్సూరెన్స్, పెన్షన్ లేదా పీఎఫ్ ఖాతాలోని డబ్బులు కుటుంబసభ్యులు పొందేందుకు 'సక్సెషన్ సర్టిఫికేట్' అవసరం లేదని స్పష్టం చేసింది. కుటుంబ సభ్యులు కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో సామాన్య ప్రజలకు భారీ ఊరట కలిగినట్లయింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వర్సెస్ పరేష్ చంద్ర కేసులో సుప్రీంకోర్టు ఈ మేరకు కీలక తీర్పు వెల్లడించింది.

**సుప్రీంకోర్టు ఏం చెప్పిందంటే?**

-పీఎఫ్ ఖాతాదారుడు నామినీని నమోదు చేసినప్పుడు కుటుంబసభ్యులు డబ్బులు పొందేందుకు ప్రభుత్వ శాఖలు లేదా బ్యాంకులు సక్సెషన్ సర్టిఫికేట్ అడగకూడదు

-నామినేషన్ ఉద్దేశమే కుటుంబానికి డబ్బు త్వరగా అందేలా చేయడం. దానిని విఘాత కలిగేలా సర్టిఫికేట్లు అడగకూడదు

-ఈపీఎఫ్ అకౌంట్‌లోని డబ్బులు నామినీ మాత్రమే తీసుకునేందుకు వీలవుతుంది. ఇతర చట్టబద్ధమైన వారసులు ఉంటే వారు నామినీ నుండి తమ వాటా కోసం సివిల్ కోర్టులో క్లెయిమ్ చేసుకోవచ్చు

-డబ్బు చెల్లింపుకు నామినీ సరిపోతాడు.. వాటాల నిర్ణయానికి వారసత్వ చట్టం వర్తిస్తుంది

సక్సెషన్ సర్టిఫికేట్ అంటే..?

పీఎఫ్ ఖాతాదారుడు మరణించిన సమయంలో కుటుంబసభ్యులు తమకు డబ్బులు అందించాలని కోరుతూ సక్సెషన్ సర్టిఫికేట్ అందించాల్సి ఉంటుంది. దీనిని వారసత్వ ధృవీకరణ పత్రంగా పిలుస్తారు. ఈ సర్టిఫికేట్ కోసం బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఇది వెంటనే ఇచ్చేవారు కాదు. దీని వల్ల రోజుల తరబడి తిరగాల్సి వచ్చేంది.

### అయ్య బాబోయ్..

# 2050 నాటికి తులం బంగారం ధర తెలిస్తే మైండ్ బ్లోయింగే..!



బంగారం ధరలు ప్రస్తుతం వేగంగా పెరుగుతున్నాయి. రెండు వారాల క్రితం తులం బంగారం రూ.1.40 లక్షల వద్ద ఉండగా.. ఇప్పుడు రూ.1.60 లక్షలకు చేరుకున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలతో గోల్డ్ రేటు రానున్న రోజుల్లో మరింతగా పెరగనుంది. అయితే 2050 నాటికి ఎంత పెరుగుతుందని ఏఐ టూల్స్‌ని అడగ్గా.. షాకింగ్ అంచనాలు వచ్చాయి. ప్రస్తుతం బంగారం ధరలు ఊహించని రీతిలో పెరుగుతున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మళ్లీ మొదలయ్యాయి. ఇరాన్‌పై అమెరికా యుద్ధానికి దిగే అవకాశముందనే వార్తల క్రమంలో బంగారం, వెండి రేట్లలో భారీ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే అమెరికా యుద్ధ నౌకలు ఇరాన్ వైపు దూసుకుపోతుండగా.. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ బంకర్‌లో తలదాచుకున్నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వినిపిస్తున్నాయి. దీంతో బంగారం రేట్లు భారీ స్థాయిలో పెరుగుతుండగా.. ఈ వారంలో మరింత పెరిగే ఛాన్స్ ఉంది. ఈ క్రమంలో గోల్డ్ కొనేందుకు ఎవరూ ఆసక్తి చూపించడం లేదు. అటు పెరుగుతున్న ధరలతో డిజిటల్ గోల్డ్‌లో ఇన్‌వెస్ట్‌మెంట్స్ పెరుగుతున్నాయి.

**2050 నాటికి అంత పెరుగుతాయా..?**

ప్రస్తుతం తులం బంగారం రూ.1.60 లక్షల వద్ద కొనసాగుతోంది. రెండు వారాల క్రితం రూ.1.45 లక్షల వద్ద ఊగిసలాడగా.. అంతర్జాతీయంగా దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలతో ధరలు ఒక్కసారిగా పెరుగుతూ వస్తోన్నాయి. దేశాల మధ్య ఉద్రిక్తతలు చోటుచేసుకుటుండటంతో రాబోయే రోజుల్లో గోల్డ్ రేట్లు మరింతగా పెరుగుతాయని మార్కెట్ వర్గాలు అంచనాలు వేస్తున్నాయి. 2025 ప్రారంభంలో తులం బంగారం రూ.90 వేలే ఉండగా.. ఇప్పుడు ఏకంగా రూ.1.60 లక్షలకు చేరకున్నాయి. ఈ ఏడాదిలో 2 లక్షల మార్క్?ను చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో 2050 నాటికి బంగారం రేట్లు ఎంత పెరుగుతాయనేది ఏఐ టూల్స్‌ని అడగ్గా.. షాకింగ్ రిజల్ట్స్ బయటకొచ్చాయి.

**ఏఐ టూల్స్ అంచనాలు**

2050 నాటికి గోల్డ్ రేట్లు ఎంతవరకు పెరుగుతాయో చెప్పాలని ఏఐ టూల్స్ అయిన చాట్ జీపీటీ, గ్రోక్, గూగుల్ జెమినీని అడగ్గా సుమారుగా ఒకేలా సమాధానం ఇచ్చాయి. 2050 నాటికి తులం బంగారం రూ. 40 లక్షలకు చేరుకునే అవకాశముందని అంచనా వేశాయి. గత కొన్నేళ్లుగా గోల్డ్ రేట్లలో జరుగుతున్న మార్పులను అంచనా వేసి భవిష్యత్తులో ఎంత పెరుగుతాయనేది వార్షిక వృద్ధి రేటును అంచనా వేసి ఏఐ టూల్స్ వివరాలు ఈ మేరకు ఇచ్చాయి. 10 శాతం వార్షిక పెరుగుదల నమోదు చేస్తే 2050 నాటికి 10 గ్రాముల బంగారం రూ.14 నుంచి రూ.15 లక్షలకు చేరుకోవచ్చని ఏఐ టూల్స్ చెబుతున్నాయి. ఇక బలమైన డిమాండ్, రూపాయి విలువ పడిపోవడం, ద్రవ్యోల్బణ ప్రభావాలు కొనసాగితే 2050 నాటికి రూ.20 నుంచి రూ.22 లక్షలకు చేరుకుంటుందని అంచనా వేశాయి.

**ఆర్థిక అనిశ్చితి**

ఇక ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి, భౌగోళిక రాజకీయ సంక్షోభాలు, డాలర్ బలహీనపడటం, ద్రవ్యోల్బణం పెరగడం, కేంద్ర బ్యాంకులు, పెట్టుబడిదారుల నుంచి అధిక డిమాండ్ వంటి పరిస్థితులు మరింతగా పెరిగితే తులం బంగారం రూ.40 లక్షలకు కూడా 2050 నాటికి చేరుకోవచ్చని ఏఐ టూల్స్ అంచనా వేస్తున్నాయి.

# ఆధార్ కార్డ్ వినియోగదారులకు బిగ్ అలర్ట్..

### జనవరి 28 నుంచి కొత్త యాప్.. పూర్తిగా మారనున్న రూల్స్.




ఆధార్ కార్డు వినియోగదారులకు గుడ్‌న్యూస్. త్వరలో ఆధార్ కొత్త యాప్ రానుంది. ఇక నుంచి మీరు భౌతికంగా ఆధార్ కార్డును ఎక్కడికి తీసుకెళ్లాల్సిన అవసరం లేదు. ఈ యాప్ ద్వారా ఈధార్ అవసరమైన చోట ధృవీకరణలు పూర్తి చేసుకోవచ్చు. ఈ యాప్ ఫీచర్లు ఇందులో చూద్దాం. ఆధార్ కార్డు సేవలను సులభతరం చేసేందుకు యూఐడీఏఐ ఎప్పటికప్పుడు కొత్త సౌకర్యాలను అందుబాటులోకి తెస్తోంది. వినియోగదారుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ ఆధార్ కార్డ్‌ను సురక్షితంగా, దుర్వినియోగం కాకుండా వాడుకునేందుకు వీలుగా నూతన మార్పులు తీసుకొస్తుంది. ప్రతీ దానికి ఆధార్ కార్డు అవసరం కావడంతో ఎప్పుడు జేబులో పెట్టుకుని తిరగాల్సి ఉంటుంది. అలాగే వేర్వేరు పనుల కోసం జిరాక్స్ కాపీలు ఇవ్వడం వల్ల వాటిని దుర్వినియోగం చేసే అవకాశం కూడా ఉంటుంది. దీనికి చెక్ పెట్టేందుకు యూఐడీఏఐ కొత్త యాప్‌ను తీసుకొస్తుంది. ఈ యాప్ అందుబాటులోకి వస్తే మీకు ఫిజికల్ కార్డుల అవసరం ఉండదు. కేవలం యాప్ ద్వారానే పేపర్ లెస్ విధానం ద్వారా ఆధార్ వెరిఫికేషన్ చేసుకోవచ్చు.

జనవరి 28న కొత్త యాప్ లాంచ్

జనవరి 28వ తేదీన కొత్త ఆధార్ యాప్‌ను ప్రారంభించనున్నట్లు యూఐడీఏఐ వెల్లడించింది. ఈ యాప్ ద్వారా ఏదైనా వెరిఫికేషన్ కోసం అవసరమైన వివరాలను మాత్రమే ఇతరులతో పంచుకోవచ్చు. ఫిజికల్ కార్డుతో పని లేకుండా ధృవీకరణ కోసం అవసరమైన ఆధార్ వివరాలను మాత్రమే షేర్ చేయవచ్చు. ఇక హోటల్?లో రూమ్ తీసుకోవాలంటే ఆధార్ కార్డు అడుగుతారు. ఇప్పటివరకు హోటల్ సిబ్బంది కస్టమర్ ఆధార్ జిరాక్స్ తీసుకునేవారు. కానీ ఇప్పటినుంచి ఆ అవసరం లేదు. ఈ యాప్ ద్వారా డిజిటల్‌గా వివరాలు పంచుకోవచ్చు.

యాప్ వల్ల ప్రయోజనాలు

-జిరాక్స్‌ల వల్ల జరిగే ఆధార్ దుర్వినియోగానికి చెక్ పడనుంది -పర్సులో ఆధార్ కార్డును క్యారీ చేయాల్సిన అవసరం ఉండదు -డిజిటల్‌గా ఆధార్ వెరిఫికేషన్ పూర్తి చేయవచ్చు -అవసరమైన ఆధార్ వివరాలు మాత్రమే ఇతరులతో షేర్ చేసుకోవచ్చు -వ్యక్తిగత వివరాలు అనవసరంగా బహిర్గతం కాకుండా గుర్తింపు ధృవీకరణ పూర్తి చేయవచ్చు

పూర్తి స్థాయి వెర్షన్ ప్రారంభం

గతంలోనే ఆధార్ పేరుతో ఈ కొత్త యాప్ తీసుకురాగా.. ఇప్పుడు పూర్తి స్థాయి వెర్షన్‌ను జనవరి 28న యూఐడీఏఐ లాంచ్ చేయనుంది. గతంలో వచ్చిన యాప్‌లో కుటుంబసభ్యుల ఆధార్ వివరాలు అన్నీ ఒకేచోట భద్రపర్చుకోవడంతో పాటు యాప్ ఓపెన్ చేయగానే మీ ఆధార్ కార్డు కనిపించేలా ఫీచర్ తీసుకొచ్చింది. అలాగే బయోమెట్రిక్ వివరాలు లాక్ చేసుకోవడంతో పాటు ఇంటర్నెట్ లేకుండా ఆధార్ వివరాలు యాక్సెస్ చేసేలా వెసులుబాటు కల్పించింది. ఇక భౌతిక ఆధార్ కార్డు అవసరం లేకుండా సురక్షితంగా, సులభంగా ఆధార్ వివరాలను పంచుకునే వీలు కల్పిస్తోంది. ఇప్పుడు ఈ యాప్‌లో మరిన్ని ఫీచర్లు జోడించి పూర్తి స్థాయి వెర్షన్‌ను త్వరలో యూఐడీఏఐ అందుబాటులోకి తెస్తోంది.

### ఈ బైక్ ధర కేవలం రూ.74 వేలే.. మైలేజీ 70 కి.మీ..

# మార్కెట్‌ను షేక్ చేస్తున్న బైక్?!




మార్కెట్లో రకరకాల బైక్‌లు వచ్చాయి. కానీ చాలా మంది వినియోగదారులు తక్కువ ధరల్లో మంచి మైలేజీ ఇచ్చే బైక్‌లను ఎంచుకుంటారు. ఈ బైక్ మాత్రం ఎన్నో ఏళ్లుగా మార్కెట్‌ను షేక్ చేస్తోంది. తక్కువ ధరల్లో ఎక్కువ మైలేజీ ఇచ్చే బైక్‌లలో ముందుంది. ఇప్పటికి దీని ఆదరణ ఏ మాత్రం తగ్గం లేదు..హీరో స్ప్లెండర్ ప్లస్ భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన, ప్రియమైన మోటార్ సైకిళ్లలో ఒకటిగా మరోసారి నిరూపించుకుంది. డిసెంబర్ 2025లో ఇది దేశంలో అత్యధికంగా అమ్ముడైన మోటార్‌సైకిల్‌గా మారింది. 280,000 కంటే ఎక్కువ మంది కొత్త కస్టమర్లు దీనిని కొనుగోలు చేశారు. దాదాపు ప్రతి రోజు 9,000 మంది కొనుగోలు చేస్తున్నారని నివేదికల ద్వారా తెలుస్తోంది. ఇది తక్కువ ధర, అద్భుతమైన మైలేజ్, శక్తివంతమైన ఇంజిన్‌తో వస్తుంది.

**ధర:** హీరో స్ప్లెండర్ ప్లస్ ప్రారంభ ధర కేవలం రూ. 74,000 (ఎక్స్-షోరూమ్). ఈ బైక్ వివిధ వేరియంట్లలో, వివిధ రంగుల ఎంపికలలో లభిస్తుంది. ఇది గ్రామీణ ప్రాంతం నుండి పట్టణ ప్రాంతం వరకు ఒక ప్రముఖ ఎంపికగా నిలిచింది.

**ఇంజిన్, పనితీరు:** ఈ మోటార్ సైకిల్ 97.2సిసి, ఎయిర్-కూల్డ్, సింగిల్-సిలిండర్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఈ ఇంజిన్ దాదాపు 8హార్స్ శక్తిని, 8 చీఎ కంటే ఎక్కువ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది రోజువారీ రైడింగ్‌కు సరిపోతుంది. ఇది హీరో ఐ3ఎస్ టెక్నాలజీని కూడా కలిగి ఉంది. ఇది బైక్ ట్రాఫిక్‌లో ఆగినప్పుడు ఇంజిన్‌ను స్వయంచాలకంగా ఆపివేస్తుంది. క్లచ్ నొక్కినప్పుడు దానిని పునఃప్రారంభిస్తుంది. ఇది ఇంధనాన్ని ఆదా చేయడానికి సహాయపడుతుంది.

**మైలేజ్, రేంజ్:** హీరో స్ప్లెండర్ ప్లస్ అద్భుతమైన మైలేజీకి ప్రసిద్ధి చెందింది. కంపెనీ లీటరుకు దాదాపు 70 కిలోమీటర్ల మైలేజీని ప్రకటించింది. 9.8-లీటర్ ఇంధన ట్యాంక్‌తో ఈ బైక్ ఫుల్ ట్యాంక్‌పై దాదాపు 700 కిలోమీటర్లు ప్రయాణించగలదు. ఇది రోజువారీ ఉపయోగం కోసం చాలా పొదుపుగా ఉంటుంది.

**లక్షణాలు మరియు లక్షణాలు**

ఈ బైక్ అనలాగ్ మీటర్, సైడ్-స్టాండ్ ఇంజిన్ కట్-ఆఫ్, ట్యూబ్‌లెస్ టైర్లు, దృఢమైన సస్పెన్షన్ వంటి ముఖ్యమైన లక్షణాలను అందిస్తుంది. XTEC వెర్షన్ డిజిటల్ డిస్‌ప్లే, XTEC హెడ్‌లైట్, బ్లూటూత్ కనెక్టివిటీ వంటి ఆధునిక సౌకర్యాలను కూడా అందిస్తుంది. మొత్తంమీద హీరో స్ప్లెండర్ ప్లస్ విశ్వసనీయత, మైలేజ్, సరసమైన ధరల గొప్ప కలయికను అందిస్తుంది.

# బ్రిటిష్ పాలనతో విముక్తి పొందిన సుదినం

**- ధవళేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణతంత్ర దినోత్సవం**

**- జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన ఆర్.ఐ.ఓ. ఐ.శారద**



**ధవళేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు నేడు కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఆర్.ఐ.ఓ. ఐ.శారద 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొంది మన దేశాన్ని మనం పాలించుకొనే సుదినం గణతంత్ర దినోత్సవం అని కొనియాడారు. భారతీయులంగా మన అంత ఒక కుటుంబమని అన్నారు. ప్రతీ ఒక్కరూ జాతీయా భావాన్ని పెంపొందించుకుని దేశాభివృద్ధికి దోహదపడాలి అన్నారు.దేశ ప్రగతి యువత మీద ఆధారపడిందని,యువత దేశానికి వెన్నుముక అని పేర్కొన్నారు.నేటి యువత సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ప్రిన్సిపాల్ ఏ.వెంకట రమణ,అధ్యాపకులు- ఎస్కే. అలీముద్దీన్, వి.ఎస్. శేఖర్ బాబు, కె.పెద్దబ్బులు,కె.వెంకట్రావు, వై.శివకుమారి, పి.ఏసురత్నం,వై.రాజేష్, పి.సూర్య, జె.గంగాధర్, పి.రామాంజనేయరావు,¯ ఽ.ఉమాశంకర్, పి..భాస్కరరావు,ఎన్. కళ్యాణిదేవి, జీ.అక్షయ జ్యోతి, కె.రాజ్య లక్ష్మి, టి .సుహాసిని, ఏ.జ్యోతి, ఎస్.సుధారాణి ఆఫీసు సిబ్బంది టి.రమేష్ , మేఘన, తులసి, పుణ్యవతి,లక్ష్మీ మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో చేసిన ఉత్తమ సేవలకు అందిన పురస్కారం

**బీఎస్‌జీ జిల్లా సెక్రటరీ రాంబాబుకు ఉత్తమ సేవా పురస్కారం**



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉన్న 28 పీఎంశ్రీ పాఠశాలల్లో భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ యూనిట్లు ఏర్పాటు చేయడంతో పాటు,బీఎస్‌జీ ఆదేశాల మేరకు సమర్థవంతంగా ట్రైనింగ్స్ నిర్వహించడం, తదితర కార్యక్రమాల గుర్తింపులో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ రావిరాల మహేష్‌కుమార్?ఉత్తమ సేవా పురస్కారం అందజేసినట్లు ది భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీ పి.రాంబాబు సోమవారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్‌కుమార్ చేతుల మీదుగా పురస్కారం అందుకోవడం మరింత భాధ్యత పెంచిందన్నారు. జిల్లాలో ఉన్న 28 పీఎంశ్రీ పాఠశాలల్లో భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ యూనిట్లు ఏర్పాటు చేయడం తో పాటు, బీఎస్‌జీ ఆదేశాల మేరకు సమర్థవంతంగా ట్రైనింగ్స్ నిర్వహించడం తదితర కార్యక్రమాలకు గుర్తింపుగా ఉత్తమ సేవా పురస్కారం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ను గ్రామంలోని పలువురు అభినందించారు.

# శోభాయమానంగా తిరువీధి ఉత్సవం

**- సింహాచల నగర్ నుండి పురవీధుల్లో ఊరేగింపు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక కోరుకొండ రోడ్డులోని సింహాచల నగర్ శ్రీ వరాహలక్ష్మి నృసింహస్వామి క్షేత్రంలో శ్రీ మదుభయ వేదాన్తా చార్య పీఠం ట్రస్టు, శ్రీరంగం ఆధ్వర్యాన శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామానుజ చినజీయర్ స్వామి మంగళాశాసనాలతో చందన యాత్ర మహోత్సవాలలో భాగంగా సోమవారం సాయంత్రం తిరువీధి ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం ధ్వజారోహణ (గరుడ ప్రసాదం), యాగశాల ప్రవేశం, నిత్యహోమాలు, నిత్య పూర్ణాహుతి, సంతాన సాఫల్యం కోసం గరుడ ప్రసాద వితరణ, సాయంత్రం 4గంటలకు తిరువీధి (గరుడ సేవ) ఉత్సవం నిర్వహించారు. శ్రీ వరహాలక్ష్మి నృసింహస్వామి ట్రస్ట్, ఆలయ ధర్మకర్తలు కాలెపు సూర్య సింహాచలం, కాలెపు నాగేశ్వరరావు పర్యవేక్షణలో అర్చకులు అవసరాల శ్రీకిరణ్ స్వామి, ముప్పిరాల అనంతాచార్యులు, పరాశర రఘునాధ భట్టర్ స్వామి ఆధ్వర్యంలో ఆలయం నుంచి మొదలైన తిరువీధి ఉత్సవంలో కోలాటం, విచిత్ర వేషధారణలు, దేవతా మూర్తుల వేషాలతో శోభాయమానంగా కంబాలచెర్వు, దేవీచౌక్, కోటగుమ్మం, మెయిన్ రోడ్డు, సాయికృష్ణ, భారతబొమ్మలు, జాంపేట, కంబాలచెర్వు మీదుగా సుమారు 11కి.మీ ఊరేగింపు సాగి, తిరిగి ఆలయానికి చేరుకుంది. ప్రసాద పంపిణీ చేసారు.

# అణగారిన వర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యం..

**-స్వతంత్ర జనతా పార్టీ అధ్యక్షుడు బర్రే ఆనంద్ కుమార్**

**-కార్యకర్తలతో కలిసి నగరంలో భారీ బైక్ ర్యాలీ..**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహోన్నత భారత రాజ్యాంగం అమలు జరిగిన రోజైనా రిపబ్లిక్ డే రోజునే స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్) ను ఆవిష్కరించుకోవడం జరిగిందని, ఆంధ్ర రాష్ట్రంలో అణగారిన వర్గాల ప్రజలకు అధికారాన్ని అందించడమే పార్టీ ప్రధాన లక్ష్యమని వ్యవస్థాపక అధ్యక్షులు బర్రే ఆనంద్ కుమార్ అన్నారు. రిపబ్లిక్ డే, పార్టీ ఆవిష్కరణ దినోత్సవం సందర్భంగా రాజమండ్రిలో క్వారీ మార్కెట్ సెంటర్ నుంచి గోకవరం బస్టాండ్ డా. అంబేద్కర్ జంక్షన్ వరకు వందలాది బైకులతో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా బర్రే ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, "ప్రపంచంలోనే అతి గొప్పదైన రాజ్యాంగం మనకు ఉన్నప్పటికీ దానిని అమలుపరిచే పాలకులు ఎప్పుడు భూస్వాములు, పెట్టుబడిదారులు మాత్రమే ఉండటం వల్ల పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు నిరంతరం అణిచివేతలకు గురి కాపాడుతూనే ఉన్నారని వారి స్థాయికి అధికారాన్ని చేర్చి అణగారిన వర్గాలకు అధికారం అందించడమే స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్) ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. 2026వ సంవత్సరం స్వతంత్ర జనతా పార్టీని ఆంధ్ర రాష్ట్రంలో క్షేత్రస్థాయి వరకు తీసుకువెళ్లేందుకు పూర్తిస్థాయిలో పనిచేస్తామని 2029 ఎన్నికల నాటికి ఆంధ్ర రాష్ట్రంలో అన్ని అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు పోటీ చేయడమే తాత్కాలిక లక్ష్యమని బర్రే ఆనంద్ కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లాలోని అనేక ప్రాంతాల నుంచి స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్) నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద**

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పట్టణంలో ఉన్న బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద 77వ గణ తంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన హక్కులు, బాధ్యతలను గౌరవించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని అన్నారు. దేశ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను అర్పించారని గుర్తు చేస్తూ, వారి త్యాగాలను ప్రతి భారతీయుడు స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాలలో ఒకటని పేర్కొన్న ఆయన, రాజ్యాంగ విలువలను పాటిస్తూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వీట్లు పంచి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు అయ్యల భాషా, బీజేపీ నాయకులు ఇళ్ల సత్యనారాయణ, ఆకుమర్తి బేబీ రాణి, చిట్టూరి రాజేశ్వరి, డీవీఎస్ రాజు, బండి శ్రీను, దాకే వెంకటరావు, జంగా రాజేంద్రకుమార్, మోకా ఆదిలక్ష్మి, పోలమూరి వెంకట్, సంసాని రత్నకుమార్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ఆయిల్ ఇండియా వ్యర్థాల విషపు నీడలో కూలిన కొబ్బరి తోటలు

## తలలు తెగిన చెట్లను చూస్తూ కన్నీటి పర్యంతమైన రైతులు

**విశ్వం వాయిస్ జిల్లా ప్రతినిధి**

పచ్చదనానికి చిరునామాగా ఉన్న కొబ్బరి తోటలు నేడు శ్మశానాన్ని తలపిస్తున్నాయి. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం మండలం లంకాఫ్ ఠానె లంక గ్రామంలో ఆయిల్ ఇండియా సంస్థ నిర్వహించిన కార్యకలాపాలు రైతుల జీవితాలనే కుదేలు చేశాయి. పంట పొలాలను ఆనుకుని ఆయిల్ ఇండియా సంస్థ వదిలిన వ్యర్థాల కారణంగా సారవంతమైన భూములు నిస్సారంగా మారాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు పచ్చగా కళకళలాడిన కొబ్బరి చెట్లు ఇప్పుడు తలలు తెగి మొండాలుగా మిగిలిపోయాయి. కొడుకు లాంటి చెట్టు కళ్లముందే చనిపోయింది అంటూ రైతుల గుండెల్లోని బాధ మాటల్లో చెప్పలేనిది. చనిపోయిన కొబ్బరి చెట్ల స్థానంలో



కొత్త మొక్కలు నాటినా అవి బ్రతకడం లేదని రైతులు వాపోతున్నారు. కొబ్బరి తోటల మధ్య అరటి, బీర, బెండ, వంకాయ వంటి కాయగూరలను అంతర పంటలుగా సాగు చేసి కుటుంబాలను పోషించుకుంటూ, పిల్లలను చదివించుకున్నామని, కానీ ఇప్పుడు ఒక్క పంట కూడా పండడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు చేతికిరాక ఆదాయం లేక జీవనోపాధి అగమ్యగోచరంగా మారిందని, ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యర్థాల వల్ల నేల విషపూరితంగా మారిందని, నీరు కూడా ఉపయోగించలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి, నష్టపరిహారం చెల్లించి, భూముల సారాన్ని పునరుద్ధరించి, శాశ్వత పరిష్కారం చూపాలని లంకాఫ్ ఠానె లంక గ్రామ రైతులు ఏకగ్రీవంగా కోరుతున్నారు. పచ్చని పొలాలు మళ్లీ పంటలతో కళకళలాడాలంటే అధికారుల స్పందనే ఏకైక ఆశగా మిగిలిందని రైతుల మాటల్లో స్పష్టంగా కనిపిస్తోంది.

# రాజ్ కుమార్‌కు ఉత్తమ సేవా పురస్కారం



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట ట్రాన్స్ కో లైన్ మేన్ రాజ్ కుమార్ ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికయ్యారు. తూఫాన్ సమయంలో రాజ్ కుమార్ చేసినా సేవలకు పురస్కారం ద్వారా ప్రభుత్వం గుర్తింపు నిచ్చింది. ఈ మేరకు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని అమలాపురంలో ఏపీఈపీడీసీఎల్ ఎస్.ఈ బి. రాజేశ్వరి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ట్రాన్స్ కో అధికారులు, సిబ్బంది, యూనియన్ నేతలు, రాజ్ కుమార్ కు అభినందనలు తెలియజేశారు.

**కాంగ్రెస్ కార్యాలయం వద్ద**

# గణతంత్ర దినోత్సవం

**-ముఖ్య అతిథిగా హాజరైన అమర్ జహా బేగ్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** బీజేపీకి జాతీయ జెండాను ఆవిష్కరించే అర్హత లేదని ఆంధ్రప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమర్ జహా బేగ్ తీవ్రంగా ధ్వజమెత్తారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్ముడి పేరును తొలగించాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీసారు. స్థానిక నటరాజ్ థియేటర్ రోడ్డులో ఉన్న నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ అధ్యక్షతన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమర్ జహా బేగ్ పాటు డిసిసి మాజీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి, పిసిసి ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ తదితరులు హాజరయ్యారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్ని చట్టాలను చేస్తే ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం తిని కూర్చోవడానికి అధికారంలోకి వచ్చి తాము పెట్టిన పథకాల పేర్లను మార్చడమే లక్ష్యంగా పెట్టుకుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశానికి స్వాతంత్ర్యం సాధించడానికి ఎన్నో త్యాగాలు చేసారని కొనియాడారు. అటువంటి మహనీయులు స్ఫూర్తితో ముందుకు సాగుతున్నామన్నారు. నేడు బీజేపీ ప్రభుత్వం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిదాన్ని కూడా మార్చేయాలని చూడటం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బీజేపీ కుట్రలు, కుతంత్రాలను గమనించి కాంగ్రెస్ పార్టీని దేశంలో, రాష్ట్రంలో ఆదరించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేసారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెజవాడ రంగారావు, మోతా శారద, పి.సత్యనారాయణ రాజు, తాడి సూరిబాబు, నల్ల వీర్రాజు, డాక్టర్ రాజశేఖర్, టి. సింధియా రాణి, వాసుపాటి సత్యప్రసాద్, యాళ్ల వీరభద్రరావు, రఫీ, కెవి ఆనంద్ కుమార్, బి. యేసు, బర్రే సుబ్రహ్మణ్యం, ఎస్.జయలలిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పట్టం కట్టిన జిల్లా ఉన్నతాధికారులు

**రాయవరం ఎస్సై సురేష్ బాబు, కానిస్టేబుల్ విజయ్ కుమార్‌లకు ఉత్తమ సేవా పురస్కారం**





**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా తూర్పుగోదావరి జిల్లా, రాయవరం మండలంలోని పోలీస్ స్టేషన్ నందు శాంతిభద్రతల పరిరక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను ఎస్సై డి సురేష్ బాబు, కానిస్టేబుల్ ఆర్.విజయ్ కుమార్ లు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, ఎస్పీ రాహుల్ మీనా ల చేతులు మీదుగా సోమవారం ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా వారికి మండలంలోని పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపుతూ, పోలీస్ స్టేషన్ కు న్యాయం కోసం వచ్చే వారితో ఎంతో మర్యాదగా మాట్లాడడమే కాక భాధితులకు అండగా నిలబడే వ్యక్తి సురేష్ బాబు అని, నిజాయితీ కే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉన్నతాధికారులు పట్టం కట్టారని హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు కోరారు. పోలీస్ స్టేషన్ లో ఉత్తమ సేవలను కనబరిచి అందరితో మంచిగా వ్యవహరించే కానిస్టేబుల్ విజయ్ కుమార్ సైతం ఉత్తమ సేవా పురస్కారం అందుకోవడం సంతోషించదగ్గ విషయమని మండలం లోని ప్రముఖులు సంతోషం వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉత్తమ జిల్లా అధికారిగా తూతిక శ్రీనివాస విశ్వనాధ్



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ హామీ పథకం అమలులో జిల్లాలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను పోలవరం జిల్లా ఉత్తమ జిల్లా అధికారిగా తూతిక శ్రీనివాస విశ్వనాధ్ ఎంపికయ్యారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో అట్టహాసంగా జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్, ఇతర అధికారులు చేతులు మీదుగా శ్రీనివాస విశ్వనాధ్ ఉత్తమ జిల్లా అధికారిగా అవార్డు అందుకున్నారు. రంపచోడవరం డివిజన్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టరుగా భాద్యతలు తీసుకున్న నాటినుండి ఉపాధిహామీ పథకం శ్రామికులకు మేలు జరిగేవిధంగా వారి సంక్షేమానికి శ్రీనివాస విశ్వనాధ్ కృషి చేసారు. భారత రక్షణ రంగం (నేవీ)లో 15 సంవత్సరాలు పనిచేసిన తర్వాత శ్రీనివాస విశ్వనాధ్ గ్రూప్ - 1లో ఎంపికై అనతికాలంలో మంచి అధికారిగా పేరు సంపాదించడమే కాక, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు, పేదలకు అందజేయడంలో ముందుంటూ పలువురు ప్రశంసలు అందుకున్నారు. ఉద్యోగ విధులతో పాటుగా సామజిక సేవలో చురుకుగా పాల్గొనే శ్రీనివాస విశ్వనాధ్ పేదల మనిషిగా పేరు పొందారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దివ్యంగ, వితంతు, వృద్దాప్య, చేనేత, గీత సామజిక భద్రతా పింఛను పథకానికి 'ఎన్టీఆర్ భరోసా' అనే పేరును వీడియో కాన్ఫరెన్సులో సూచించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందనలు అందుకుని రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందారు. సమాజానికి, పేదలకు ఎన్నో సేవలు అందిస్తున్న ఎపిడి శ్రీనివాస విశ్వనాధ్ కు గతంలో అమెరికాలోని దాన సంస్థ 2014లో 'వారియర్ అఫ్ పూర్' పురష్కారం ఇచ్చి సత్కరించింది. అలాగే 2015లో సోషల్ సర్వీస్ విభాగంలో శ్రీనివాస విశ్వనాధ్ విశ్వకళా మండలి నుండి 'ట్రూ ఇండియన్' అవార్డు అందుకున్నారు. అంతేకాకుండా శ్రీసత్యసాయి సేవ పురష్కారం, సర్ ఆర్థర్ కాటన్ జాతీయ పురష్కారం, గత గోదావరి మహాపుష్కరాలలో ఉత్తమ అధికారిగా ప్రభుత్వం నుండి, దళిత, గిరిజన, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ సామజిక న్యాయం కోసం పనిచేస్తున్నారని 2016లో హైదరాబాద్, సుందరయ్య కేంద్రంలో అంబేద్కర్ జాతీయ పురష్కారం ఇలా పలు సంస్థల నుంచి, ప్రజా సంఘాల నుంచి అనేక పురష్కారాలు అందుకున్నారు. శ్రీనివాస విశ్వనాధ్ సేవలను గుర్తించి అమెరికాలోని అంద్రూస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించారు. ప్రస్తుతం పోలవరం జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హోదాలో శ్రామికులకు సకాలంలో పని కల్పిస్తూ, శ్రామికులు చేసిన పనికి జిల్లాలో అత్యధిక వేతనాలు కల్పిస్తూ జీ-రామ్-జీ పథకాన్ని క్షేత్రస్థాయిలో ఆదివాసీలకు ఉపయోగపడేవిధంగా కృషి చేస్తున్నందుకు గాను శ్రీనివాస విశ్వనాధ్ ఉత్తమ జిల్లా అధికారిగా ఎంపిక అయ్యారు. సందర్భంగా ఎపిడి శ్రీనివాస విశ్వనాధ్ ను పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు ప్రశంసించారు.

**పద్మభూషణ్, పద్మశ్రీ పురస్కారాలకు**

# తెలుగు రాష్ట్రాల నుంచి ఎంపికైన ప్రముఖులు

**సేవా రంగాల్లో విశిష్ట కృషికి జాతీయ గుర్తింపు - పద్మభూషణ్, పద్మశ్రీలకు ఎంపికైన ప్రముఖుల జాబితా - రాష్ట్రానికి తిరిగివచ్చిన అనంతరం ఘన సన్మానం**




**విశ్వం వాయిస్ న్యూస్ :** పద్మభూషణ్, పద్మశ్రీ పురస్కారాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఎంపికైన ప్రముఖులకు రాష్ట్ర ప్రభుత్వం హృదయపూర్వక అభినందనలు తెలిపింది. సేవ, విజ్ఞానం, వైద్యం, విద్య, సాహిత్యం, కళా రంగాల్లో వారు అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలను ప్రకటించిం దని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణుడు నోరి దత్తాత్రేయుడికి పద్మభూషణ్ పురస్కారం లభించగా, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో గద్దమణుగు చంద్ర మౌళి, కృష్ణమూర్తి బాలసుబ్రహ్మణ్యన్, కుమారస్వామి తంగరాజ్‌లకు, వైద్య రంగంలో గూడూరు వెంకట్ రావు, పాల్కొండ విజయానంద్ రెడ్డికి, పశుసంవర్ధక రంగంలో మామిడి రామా రెడ్డికి పద్మశ్రీ పురస్కారాలు లభించాయి. అలాగే విద్య, సాహిత్య రంగాల నుంచి మామిడాల జగదీశ్ కుమార్, వెంపటి శశిశేఖర్, వెంపటి కుటుంబ శాస్త్రి, కళా రంగం నుంచి దీపికా రెడ్డి, మురళీ మోహన్, రాజేంద్ర ప్రసాద్, గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్‌లకు పద్మశ్రీ పురస్కారాలు దక్కాయి. సేవా భావం, అంకితభావంతో వివిధ రంగాల్లో వారు చేసిన కృషి దేశానికి ఆదర్శంగా నిలిచిందని ప్రభుత్వం అభిప్రాయపడింది. ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ అధినేత పర్యటన




ముగించుకుని రాష్ట్రానికి తిరిగివచ్చిన అనంతరం, పద్మ పురస్కారాలకు ఎంపికైన ప్రముఖులను ఘనంగా సన్మానించనున్నట్లు వెల్లడించింది. గతంలో పద్మ పురస్కార గ్రహీతలకు నిర్వహించిన సత్కార కార్యక్రమాల తరహాలోనే ఈ ఏడాది కూడా ప్రత్యేకంగా సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపింది.

క్రీడా వాయిస్

# కావ్యపాప 'త్రీ ఫింగర్' సెలబ్రేషన్స్ అదుర్స్..

### ఆ సిగ్నల్ వెనుక అసలు మ్యాటర్ ఇంతుందా..?




కేప్‌టౌన్‌లో జరిగిన ఎస్ఏ20 లీగ్ ఫైనల్ మ్యాచ్‌లో ప్రిటోరియా క్యాపిటల్స్‌పై అద్భుత విజయం సాధించిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ ఏకంగా మూడవసారి టైటిల్‌ను దక్కించుకుంది. ఈక్రమంలో కావ్యపాప సెలబ్రేషన్స్ సోషల్ మీడియాలో సంచలనంగా మారాయి. ఎస్ఏ20 2025-26 ఎడిషన్ ఆదివారం ముగిసిన సంగతి తెలిసిందే. కేప్ టౌన్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ప్రిటోరియా క్యాపిటల్స్ వర్సెస్ సన్‌రైజర్స్ ఈస్టర్న్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఈస్టర్న్ జట్టు విజయం సాధించి, ఎస్ఏ20 హిస్టరీలోనే మోస్ట్ సక్సెస్‌ఫుల్ టీంగా నిలిచింది. అంటే, ఇప్పటి వరకు జరిగిన నాలుగు సీజన్లలో సన్‌రైజర్స్ ఈస్టర్న్ జట్టు మూడవసారి ట్రోఫీని దక్కించుకుంది. 159 పరుగుల టార్గెట్‌ను ఛేదించిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ జట్టు ఆదిలో ఇబ్బందులు ఎదుర్కొంది. 8.4 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 48 పరుగులు చేసింది. ఈక్రమంలో ట్రిస్టన్ స్టబ్స్ (63ని), మాథ్యూ బ్రీట్జ్కే (68ని) తుఫాన్ హాఫ్ సెంచరీలతో చెలరేగి మూడవసారి విజేతగా నిలిపారు. ఈ క్రమంలో మరో నాలుగు బంతులు మిగిలి ఉండగానే విజేతగా మార్చారు.

**భారీ సిక్సర్లతో చెలరేగిన స్టబ్స్..**

అయితే, చివరి ఓవర్లో సన్‌రైజర్స్ విజయానికి 9 పరుగులు అవసరం కాగా, స్టబ్స్ బ్రైస్ పార్సన్స్ బౌలింగ్‌లో 2 భారీ సిక్సర్లు కొట్టి విజయాన్ని నమోదు చేశాడు. ఈ క్రమంలో సన్‌రైజర్స్ సహ యజమాని కావ్య మారన్ వీడియో ఒకటి సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. ప్రస్తుతం వైరల్ అవుతోన్న ఈ వీడియోలో కావ్యపాప తన సీటు నుంచి లేచి, సన్‌రైజర్స్ చారిత్రాత్మక విజయంతోపాటు 3వసారి టైటిల్ దక్కించుకుందంటూ చేతితో మూడు వేళ్లను చూపిస్తూ సెలబ్రేషన్స్ చేసుకుంది. ఈ వీడియోపై ఫ్యాన్స్ కూడా తమదైన శైలిలో కామెంట్స్ పంచుకుంటున్నారు. కావ్యపాప ఇలాగే నవ్వుతూ ఉండాలని, వచ్చే ఐపీఎల్ 2026లోనూ హైదరాబాద్ జట్టు మరో ట్రోఫీ దక్కించుకోవాలంటూ కోరుకుంటున్నారు.

**దేవాల్డ్ బ్రెవిస్ ఇన్నింగ్స్ వృథా..**

సన్‌రైజర్స్ కెప్టెన్ ట్రిస్టన్ స్టబ్స్ (41 బంతుల్లో 63 నాటౌట్), మాథ్యూ బ్రీట్జ్?కే (49 బంతుల్లో 68 నాటౌట్) ఐదవ వికెట్‌కు 114 పరుగుల అజేయ భాగస్వామ్యంతో ఆకట్టుకున్నారు. అంతకుముందు డెవాల్డ్ బ్రెవిస్ (56 బంతుల్లో 101) కీలక ఇన్నింగ్స్‌తో ప్రిటోరియా క్యాపిటల్స్ జట్టు 7 వికెట్లకు 158 పరుగులు మాత్రమే చేసింది.

# టీమిండియాకు బిగ్ షాక్..

### మిగిలిన 2 మ్యాచ్‌ల నుంచి తెలుగబ్బాయ్ ఔట్.. ఎవరొచ్చారంటే?



భారత జట్టు ప్రస్తుతం ఫుల్ స్వింగ్‌లో ఉంది. న్యూజిలాండ్ జట్టుపై వరుసగా 3 విజయాలతో మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే సీరిస్ దక్కించుకుంది. అయితే, ఈ క్రమంలో బీసీసీఐ నుంచి కీలక అప్డేట్ వచ్చింది. న్యూజిలాండ్‌తో జరిగే మిగిలిన రెండు మ్యాచ్‌లకు భారత టీ20 జట్టులో మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ కొనసాగుతారని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సోమవారం ప్రకటించింది. ప్రస్తుతం భారత జట్టు న్యూజిలాండ్ జట్టుపై 2-0 ఆధిక్యంతో దూసుకెళ్తోంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో మొదటి మూడు మ్యాచ్‌లకు గాయపడిన తిలక్ వర్మ స్థానంలో శ్రేయాస్ వచ్చిన సంగతి తెలిసిందే. అయితే తిలక్ వర్మ ఇంకా పూర్తి మ్యాచ్ ఫిట్‌నెస్‌ను పొందలేదు. బీసీసీఐ ఎక్స్‌లెన్స్ సెంటర్ బెంగళూరులో రికవరీ అవుతున్నాడు. దీంతో మిగిలిన మ్యాచ్‌ల నుంచి తొలగించారు. దీంతో శ్రేయాస్ అయ్యర్ జట్టుతో ట్రావెల్ చేయనున్నాడు.ముందు చూపుతోనే.. ఈ మేరకు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ "భారత బ్యాటర్ తిలక్ వర్మ శిక్షణను ప్రారంభించాడు. అయితే, పూర్తి మ్యాచ్ ఫిట్‌నెస్‌ను పొందడానికి మరింత సమయం పడుతుంది. ప్రస్తుతం న్యూజిలాండ్ జట్టుతో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20ఐ సిరీస్‌లోని చివరి రెండు టీ20ఐలకు అందుబాటులో ఉండడు" అని తెలిపాడు.

**తిలక్ వర్మ జట్టుతో చేరేది ఎప్పుడంటే..?**

"ఫిబ్రవరి 3న తర్వాత తిలక్ ముంబైలో భారత జట్టుతో చేరనున్నాడు. అంటే, ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ 2026 కోసం భారత జట్టు వార్మప్ మ్యాచ్‌కు ముందు జట్టుతో చేరనున్నాడు. ఈ క్రమంలో న్యూజిలాండ్ జట్టుతో జరగబోయే మిగిలిన మ్యాచ్‌లకు తిలక్ వర్మ స్థానంలో శ్రేయాస్ అయ్యర్ కొనసాగించాలని పురుషుల సెలక్షన్ కమిటీ సిఫార్సు చేసింది" అని ఆయన తెలిపారు.

**3 ఏళ్ల నుంచి ఒక్క మ్యాచ్ ఆడలే..**

వన్డేల్లో వైస్ కెప్టెన్ అయిన అయ్యర్, న్యూజిలాండ్ జట్టుతో జరుగుతోన్న మ్యాచ?ల్లో ఇప్పటి వరకు ప్లేయింగ్ ఎలెవన్‌లో స్థానం సంపాదించలేదు. డిసెంబర్ 2023 నుంచి అతను ఒక్క టీ20ఐ కూడా ఆడలేదు.

**భారత టీ20 జట్టు:** సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (కీపర్), ఇషాన్ కిషన్, శ్రేయాస్ అయ్యర్, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే , అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), రింకు సింగ్ , జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్.

# 91 ఫోర్లు, 61 సిక్సులతో బీభత్సం..

### టీమిండియాలో చేరిన బౌండరీల పవర్‌హౌస్..




భారతదేశంతోపాటు శ్రీలంక సంయుక్తంగా నిర్వహించనున్న టీ20 ప్రపంచ కప్ 2026లో మొత్తం 20 జట్లు పాల్గొంటున్నాయి. ఈ 20 జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు. గ్రూప్-1లో ఉన్న భారత జట్టు బలమైన టీంగా మారింది. తాజాగా గాయంతో ఇబ్బందులు పడుతోన్న ఓ స్టార్ ప్లేయర్ భారత జట్టుతో చేరేందుకు సిద్ధమయ్యాడు. భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన టీ20 సిరీస్ లో తొలి మూడు మ్యాచ్‌లకు దూరమైన టీమిండియా కీలక ఆటగాడు తిలక్ వర్మ పూర్తి ఫిట్ నెస్ సాధించాడు. ఈ ఫిట్ నెస్‌తో అతను టీ20 ప్రపంచ కప్‌లో ఆడడం ఖాయమైంది.టీ20 ప్రపంచ కప్‌నకు మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌గా ఎంపికైన ఎడమచేతి వాటం స్పిన్నర్ తిలక్ వర్మ కొన్ని రోజుల క్రితం శస్త్రచికిత్స చేయించుకున్నాడు. విజయ్ హజారే టోర్నమెంట్ సందర్భంగా గజ్జల్లో గాయం కారణంగా ఆయనకు శస్త్రచికిత్స జరిగింది. అతను ఇప్పుడు ఆ బాధ నుంచి పూర్తిగా కోలుకున్నాడు. ఫిబ్రవరి 3న అతను భారత జట్టులో చేరనున్నట్లు సమాచారం. అంటే, దీని అర్థం తిలక్ వర్మ టీ20 ప్రపంచ కప్‌లో మైదానంలో ఉండటం దాదాపు ఖాయం. దీంతో, తిలక్ వర్మ స్థానంలో న్యూజిలాండ్ సిరీస్‌కు ఎంపికైన శ్రేయాస్ అయ్యర్‌ను టీ20 ప్రపంచ కప్‌నకు ఎంపిక చేయకపోవడమే ఖాయం. ఎందుకంటే, టీ20 ప్రపంచ కప్ వార్మప్ మ్యాచ్‌కు ముందు తిలక్ వర్మ భారత జట్టులో చేరనున్నాడు. ఇది భారత జట్టు బ్యాటింగ్ లైనప్‌ను మరింత బలోపేతం చేస్తుందనడంలో సందేహం లేదు. తిలక్ వర్మ టీ20ఐ కెరీర్ ఓసారి పరిశీలిస్తే.. ఇప్పటి వరకు 40 మ్యాచ్‌లు ఆడి 1183 పరుగులు చేశాడు. ఇందులో 120 పరుగులతో అజేయంగా అత్యధిక స్కోర్ సాధించాడు. ఇందులో 2 సెంచరీలు, 6 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే, 91 ఫోర్లు, 61 సిక్స్‌లు బాదేశాడు. టీ20 ప్రపంచకప్‌లో పాల్గొనే భారత జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, సంజు శాంసన్ (వికెట్ కీపర్), జస్‌ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా, కుల్‌దీప్ యాదవ్, కుల్‌దీప్ యాదవ్, తిలక్ వర్మ, వాషింగ్టన్ సుందర్.

# చెన్నై ఫ్యాన్స్‌కు అదిరిపోయే న్యూస్..

### ఐపీఎల్ 2026లో ధోని కొత్త పాత్ర.. అదేంటంటే..

ఐపీఎల్‌లో ఎంఎస్ ధోని కొత్త స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడని టీమిండియా మాజీ దిగ్గజం రవిచంద్రన్ అశ్విన్ తెలిపాడు. ఇప్పటికే ధోని బ్యాటింగ్ ప్రాక్టీస్ మొదలుపెట్టాడని, ప్రస్తుతం చెన్నై బ్యాటింగ్ లైనప్ ఓ పవర్ హౌస్‌ను తలపిస్తోందని ప్రకటించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌కు రంగం సిద్ధమవుతోంది. అన్ని జట్లు మార్పులతో సరికొత్తగా బరిలోకి దిగనున్నాయి. ఈ క్రమంలో ధోని ఫ్యాన్స్?కు కీలక అప్డేట్ వచ్చింది. ఈ మేరకు చెన్నై సూపర్ కింగ్స్ (జూఖ) తరపున ఆడిన భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. భారత క్రికెట్ నుంచి రిటైర్ అయినా.. తన మాజీ ఫ్రాంచైజీపై కీలక అప్డేట్స్ ఇస్తూ ఫ్యాన్స్?కు చేరువగానే ఉంటున్నాడు. రిటైర్మెంట్ తర్వాత పూర్తిగా విశ్లేషకుడిగా మారిన రవిచంద్రన్ అశ్విన్.. రాబోయే సీజన్‌లో ఎంఎస్ ధోని (మీా ఐష్ణశీఅఱ) కొత్త స్థానంలో బ్యాటింగ్ చేస్తాడని తెలిపాడు. కాగా, జార్ఖండ్ క్రికెట్ స్టేట్ అసోసియేషన్‌లో ధోని నెట్స్‌లో ఐపీఎల్ 2026 కోసం ప్రాక్టీస్‌ను తిరిగి ప్రారంభించిన కొద్ది రోజులకే ఈ టీమిండియా మాజీ దిగ్గజం ఫ్యాన్స్‌కు కీలక అప్డేట్ అందించాడు. ప్రాక్టీస్ మొదలుపెట్టేసిన ధోని.. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. "ధోని ఇప్పటికే ప్రాక్టీస్ ప్రారంభించాడు. ఐపీఎల్ 2026 కోసం తనను తాను సిద్ధం చేసుకుంటున్నాడు. అతను ఫిట్‌గా కనిపిస్తున్నాడు. అయితే, ధోని 9వ స్థానంలో ఆడకపోవచ్చు. అలాగే ఇది ధోని చివరి సీజన్ కావొచ్చు. కానీ ఇమ్రాన్ తాహిర్?ను చూసి ధోని ఉత్సాహంగా ఉన్నట్లు కనిపిస్తోంది. అందుకే ధోని 9వ స్థానంలో బ్యాటింగ్ చేస్తాడని అనిపించడం లేదు. అతను పవర్‌ప్లేలో 3వ స్థానంలో బ్యాటింగ్ చేసేందుకు రెడీ ఉన్నట్లు తెలుస్తోంది. ధోని ప్రాక్టీస్ ప్రారంభించిన విధానం చూస్తుంటే 3వ స్థానంలో బ్యాటింగ్ చేయవచ్చు" అని తెలిపాడు.

**అన్ని స్థానాల్లో బ్యాటింగ్ చేసే సత్తా..**



భారత క్రికెట్ హిస్టరీలోనే ధోని ఎంతో స్పెషల్ బ్యాటర్. బ్యాటింగ్ ఆర్డర్?లోని దాదాపు అన్ని స్థానాల్లో బ్యాటింగ్ చేసేందుకు సిద్ధంగా ఉంటాడు. అయితే, ధోని ఫినిషర్‌గా తన పాత్రను సుస్థిరం చేసుకోవడంలో విజయం సాధించాడు. ఆ స్థానంలో ప్రపంచంలోనే అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడిగా మారిపోయాడు. 3వ స్థానంలో ధోని తన ఐపీఎల్ కెరీర్‌లో 8 సార్లు మాత్రమే బ్యాటింగ్ చేశాడు. ఇందులో 124.84 స్ట్రైక్-రేట్‌తో 196 పరుగులు చేశాడు.

**పవర్ హౌస్‌లా చెన్నై బ్యాటింగ్ ఆర్డర్..**

"ప్రస్తుతం చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటింగ్ లైనప్ ఓ పవర్‌హౌస్‌ను తలపిస్తోంది. రుతురాజ్ గైక్వాడ్, సంజు శాంసన్, ఆయుష్ మాత్రే, డెవాల్డ్ బ్రెవిస్, శివమ్ దుబే, కార్తీక్ శర్మ, ప్రశాంత్ వీర్ ఇలా ఒక్కొక్కరు పవర్ ఫుల్ బ్యాటర్లు నిండి ఉన్నారు. ఇలాంటి బ్యాటింగ్ లైన్‌ను అడ్డుకోవడం ప్రత్యర్థి జట్లకు నిజంగా కష్టంగా ఉంటుంది" అని అశ్విన్ ప్రకటించాడు.

# కిల్ బిల్ పాండేను మించిన ఓవర్ యాక్షన్..

### భారత్‌తో మ్యాచ్ బహిష్కరిస్తామంటూ పాక్..

పాకిస్తాన్ రోజుకో వింత ప్రకటనతో తలనొప్పిలా తయారైంది. బంగ్లాకు మద్దతుగా టీ20 ప్రపంచకప్ నుంచి తప్పుకుంటామని ఓసారి, భారత జట్టుతో మ్యాచ్ ఆడమని మరోసారి ఇలా చెత్త పుకార్లను వ్యాప్తి చేస్తోంది. ఇప్పటికే ఐసీసీ నుంచి వార్నింగ్ అందుకున్న పాకిస్తాన్ జట్టు.. తాజా నిర్ణయంతో మరోసారి టీ20 ప్రపంచకప్ వాతావారణాన్ని హీటెక్కించింది. మరో రెండు వారాల్లో టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభం కానుంది. ఈ మేరకు ఇప్పటికే అన్ని జట్లు తమ స్క్వాడ్‌లతో సిద్ధమయ్యాయి. అయితే, బంగ్లాదేశ్ జట్టు మాత్రం ఈ మెగా టోర్నీ నుంచి తప్పుకుంది. ఇక అప్పటి నుంచి పాకిస్తాన జట్టు వింత ప్రకటనలతో టెన్షన్ పెంచుతోంది. ఇప్పటికే బంగ్లాకు మద్దతుగా టోర్నమెంట్ నుంచి తప్పుకుంటామని పుకార్లు రేకెత్తించడం, ఆపై ఐసీసీ హెచ్చరించడంతో కామ్?గా స్క్వాడ్?ను ప్రకటించింది. ఆ తర్వాత మరో కొత్త డ్రామకు తెరలేపింది.

**భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరిస్తామంటూ పుకార్లు..**

ఇప్పటికే బంగ్లాకు మద్దతు పలికి తలనొప్పులు తెచ్చుకున్న పాక్ జట్టు.. ఇప్పుడు సరికొత్త డ్రామకు ప్లాన్ చేసింది. ఫిబ్రవరి 15న భారత జట్టుతో జరగబోయే మ్యాచ్ నుంచి తప్పుకుంటామని, ఆ మ్యాచ్‌ను బహిష్కరించే ప్లాన్ చేస్తోందని వార్తలు వినిపిస్తున్నాయి. పాకిస్తాన్ మీడియా నివేదికల మేరకు పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీతోపాటు పాక్ ప్రధాని సాబాజ్ షరీఫ్ జరపబోయే సమావేశంలో దీనిపై ఓ నిర్ణయానికి రానున్నట్లు తెలుస్తోంది. బంగ్లాకు మద్దతు తెలిపేందుకే ఇలాంటి నిర్ణయానికి ప్లాన్ చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.




**భారత్, పాక్ మ్యాచ్ రద్దయితే..?**

టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్, పాక్ మ్యాచ్ ఫిబ్రవరి 15న శ్రీలంకలో జరగాల్సి ఉంది. అయితే, పాకిస్తాన్ ఈ మ్యాచ్ నుంచి తప్పుకుంటే, ఐసీసీకి భారీగా ఆర్థిక నష్టం కలగనుంది. ఎందుకంటే, భారత్ వర్సెస్ పాక్ మ్యాచ్ నుంచే ఐసీసీకి భారీగా డబ్బులు సమకూరనున్నాయి. టీ20 ప్రపంచకప్ ఫైనల్, సెమీస్ కంటే కూడా ఈ రెండు జట్లు ఢీ కొనబోయే మ్యాచ్‌లకే భారీగా రేటింగ్ రానుంది. దీనిని ఐసీసీ కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుంది. మరి ఇలాంటి మ్యాచ్ విషయంలో పాక్ నిర్ణయంతో ఐసీసీ తీవ్రంగా పరిగణించే ఛాన్స్ ఉంది. కఠిన చర్యలు తీసుకోవచ్చు అని తెలుస్తోంది. బంగ్లాదేశ్ జట్టు టీ20 ప్రపంచకప్ 2026 నుంచి తప్పుకున్నప్పటి నుంచి పీసీబీతోపాటు పాక్ మాజీ ఆటగాళ్లు వింత ప్రకటనలతో వివాదాలు సృష్టిస్తున్నారు. బంగ్లాకు మద్దతుగా పాకిస్తాన్ జట్టు కూడా టీ20 ప్రపంచకప్ నుంచి తప్పుకోవాలని మాజీ కెప్టెన్ రషీద్ ఖాన్ సూచించాడు. పాక్ జట్టు తప్పుకుంటే, ఐసీసీతో పాటు భారత్‌కు భారీ నష్టమంటూ తెలిపాడు. ఈ క్రమంలో తాజాగా పాకిస్తాన్ టీం భారత్‌తో మ్యాచ్ నుంచి తప్పుకోవాలని వార్తలు వినిపిస్తున్నాయి. షాబాజ్, మొహ్సిన్ నఖ్వీల మధ్య సమావేశం తర్వాత పాకిస్తాన్ క్రికెట్ బోర్డ్ ఎలాంటి నిర్ణయం తీసుకోనుందో చూడాలి.

# సినీ వాయిస్ CINEMA

ఇరుముడి సెట్స్‌లో

## మాస్ రాజా బర్త్ డే సెలబ్రేషన్స్



మాస్ రాజా రవితేజ రీసెంట్‌గా 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అనే కామెడీ ఎంటర్‌టైనర్‌తో సంక్రాంతి బరిలో దిగాడు. ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి మిక్సిడ్ రెస్పాన్స్ లభించింది. ఇక ఈ సినిమా తర్వాత రవితేజ ఇప్పుడు తన నెక్స్ట్ చిత్రాలపై ఫోకస్ పెట్టాడు. జనవరి 26న పుట్టినరోజు జరుపుకుంటున్న రవితేజ అభిమాను లకు ఓ గుడ్ న్యూస్ చెప్పాడు. తన నెక్స్ట్ చిత్రానికి 'ఇరుముడి' అనే టైటిల్‌ను ఫిక్స్ చేసి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా రిలీజ్ చేశారు. దర్శకుడు శివ నిర్వాణ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమలో రవితేజ పాత్ర అల్టిమేట్‌గా ఉండబోతుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఇక ఈ సినిమా సెట్స్‌లో రవితేజ పుట్టినరోజు సెలబ్రేషన్స్‌ను చిత్ర యూనిట్ నిర్వహించింది. రవితేజ కేక్ కట్ చేసి తన బర్త్ డే సెలబ్రేట్ చేసుకున్నాడు. దీనికి సంబంధించిన ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ సినిమాలో ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా డైలాగ్ కింగ్ సాయి కుమార్, బేబి నక్షత్ర తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ ప్రొడ్యూస్ చేస్తున్నారు.



# బ్రిటీష్ అకృత్యాలపై విజయ్ దేవరకొండ రణం..




రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పీరియాడిక్ చిత్రం ఎఱ14 అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నుంచి రిపబ్లిక్ డే సందర్భంగా టైటిల్ గ్లింప్స్‌ను మేకర్స్ తాజాగా రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో 1876 కాలం నాటి పరిస్థితులను మనకు చూపెట్టబోతున్నారు.

ఆ సమయంలో బ్రిటిష్ వారు భారతీయులపై చేస్తున్న అకృత్యాలను ఓ యోధుడు ఎలా ఎదురించాడు అనే నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. రణబాలి అనే పవర్‌ఫుల్ పాత్రలో విజయ్ దేవరకొండ ఈ సినిమాలో కనిపిస్తున్నాడు. ఇక బ్రిటిష్ వారిని అతడు ఏ విధంగా ఎదురించి పోరాటం చేశాడు అనేది మనకు ఈ సినిమాలో చూపించబోతున్నాడు దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్. ఈ సినిమాలో నేషనల్ క్రష్ రష్మిక మందన్న జయమ్మ అనే పాత్రలో నటిస్తుండగా హాలీవుడ్ మూవీ 'మమ్మీ' చిత్రంలో విలన్‌గా నటించిన ఆర్నాల్డ్ వోస్లూ ఈ సినిమాలో బ్రిటిష్ అధికారిగా తన క్రూరత్వాన్ని చూపించబోతున్నాడు. ఇక ఈ సినిమాకు బాలీవుడ్ ద్వయం అజయ్-అతుల్ సంగీతం అందిస్తుండగా మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని 2026 సెప్టెంబర్ 11న వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్ రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు.



వైవిధ్యమైన పాత్రల్లో

## ఆకట్టుకుంటున్న తిరువీర్..

ఈసారి యాదగిరిగా యంగ్ హీరో

తిరువీర్, ఐశ్వర్య రాజేష్, భరత్ దర్శన్, మహేశ్వర రెడ్డి మూలి, గంగా ఎంటర్టైన్మెంట్స్ 'ఓ..! సుకుమారి' నుంచి యాదగిరి గా తిరువీర్ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు దర్శక నిర్మాతలు.. కంటెంట్ ఉన్న సినిమాలను ఎంచుకుంటూ దూసుకుపోతున్నాడు తిరువీర్. ఇటీవలే ప్రీ వెడ్డింగ్ షో అనే సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు. యంగ్ హీరో తిరువీర్, ట్యాలెంటెడ్ హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ తమ గత చిత్రాలతో బ్లాక్?బస్టర్ విజయాలు అందుకున్నారు. ఇప్పుడు ఈ ఇద్దరూ కలిసి విలేజ్ ఎంటర్టైనర్ 'ఓ.! సుకుమారి' చేస్తున్నారు. నూతన దర్శకుడు భరత్ దర్శన్ దర్శకత్వంలో గంగా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై మహేశ్వర రెడ్డి మూలి నిర్మిస్తున్నారు. విమర్శకుల ప్రశంసలు పొందిన తొలి సినిమా 'శివం భజే' తర్వాత ఈ బ్యానర్ లో రూపొందుతన్న చిత్రమిది. ఇప్పటికే దామిని పాత్రలో ఐశ్వర్య రాజేష్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన మేకర్స్, ఇప్పుడు తిరు వీర్ ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్‌లో తిరు వీర్ రగ్గడ్, మాస్సీ విలేజ్ క్యారెక్టర్‌గా యాదగిరిగా పరిచయమయ్యారు. విలేజ్‌లో నడుచు కుంటూ వస్తున్న ఆయన లుక్ వెంటనే అటెన్షన్ గ్రాబ్ చేస్తుంది. స్లీవ్‌లెస్ బనియన్, కట్టుకున్న లుంగీ, భుజాలపై వేసుకున్న తువ్వాలు మొత్తంగా ఒక ఎర్తీ, అన్‌ఫిల్టర్డ్ ఫీల్‌ను క్యాప్చర్ చేశాయి. కర్లీ హెయిర్, గడ్డం, నోట్లో టూత్‌బ్రష్ వంటి డీటెయిల్స్ క్యారెక్టర్‌కు రా, లైవ్డ్-ఇన్ ఆథెంటిసిటీని తీసుకొచ్చాయి. ఇక ఆయన నడక, బాడీ లాంగ్వేజ్ మొత్తం యాదగిరి అటిట్యూడ్‌ను స్ట్రాంగ్‌గా ప్రొజెక్ట్ చేస్తూ, ఫస్ట్ లుక్‌తోనే క్యారెక్టర్‌పై క్యూరియాసిటీని పెంచాయి. ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం సినిమాకి పని చేస్తోంది. రజాకార్, పొలిమేర చిత్రాలకు సినిమాటోగ్రఫీ చేసిన సి.హెచ్. కుషేందర్ ఈ చిత్రానికి కెమెరామ్యాన్. ఎం.ఎం. కీరవాణి శిష్యుడు భరత్ మంచిరాజు సంగీతం సమకూరుస్తారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

ఇది కరెక్ట్ కాదు మేడమ్..

## బిగ్‌బాస్ తనూజపై ఫ్యాన్స్ ఫైర్..

బిగ్‌బాస్ తెలుగు 9లో కంటెస్టెంట్‌గా అవకాశం దక్కించుకుని రన్నరప్‌గా నిలిచింది తనూజ పుట్టస్వామి. ఒకదశలో విజేతగా నిలుస్తుందనుకున్న ఆమె అనూహ్యంగా రన్నరప్ టైటిల్ తో సరిపెట్టుకుంది. ఇదిలా ఉంటే ఒక విషయంలో తనూజ అభిమానులు ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బిగ్ బాస్ తెలుగు సీజన్ 9తో తెలుగింటి ఆడబిడ్డగా మారిపోయింది కన్నడ బ్యూటీ తనూజ పుట్టస్వామి. అంతకుముందు తెలుగులో పలు సీరియల్స్, ప్రోగ్రామ్స్ చేసినప్పటికీ బిగ్‌బాస్‌తోనే మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ను సొంతం చేసుకుందీ అందాల తార. కన్నడ నాటకు చెందిన తనూజ మొదట అందాల రాక్షసిలో సీరియల్ లో నటించింది. ఆ తర్వాత ముద్ద మందారం సీరియల్‌తో మంచి పాపులారిటీ సొంతం చేసుకుంది. తెలుగుతో పాటు తమిళంలోనూ కొన్ని సీరియల్స్, షోలలో నటించిన తనూజ అనూహ్యంగా గతేడాది తెలుగు బిగ్‌బాస్ 9లో కంటెస్టెంట్‌గా అడుగు పెట్టింది. తన ఆట, మాట తీరుతో అందరి దృష్టిని ఆకర్షించింది. గేమ్స్, టాస్కులు, డిస్కషన్స్ ఇలా అన్నింటిలోనూ తన సత్తా చాటింది. ఓటింగ్‌లో ఎవ్వరూ అందుకోని విధంగా టాప్‌లోకి దూసుకొచ్చింది. బిగ్ బాస్ సీజన్ 9 మొత్తం ఓటింగ్ లో టాప్ లో నిలిచిన తనూజనే టైటిల్ కూడా గెలుస్తుందనుకున్నారు. అయితే అనూహ్య పరిణామాల మధ్య బిగ్‌బాస్ షో తెలుగు 9 టైటిల్ ను కల్యాణ్ పడాల ఎగరేసుకుపోయాడు. అయినా ఏ మాత్రం నిరాశ చెందలేదు తనూజ. తన బిహేవియర్‌తో తానే నిజమైన విన్నర్‌నని నిరూపించుకుంది. ఇదిలా ఉంటే బిగ్ బాస్ హౌస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత పెద్దగా బయట కనిపించడం లేదు తనూజ. ఆమధ్యన ఓ టీవీ ప్రోగ్రామ్‌లో మాత్రమే తళుక్కుమంది. చివరకు సోషల్ మీడియాలోనూ సైలెంట్ అయిపోయిందీ అందాల తార. గతంలో సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉందేది తనూజ. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ విషయాలన్నింటినీ ఇన్ స్టా గ్రామ్‌లో షేర్ చేసుకునేది. అయితే ఇప్పుడు అలా ఉండడం లేదీ ముద్దుగుమ్మ. కేవలం అప్పుడప్పుడు మాత్రమే పోస్టులు పెడుతోంది. ఒకసారి తనూజ ఇన్ స్టా గ్రామ్ ఖాతాను పరిశీలిస్తే.. ఆమె జనవరి 09న ఒక పోస్ట్ పెట్టింది. ఆ తర్వాత ఎలాంటి అప్ డేట్స్ ఇవ్వలేదు. ఈ క్రమంలోనే తనూజ తమను పట్టించుకోవడం లేదంటూ అభిమానులు, నెటిజన్లు మండి పడుతున్నారు. సోషల్ మీడియాలో ఏదో ఒక అప్ డేట్ ఇవ్వాలంటూ ఫన్నీగా ట్రోల్ చేస్తున్నారు. పోకిరి సినిమాలో మహేష్, ఇలియానాలల మధ్య జరిగే సరదా సంభాషణను ఉపయోగించి ఈ బిగ్ బాస్ బ్యూటీని ట్రోల్ చేస్తున్నారు. 'వస్తావ్ ఇన్‌స్టాలో 4, 5 స్టోరీలు షేర్ చేస్తావ్.. లేదా ఫెస్టివల్‌కి ఒక స్టోరీ పెట్టేసి వెళ్లిపోతావ్.. ఏం అప్‌డేట్ ఇచ్చావ్ బిగ్‌బాస్ షో అయిపోయింది.. ఫ్యాన్స్‌కి ఒక అప్‌డేట్ ఇద్దాం.. కనీసం ఫోటోషూట్ అయినా చేద్దాం. కనీసం నీ రీల్స్ అయినా షేర్ చేశావా? లేదు. స్టోరీలు స్టోరీలు ట్రైన్ బోగీలాగా షేర్ చేస్తావ్' అంటూ నెటిజన్లు రూపొందించిన ఓ వీడియోను తనూజనే స్వయంగా తన ఇన్‌స్టా స్టోరీలో పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మరి ఇప్పటికైనా తనూజ సోషల్ మీడియాలో యాక్టివ్ అవుతుందేమో చూడాలి.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL